f t i /manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | మంగళవారం • 06-06-2023 • సంపుటి:7 • సంచిక: 126 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

జ్యేష్ఠ మాసం, మంగళవారం, తిథి : తదియ రా.12.50 వరకు, నక్షత్రం: పూర్వాషాడ, ఉ : 11.13 వరకు, వర్జ్యం: ఉ.06.30-07.57 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.20-09.12 వరకు, రాహుకాలం: మ.3.29-5.07 వరకు



## నా హృదయం ముక్కలైంది

రైలు ప్రమాదంపై బైడెన్ దిగ్భ్రాంతి.. 2



## రష్యా రేడియోలు హ్యాక్..

పుతిన్ పేరిట నకిలీ సందేశం ప్రసారం! 2



## మోదీ మొండితనం వల్లే బీజేపీ ఓటమి

ప్రజల ఓట్లతోనే ఎవరైనా గెలుపు సాధించగలరు

ఏ ప్రభుత్వమూ తమ ముందున్న పథకాలను నిలిపివేయకూడదని స్పష్టం : అశోక్ గెహ్లాట్ ..2లో

## ఇల్లు మాత్రమే నాది.. నాలా నాది కాదు అనే భావన వద్దు..

అందరం కలిసి కదిలితేనే మార్పు వస్తుంది..

నగరం బాగుపడాలంటే పౌరుల భాగస్వామ్యం తప్పనిసరి : మంత్రి కేటీఆర్



హైదరాబాద్, జూన్ 5 (మనం న్యూస్) : హైదరాబాద్ నగరం విశ్వనగరంగా మారాలన్న, బాగుపడాలన్నా పౌరుల భాగస్వామ్యం తప్పనిసరి అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఖైరతాబాద్లోని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. అందరికీ ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు. ఈ ఆవరణలోని ..మిగతా 2లో



## జూన్ 11న యధావిధిగా గ్రూప్-1 ప్రిలిమ్స్..

వాయిదాకు హైకోర్టు నిరాకరణ

వివరాలు.. 2లో



# భూ వరాహ హోమం..

భారత్ భవన్‌కు సీఎం కేసీఆర్ శంకుస్థాపన

కోకాపేటలో బిఆర్ఎస్ కేంద్ర కార్యాలయానికి కేసీఆర్ భూమిపూజ

11 ఎకరాల్లో 15 అంతస్థుల్లో భారత్ భవన్ నిర్మాణం

మరే పార్టీకి లేనివిధంగా పార్టీ కార్యకర్తలకు శిక్షణా కేంద్రం

భారత్ భవన్‌లో అతిపెద్ద డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు

వివరాలు.. 2లో



## రైలు ప్రమాదంపై ఎఫ్ఐఆర్ నమోదు

ఒడిశాలోని బాలాసోర్‌లో జరిగిన రైలు ప్రమాదంపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదైంది. వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదైంది. రైల్వే చట్టం కింద కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. ..2లో

## సీఎం చేతిలో రాష్ట్రం సురక్షితం

బీజేపీ పట్ల విద్యుత్ ఉద్యోగులు జాగ్రత్తగా ఉండాలి

ఉమ్మడి పాలనలో కరెంటివ్వమంటే కాల్పులు జరిపించారు : మంత్రి హరీష్ రావు

తెలంగాణకు కేసిఆరే శ్రీరామరక్ష

2



## విద్యుత్ వినియోగంలో దేశంలోనే మొదటి స్థానం



రాష్ట్ర ఏర్పాటుతో చీకట్లు మాయం

ముఖ్యమంత్రి దార్శనీకతకు 24 గంటల విద్యుత్ నిదర్శనం

జాతీయ తలసరి వినియోగంపై 69.40 శాతం ఎక్కువ

దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యుత్ శాఖమంత్రి గుంటకండ్ల

సూర్యాపేట, జూన్ 05 (మనం ప్రతినిధి): విద్యుత్ వినియోగంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం టాప్ ప్లేస్‌లో ఉందని, దానికి నిదర్శనమే జాతీయ తలసరి వినియోగంపై 69.40 శాతం అధనంగా వాడుతున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల ..మిగతా 2లో

**మంచిమాట**

ధైర్యం, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఈ మూడింటితోనే చాలా మంది సామాన్యులు నాయకులయ్యారు

**శుభోదయం**



## రైల్వే శాఖలో 3.12 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి

రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు వినోద్ కుమార్ లేఖ

హైదరాబాద్, జూన్ 5 (మనం న్యూస్) : రైల్వే శాఖలో ఖాళీగా ఉన్న 3.12 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఆయన లేఖ రాశారు. దక్షిణ మధ్య రైల్వేలోనే 30వేల ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఉద్యోగ ఖాళీల వల్ల సిబ్బందికి పని ఒత్తిడి ..మిగతా 2లో



## రైలు ప్రమాదంపై సీబీఐ విచారణ

దీదీ కీలక వ్యాఖ్యలు ..2లో

## జూన్ 11న యధావిధిగా గ్రూప్-1 ప్రిలిమ్స్..

హైదరాబాద్ : ఈ నెల 11వ తేదీన టీఎస్పీఎస్సీ నిర్వహించబోయే గ్రూప్-1 ప్రిలిమ్స్ వాయిదాకు హైకోర్టు నిరాకరించింది. గ్రూప్-1 ప్రిలిమ్స్ వాయిదా వేయాలన్న పిటిషన్లను కోర్టు కొట్టివేసింది. టీఎస్పీఎస్సీ ప్రశ్నపత్రాలు లీకైన నేపథ్యంలో గతేడాది అక్టోబర్ 16వ తేదీన నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను టీఎస్పీఎస్సీ రద్దు చేసిన సంగతి తెలిసిందే. నాడు గ్రూప్-1 ప్రిలిమ్స్ రాసిన అభ్యర్థులకు మరోసారి ఈ నెల 11వ తేదీన పరీక్ష నిర్వహించేందుకు టీఎస్పీఎస్సీ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ పరీక్షకు సంబంధించి టీఎస్పీఎస్సీ హాల్ టికెట్లు కూడా విడుదల చేసింది. జూన్ 11న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష నిర్వహిస్తామని ప్రకటించింది. కాగా, 503 గ్రూప్-1 పోస్టులకు మొత్తం 3,80,202 దరఖాస్తు లొచ్చాయి.

## రైల్వే శాఖలో 3.12 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

పెరుగుతోందన్నారు. పర్యవేక్షణ లోపం ప్రమాదాలకు దారి తీస్తోందని వినోద్ కుమార్ లేఖ ద్వారా మంత్రికి వివరించారు. సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలోని కీలకమైన టికెట్ కలెక్టర్స్, స్టేషన్ మాస్టర్స్, లోకో మోటివ్ పైలట్స్, ట్రాక్ మెంటేనర్స్, టెక్నికల్ స్టాఫ్, ఇతర పోస్టులు ఖాళీగా ఉన్నాయని వినోద్ కుమార్ లేఖలో తెలిపారు. నిరంతరంగా రైల్వే ట్రాక్స్, సిగ్నల్స్ లైటింగ్స్‌ను పర్యవేక్షించేందుకు తగిన స్థాయిలో సిబ్బంది లేని కారణంగా ప్రమాదాలకు ఆస్కారం కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రైల్వే శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, నిరంతరం వృత్తి శిక్షణ శిబిరాలు నిర్వహించాలని ఆయన లేఖలో కోరారు. ఉద్యోగులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని, రైలు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు.

## రైలు ప్రమాదంపై ఎఫ్ఐఆర్ నమోదు

బాలేశ్వర్: ఒడిశాలోని బాలాసోర్లో జరిగిన రైలు ప్రమాదంపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదైంది. వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదైంది. రైల్వే చట్టం కింద కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. గుర్తు తెలియని వ్యక్తులపై రైల్వే చట్టంలోని సెక్షన్ 153, 154, 175 కింద కటక్లోని ప్రభుత్వ రైల్వే పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బాలాసోర్ జీఆర్పీఎస్ ఎస్ఐ పాపుకుమార్ నాయక్ ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదైంది. శుక్రవారం జరిగిన ఘోర ప్రమాదంలో మూడు రైళ్లు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో 288మంది మృతి చెందగా.. దాదాపు వెయ్యి మందికిపైగా గాయపడ్డారు. ఘటనతో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. దాదాపు 51 గంటల తర్వాత ఆదివారం రాత్రి 10.40 గంటలకు మొదటి రైలు ప్రారంభమైంది. రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ గూడ్స్ రైలును జెండా ఊపి ప్రారంభించారు. పట్టాలు తప్పిన ట్రాన్‌నే విశాఖపట్నం పోర్టు నుంచి రూర్కెలా స్టీల్ ప్లాంట్కు బొగ్గుతో కూడిన గూడ్స్ రైలు బయలుదేరింది. ఆ తర్వాత మరో రెండు రైళ్లు సైతం ట్రాక్ మీదుగా వెళ్లాయి. ట్రాక్ పునరుద్ధరణ తర్వాత 50-60 రైళ్లు ప్రయాణించాయని కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ తెలిపారు. పరిస్థితి వేగంగా సాధారణ స్థితికి చేరుకుంటోంది. ప్రయాణికుల కుటుంబ సభ్యులను సంప్రదించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు.

## నా హృదయం ముక్కలైంది

వాషిగ్టన్, జూన్ 5 , ఒడిశాలో శుక్రవారం జరిగిన ఘోర రైలు ప్రమాదంపై అమెరికా ప్రెసిడెంట్ జో బైడెన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్వార్తను వినగానే తన మనసు చలించిపోయిందని, ప్రమాదంలో చనిపోయినవారి కోసం యావత్ అమెరికా సమాజం సంతాపం తెలియజేస్తోందన్నారు. ఈ సందర్భంగా మరణించినవారి కుటుంబాలకు తన దేశం తరపున సానుభూతి తెలియజేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. 'భారత్లో జరిగిన ఘోర రైలు ప్రమాదం గురించి విని నా హృదయం ముక్కలైంది. జిల్ బైడెన్, నేను తీవ్ర దిగ్భ్రాంతి చెందాము. ఈ దుర్ఘటన కారణంగా కుటుంబ సభ్యులను కోల్పోయినవారికి, గాయపడినవవారి కోసం ప్రార్థిస్తున్నాం. భారత్, అమెరికా మధ్య ఉన్న కుటుంబ, సాంస్కృతిక విలువల్లో ఉన్న మూలాలే ఇరు దేశాలను ఏకం చేస్తున్నాయి. బాధితుల కోసం యావత్ అమెరికా సంతాపం వ్యక్తం చేస్తోంది. సహాయక చర్యలు కొనసాగుతున్నవేళ మా ఆలోచనలన్నీ బాధితుల కుటుంబాలపైనే ఉన్నాయి' అంటూ బైడెన్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

## రైలు ప్రమాదంపై సీబీఐ విచారణ

కోల్‌కతా : ఒడిశా రైలు ప్రమాద ఘటనపై పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కేంద్ర ప్రభుత్వ తీరుపై మరోసారి మండిపడ్డారు. వాస్తవాలను మభ్యపెట్టి ఇతరులపై నింద మోపేందుకు ప్రభుత్వం రైలు ప్రమాద ఘటనను రాజకీయం చేస్తోందని విమర్శించారు. బాలాసోర్ రైలు ప్రమాదంలో 275 మంది మరణించారని కేంద్రం అధికారికంగా చెబుతుండగా ఇంకా చాలా మృతదేహాలను గుర్తించాల్సి ఉందని దీదీ పేర్కొన్నారు. దుర్ఘటనకు సంబంధించి సీబీఐ విచారణపై ఆమె స్పందిస్తూ సీబీఐ విచారణ క్రిమినల్ కేసులకు చేపడతారని, రైల్వే కేసులకు కాదని అన్నారు. సత్యాన్ని అణిచివేయరాదని మోదీ సర్కార్పై దీదీ చురకలు వేశారు. కాగా, బాలాసోర్ రైలు ప్రమాదంలో 275 మంది మృతిచెందగా, ఇప్పటి వరకు 170 మంది మృతదేహాలను గుర్తించినట్లు ఒడిశా సర్కార్ వెల్లడించింది. బాలాసోర్, భువనేశ్వర్ వద్ద 85 మృతదేహాలు ఉన్నట్లు చెప్పారు. స్వస్థలాలకు ఆ మృతదేహాలను పంపించనున్నారు. త్వరలోనే డెత్ సర్టిఫికేట్లను కూడా పంపనున్నట్లు అధికారులు చెప్పారు. ఏదైనా సందేహాలు ఉంటే.. టోల్ ఫ్రీ నెంబర్ (1800-3450061/1929)కు ఫోన్ చేయగలరని అధికారులు తెలిపారు. మూడు రైళ్లు ఢీకొన్న ఘటనపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించారు.

# భూ వరాహ హోమం..

హైదరాబాద్, జూన్ 5 (మనం న్యూస్) : ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజాస్వామిక ప్రభుత్వాలకు రాజకీయ పార్టీలే పునాదులని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధినేత ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు తెలిపారు. భావి భారత నిర్మాతలుగా రేపటి యువతను తయారు చేసే దిశగా, దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరింత సమర్థవంతమైన నాయకత్వాన్ని తీర్చిదిద్దాల్సిన అవసరమున్నదన్నారు. ఇందుకోసం రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, సైద్ధాంతిక రంగాల్లో భోధన, శిక్షణ అవసరమున్నదని సీఎం కేసీఆర్ అన్నారు. ఈ దిశగా చేపట్టిన చర్యల్లో భాగంగా, సోమవారం కోకాపేటలో 'భారత్ భవన్' (సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ అండ్ హూమన్ రిసోర్స్ డెవలప్ మెంట్)కు బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. దేశ ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుంటూ పనిచేసే సమర్థవంతమైన నాయకత్వం వర్తమాన భారతానికి అవసరమున్నది. సమాజాభివృద్ధికి దోహదం చేసే దిశగా నాయకత్వాన్ని తీర్చిదిద్దుకోవాల్సిన బాధ్యత మనమీద వున్నది. ఈ దిశగా ప్రపంచ వ్యాప్తంగా ఆయా రంగాల్లో అనుభవజ్ఞులైన గొప్ప గొప్ప మేధావులను, నోబుల్ లారేట్లను కూడా పిలిచి నాయకత్వ శిక్షణనిప్పిస్తాం. ప్రజలకు సుపరిపాలన నందించే నాయకత్వాన్ని తీర్చిదిద్దుతాం. తద్వారా భారత ప్రజాస్వామిక సౌధాన్ని మరింత పటిష్టం చేసే కృషి చేస్తాం. అందులో భాగంగానే 'పొలిటికల్ ఎక్సలెన్స్ అండ్ హెచ్ఆర్డీ' కేంద్రాన్ని తీర్చిదిద్దాలనే నిర్ణయం తీసుకున్నాం. అని సీఎం కేసీఆర్ తెలిపారు. రాజకీయ సామాజిక ఆర్థిక రంగాల్లో శిక్షణనిచ్చేందుకు దేశం నలుమూలల నుంచి అనుభవజ్ఞులైన రాజనీతి శాస్త్రజ్ఞులు, ఆర్థిక వేత్తలు సామాజిక వేత్తలు సమాజాభివృద్ధికి దోహదం చేసే రచయితలు ప్రొఫెసర్లు విశ్రాంత అధికారులు తదితరులను ఆహ్వానించనున్నట్టు సిఎం తెలిపారు. దేశం నలుమూలలనుంచి వచ్చే సామాజిక కార్యకర్తలకు రాజకీయ వేత్తలకు నాయకులకు భారత్ భవన్‌లో సమగ్రమైన సమస్త సమాచారం లభ్యమౌతుందని సిఎం అన్నారు. ఇక్కడికి శిక్షణ కోసం వచ్చే వారికోసం, శిక్షణ పొందే వారి కోసం వసతులను ఏర్పాటు చేయనున్నామని



తెలిపారు. శిక్షణకు అనుగుణంగా.. తరగతి గదులు, ప్రొజెక్టర్‌తో కూడిన మిని హాల్స్, విశాలమైన సమావేశ మందిరాలు, అత్యాధునిక సాంకేతికత కలిగిన డిజిటల్ లైబ్రరీలు, వసతికోసం లగ్జరీ గదులు నిర్మితమౌతాయని సీఎం అన్నారు. దేశ విదేశాల వార్తా పత్రికలు అందుబాటులో వుంటాయని తెలిపారు. ప్రపంచ రాజకీయ సామాజిక తాత్విక రంగాలకు చెందిన ప్రపంచ మేధావుల రచనలు, గ్రంధాలు అందుబాటులో వుంటాయన్నారు. స్థానిక, దేశీయ, అంతర్జాతీయ మీడియా ఛానల్లు సమాచార కేంద్రాలుండే ఏర్పాటు చేస్తామన్నారు. ప్రపంచవ్యాప్తంగా... సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక రంగాల్లో చోటు చేసుకునే పురోగతిని పరిశీలించే వేదికలను అందుబాటులోకి తెస్తామన్నారు. వార్తలు కథనాలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ విశ్లేషించి, క్రోడీకరించే వ్యవస్థలను ఏర్పాటు చేయనున్నామని అధినేత తెలిపారు. ప్రజలను నిత్యం ప్రభావితం చేస్తున్న సామాజిక మాధ్యమాల పట్ల అవగాహన కోసం ప్రత్యేక శిక్షణాతరగతులుంటాయని అన్నారు. మీడియా రంగంలో రోజు రోజుకూ అభివృద్ధి చెందుతున్న సాంకేతికను అందిపుచ్చుకునే దిశగా సీనియర్ టెక్నికల్ బృందాలు

**వేద మంత్రోశ్చారణల నడుమ వేద పండితులు నిర్వహించిన భూ వరాహ హోమం కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అనంతరం నిర్దేషిత సమయానికి భవన నిర్మాణానికి శంకుస్థాపన బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ చేతులమీదుగా జరిగింది.**

కూడా పనిచేస్తాయని తెలిపారు. సంక్షేమం అభివృద్ధి రంగాల అధ్యయనం దిశగా, శిక్షణ సమాచారం అందుబాటులో వుంటుందన్నారు. భారత్ భవన్ కు కేటాయించిన స్థలంలోని కొంతమేరకే భవన నిర్మాణం చేపడుతామని, మిగిలిన స్థలమంతా పచ్చదనంతో నింపుతామన్నారు. నాయకత్వ శిక్షణ కోసం ఇక్కడకు వచ్చే వారికి విశాల ప్రాంతంలో ఆహ్లాదకర వాతావరణంలో శిక్షణ బోధన అందుతుందని సీఎం తెలిపారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్.. నిర్మాణ స్థలమంతా కలియ తిరిగారు. నాలుగు మూలలా సరిహద్దుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతర్గత రోడ్ల నిర్మాణం గురించి చర్చించారు. భవన నిర్మాణ సమయంలో తీసుకోవాల్సిన చర్యల గురించి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి, ప్రభుత్వ నిర్మాణ సలహాదారు సుద్దాల సుధాకర్ తేజకు, అధికారులకు సీఎం పలు సూచనలు చేసారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు వెంట మంత్రులు మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, మల్లారెడ్డి, బిఆర్ఎస్ సెక్రటరీ జనరల్ రాజ్యసభ సభ్యుడు కె.కేశవరావు, నామా నాగేశ్వర్ రావు, ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, బిబి పాటిల్, రంజిత్ రెడ్డి, దామోదర్ రావు, బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, మధుసూధనాచారి, కవిత, శేరి సుభాష్ రెడ్డి, శంభీపూర్ రాజు, వెంకట్రామిరెడ్డి, మహేందర్ రెడ్డి, గోరెటి వెంకన్న, ఎగ్గె మల్లేశం, ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్, దానం నాగేందర్, కాలె యాదయ్య, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి, చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, రవీందర్ సింగ్, రాజీవ్ సాగర్, సతీష్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సుద్దాల సుధాకర్ తేజ, కార్తీక్ రెడ్డి, సాయిచంద్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, అనిల్ కూర్మాచలం, సోమ భరత్, జడ్పీ చైర్మన్ తీగల అనితారెడ్డి, గ్యాదరి బాలమల్లు, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, రావుల శ్రవణ్ కుమార్ రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగంలో దేశంలోనే మొదటి స్థానం

(మొదటిపేజీ తరువాయి)

జగదీష్‌రెడ్డి వెల్లడించారు. సోమవారం తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని వట్టిఖమ్మం పహడ్ 400/220/132 సబ్ స్టేషన్ ప్రాంగణంలో విద్యుత్ శాఖలో సాధించిన విద్యుత్ ప్రగతి సభకు హజరైయ్యారు. డీఈ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి సబ్ స్టేషన్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో చీకట్లలో మగ్గామని, సాధించుకున్న తెలంగాణలో చీకట్లు తొలిగిపోయి తమస్సులనుండి ఉశస్సులను సృష్టించిన ఘనత ముమ్మాటికి ముఖ్యమంత్రి కేసిఆర్‌దేనని కొనియాడారు. ఉద్యమ సమయంలో నిండు సభలో నాటి పాలకులు మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడితే చీకట్లలో మగ్గుతారని, ప్రజలకు గుబులు పుట్టించిన వారు చీకట్లోకే పోయారని ఎద్దేవా చేశారు. రోజుకు కేవలం 7.778 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంటే కేసిఆర్ తీసుకున్న సంచనాలత్మక నిర్ణాయాలతో ఆ ఉత్పత్తి 18.567 మెగావాట్లకు చేరుకోవడమే రాష్ట్ర ప్రభుత్వం సాధించిన అభివృద్ధికి నిదర్శనమని, ఇందులో గ్రామీణ ప్రాంతాలలో పని చేసే సిబ్బందితో మొదలుకొని యాజమాన్యాల వరకు అందరి శ్రమ ఉందని, మంత్రి ప్రశంసించారు. ఉమ్మడి రాష్ట్రంలో పీక్ డిమాండ్ సమయంలో 13000 మెగావాట్లు ఉండగా ఇప్పుడు ఒక్క తెలంగాణలోనే పీక్ డిమాండ్ సమయంలో నమోదైన 14700 మెగావాట్లు విద్యుత్ రంగం సాధించిన ప్రగతికి అద్దం పడుతుందని యావత్ భారత్ దేశంనుండి తెలంగాణకు విద్యుత్ ట్రాన్స్ మిషన్లకు తగిన వెలుసుబాటు ఉంటుందని పేర్కొన్నారు. 2014 ముందు ఎందుకు 24 గంటలు విద్యుత్‌ను సరఫరా చేయలేక పోయారని, అది ఇప్పుడు ఎలా సాధ్యమైందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు ఆలోచించాలని గుర్తు చేశారు. ఎండి పోయిన పంట పోలాలను తట్టుకోలేక రైతులు ఆత్మహత్యలు, దాంతో కుటుంబ సభ్యుల ఆత్మక్షోభ ఒక వైపు, క్రాప్ హాల్‌డేతో రోడ్డు ఎక్కిన పారి శ్రామిక వేత్తల ఆందోళనతో అట్టుడికిపోయిన దుర్భర పరిస్థితుల నుండి 24 గంటల విద్యుత్ సరఫరా చేసే వరకు చేరుకున్నామంటే అది ముమ్మాటికి ముఖ్యమంత్రి కేసిఆర్ ఆలోచన విధానమేనని ముమ్మాటికి మహానేత కేసిఆర్ 9 ఏండ్లలో చేసిన అభివృద్ధి ఏమని విమర్శించే వారికి విద్యుత్ రంగంలో సాధించిన విజయాలే చెంపపెట్టు అని తెలిపారు. అంతకుముందు బుర్కపిట్ట తండాలో బొడ్రాయి పండుగలో మంత్రి పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, డిసిఎంఎస్ చైర్మన్ వట్టెజానయ్యయాదవ్, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపుర్ణ, జడ్పీ వైస్ చైర్మన్ వెంకటనారాయణగౌడ్, నియోజకవర్గ జడ్పీటిసి, ఎంపిపిలతో పాటు విద్యుత్ శాఖ ఎస్సీ పాల్‌రాజ్, ఎఈలు, సిబ్బంది, బిఆర్ఎస్ నాయకులు, వివిధరంగాల పారిశ్రామిక వేత్తలు, తదితరులు పాల్గోన్నారు.

**మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ చర్యలు చేపట్టాలి: మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి**

కోట్లాది మొక్కలు నాటడమేకాకుండా వాటిని సంరక్షించే చర్యలను చేపట్టాలని విద్యుత్‌శాఖమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సుధాకర్ పివిసి ఎండి మీలా మహదేవ్‌తో కలిసి 365 పర్యావరణ సూక్తుల పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అటవి విస్తీర్ణం పెంచడానికి ముఖ్యమంత్రికేసిఆర్ నిరంతరం కృషి చేస్తున్నాడని, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అటవి ప్రాంతం తక్కువగా ఉండటంతో భూతాపం పెరిగి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ శాఖల ద్వారా చెట్ల పెంపకం భారీ ఎత్తున చేపడుతున్నట్లు పేర్కోన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, తోట శ్యామ్, నాగేశ్వ్రరావు, తల్లమల్ల హస్సేన్, డాక్టర్ శిరీష, తదితరులు పాల్గోన్నారు.

# సీఎం చేతిలో రాష్ట్రం సురక్షితం

మెదక్, జూన్ 5 (మనం న్యూస్) : విద్యుత్ రంగంలో తెలంగాణ అనేక విజయాలను సాధించిందని ఆర్థిక మంత్రి హరీశ్రావు అన్నారు. మెదక్లో దశాబ్ది ఉత్సవాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎండాకాలం వచ్చిందంటే నాలుగు కరెంటు కరెంటు ఉండకపోయేదని, తెలంగాణ దేశానికే తలమానికంగా మారింది కాబట్టే దశాబ్ది ఉత్సవాలను జరుపుకుంటున్నామన్నారు. పెరిగిన విద్యుత్ బిల్లుల్లోంచి తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ లేవదీశారన్నారు. టీడీపీ హయాంలో చంద్రబాబు నాయుడు కరెంటు బిల్లులు దించమంటే కాల్పులు జరిపించి ఆరుగురి మరణానికి కారణమయ్యాడన్నారు. లోవోల్టేజీతో మోటార్లు కాలుతున్నయి ట్రాన్స్ఫార్మర్లు ఇవ్వమంటే కొనుక్కోమని టీడీపీ చెప్పిందని, కాంగ్రెస్ ఉచిత కరెంట్ ఇస్తామని చెప్పి ఉత్త కరెంట్ ఇచ్చిందని.. కరెంటు రాక రైతాంగం నిద్రలేని రాత్రులు గడిపిందన్నారు. ట్రాన్స్ఫార్మర్ల కోసం ఎమ్మెల్యేలు పైరవికారులు అయ్యారని, వైఎస్ హయాంలో సిద్దిపేట పవర్ హౌస్ దగ్గర రెండు రోజులు ధర్నా చేశానన్నారు. సిద్దిపేటకు వంద ట్రాన్స్ఫార్మర్స్ ఇచ్చిండ్రు.. హరీశ్రావుకు గన్ని ఇస్తారా? అని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కొట్లాడుతుండేనన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో బిస్కెట్ల లెక్క ట్రాన్స్ఫార్మర్ ఇస్తున్నారన్నారు. అసెంబ్లీలో కరెంట్ గురించి మాట్లాడుతున్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణలో విసనకర్రలు లేవు.. విసరడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమలకు కరెంట్ ఇస్తున్నామని, బీజేపీ వాళ్లు మోటర్ల దగ్గర మీటర్లు పెట్టమన్నారన్నారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేయమని బీజేపీ నేతలు చెబుతున్నారని, విద్యుత్ ఉద్యోగుల్లారా.. కార్మికుల్లారా తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు. కేసీఆరే మనకు శ్రీరామ రక్ష అన్నారు. సీఎం కేసీఆర్ ఎంతో కష్టపడ్డారని, విద్యుత్ రంగాన్ని బలోపేతం చేయడం కోసం రూ.39వేల కోట్లను ఖర్చు చేశారన్నారు. సీఎం కేసీఆర్ ఆరునెలల్లో విద్యుత్ రంగాన్ని ప్రక్షాళన చేశారని, ఇతర రాష్ట్రాల్లో 7 గంటలే కరెంట్ వస్తుందన్నారు. సీఎం కేసీఆర్ ఆలోచనలను విద్యుత్ ఉద్యోగులు సలామ్ చేస్తున్నానన్నారు. పవర్ హాలిడే ఇచ్చిన కాంగ్రెస్కు పవర్ హాలిడే ఇచ్చిండ్రు అని, విరామం లేకుండా పని చేస్తున్న సీఎం కేసీఆర్ను విరామం లేకుండా గెలిపిస్తున్నారన్నారు. కేసీఆర్ హయాంలో లాభం జరగని ఇల్లు లేదని, వందల సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ సర్కార్ను ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ రంగంలో 20లక్షల ఉద్యోగాలు వచ్చాయని, తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ అయ్యాడు కాబట్టే మెదక్ జిల్లా అయ్యిందని, ట్రాన్స్కో ఎస్సీ ఆఫీస్ అయ్యిందన్నారు.

## ఇల్లు మాత్రమే నాది.. నాలా నాది కాదు అనే భావన వద్దు..

(మొదటిపేజీ తరువాయి)

చెట్ల వల్ల ఎండాకాలంలో కూడా చల్లగా ఉంది. ఏసీ ఆడిటోరియం కంటే కూడా బాగుంది అని కేటీఆర్ పేర్కొన్నారు. మన నగరం జీవన ప్రమాణాలలో నివాసయోగ్యంగా ఉంది. ఇంకా నగరం అభివృద్ధి చెందడానికి జరగాల్సిన పని కూడా చాలా ఉంది. సరిగ్గా 9 ఏండ్ల కింద ఏర్పాటైన తెలంగాణలో నగరం, నాయకత్వం, మౌలిక వసతుల గురించి ఎన్నో అపోహాలు, అనుమానాలు ఉండేవి. కానీ 10వ వసంతలో అడుగుపెడుతున్న సందర్భంగా ఎక్కడ ఏ ర్యాంకింగ్ తీసుకున్నా.. ప్రతి దాంట్లో అగ్రభాగాన నిలుస్తూ దేశానికే దిక్సూచిగా మారింది. సెంటర్ ఫర్ సైన్స్ ఎన్విరాన్మెంట్ నివేదికలో పర్యావరణ పరిరక్షణకు సంబంధించి విడుదల చేసిన తాజా బుక్లో తెలంగాణ అగ్రభాగాన నిలిచింది. మిగతా రాష్ట్రాలతో పోల్చితే చాలా ముందు వరుసలో ఉన్నాం. ఇది రాష్ట్రానికి గౌరవ కారణం. సాగునీరు, తాగునీరు, అటవీ సంపద, పంచాయతీ రాజ్, పట్టణాభివృద్ధి, పరిశ్రమల్లో తనదైన ముద్ర వేస్తున్నారు కేసీఆర్. ఏ రంగాన్ని కూడా కేసీఆర్ విస్మరించలేదు. అన్ని రంగాల్లో హైదరాబాద్, తెలంగాణ అగ్రభాగానా ఉంటున్నాయని కేటీఆర్ స్పష్టం చేశారు. దేశంలోనే హైదరాబాద్ ఉత్తమ నగరంగా ఉందని పలు నివేదికలు వెల్లడించాయని కేటీఆర్ గుర్తు చేశారు. ఇతర నగరాలతో పోల్చితే హైదరాబాద్ బాగానే ఉంది. ప్రపంచంతో పోల్చితే విశ్వనగరం కావాలంటే చాలా మైళ్ల దూరం ప్రయాణించాల్సి ఉంది. స్పష్టమైన ఎజెండా, దక్షత గల నాయకత్వం, అన్నింటికి మించి ఇతరులతో కలిసి పని చేసే మనస్తత్వం ఉండాలి. ఒక వ్యక్తి, సంస్థ గానీ సర్వం నాకే తెలుసు. ప్రపంచం మొత్తం నాకే తెలుసు అనుకుంటే ఎక్కడికి పోలేవు అని కేటీఆర్ పేర్కొన్నారు. పనికిరాని వస్తువులను నాలాల్లో ఎందుకు వేస్తున్నారో అర్థం కావడం లేదు. ఎందుకింత అనాగరికంగా ఆలోచిస్తున్నామో అర్థం కాదు. నాగరిక సమాజంలో బతకాలనే వారు ఇలా చేయరు. ఇల్లు మాత్రమే నాది.. నాలా నాది కాదు అనే భావనతో బతకొద్దు అని కేటీఆర్ సూచించారు. మార్పు రానంత వరకు ఎన్ని డబ్బులు ఖర్చు పెట్టినప్పటికీ ప్రయోజనం ఉండదన్నారు. నగరం బాగుపడాలంటే పౌరుల భాగస్వామ్యం తప్పకుండా అవసరం అని కేటీఆర్ స్పష్టం చేశారు. అందరం కలిసి కదిలితేనే మార్పు వస్తుంది. నాగరికంగా బతికే అవకాశం కలుగుతుంది. అనాగరిక లక్షణాలు సమాజంలో అనేకం ఉన్నాయి. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా పది శాతం బడ్జెట్ను పచ్చదానికి కేటాయించారు. చెట్లను నాటి కాపాడాలని కేసీఆర్ ఆదేశించారు. లేదంటే సర్పంచ్, కౌన్సిలర్ ఉద్యోగం పోతుందని చెప్పిన మొట్టమొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే. ప్రతి గ్రామంలో ఒక నర్సరీ, ట్రాక్టర్, ట్యాంకర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సదుపాయం ఇతర రాష్ట్రాల్లో లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## మోదీ మొండితనం వల్లే బీజేపీ ఓటమి

రాజస్థాన్, జూన్ 5 : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మొండి తనం మూలంగానే హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక అసెంబ్లీ ఎన్నిక ల్లో బీజేపీ ఓడిపోయిందని రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ అన్నారు. ఇదే మొండితనం వల్ల మరిన్ని రాష్ట్రాల్లో కూడా బీజేపీ ఓడిపోబోతోందని జోస్యం చెప్పారు. రాజస్థాన్ దివస్ సందర్భంగా సోమవారం జరిగిన లబ్ధర్తి ఉత్సవ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పింఛను పథకాన్ని అమలు చేయాలని అప్పటి హిమాచల్ ప్రదేశ్ ముఖ్య మంత్రి ప్రధానికి సూచించినప్పటికీ.. ప్రధాని పెడచెవిన పెట్టార ని అన్నారు. పాత పెన్షన్ పథకం పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ ఇచ్చిన హామీ వల్లనే 2022లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని.. ప్రధాని మొండివైఖరి వల్ల బీజేపీ ఓటమిపాలైందని గెహ్లాట్ అన్నారు. ప్రజాస్వామ్యంలో మొండితనానికి తావు లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటరుకు ఎవరైనా తలవంచాల్సిందనేనని, ప్రజల ఓట్లతోనే ఎవరైనా గెలుపు సాధిం చగలరని అన్నారు. రాజస్థాన్లో తమ ప్రభుత్వం ఆమోదించిన ఆరోగ్య హక్కు బిల్లు-2022ని ప్రధాని పరిశీలించాలని కోరారు. రాజస్థాన్లో తమ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల కారణంగా విపక్షాలకు ప్రభుత్వాన్ని విమర్శించే ఎలాంటి అంశం లేదన్నారు. ఏ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను ఆపివేయడం సరికాదన్నారు. వసుంధరా రాజే ప్రభుత్వం ప్రారంభించిన ఈస్టర్న్ రాజస్థాన్ కెనాల్ ప్రాజెక్టును తమ ప్రభుత్వం ఆపలేదని పైగా ఆ ప్రాజెక్టుకు జాతీయ ప్రాజెక్టు హోదా కల్పిస్తే త్వరగా పూర్తవుతుందని కేంద్రానికి సూచించారు. ఇటీవల ప్రధాని అజ్మీర్ పర్యటనలో దీనిపై ప్రకటన చేస్తారని తాను ఆశించినప్పటికీ అలా జరగలేదని గెహ్లాట్ అన్నారు. దివాళా తీయడమంటే డబ్బు లేకపోవడం మాత్రమే కాదని.. మేధోపరంగా కూడా దివాళా తీయవచ్చని బీజేపీని ఉద్దేశించి అన్నారు. ఏ ప్రభుత్వమూ తమ ముందున్న పథకాలను నిలిపివేయకూడదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ప్రారంభించిన పథకాలు ఎన్నికల ఆధారిత ప్రకటనలు కావని.. చాలా కాలం పాటు అమలులో ఉండేందుకు ఉద్దేశించినవని పేర్కొన్నారు.'లాభర్తి ఉత్సవ్' సందర్భంగా ఇందిరాగాంధీ గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పథకం కింద 14 లక్షల మంది లబ్ధిదారుల కుటుంబాల బ్యాన్ ఖాతాలకు బదిలీ చేయబడ్డాయని తెలిపారు. ఏప్రిల్ 1న ప్రారంభించిన ఈ పథకం కింద 76 లక్షల కుటుంబాలకు రూ.500కి గ్యాస్ సిలిండర్లు అందించబడతాయన్నారు.

## రష్యా రేడియోలు హ్యాక్

మాస్కో: ఏడాదిన్నరకు పైగా సాగుతోన్న సైనిక చర్య క్రమంలో భారీ దాడులకు గురైన ఉక్రెయిన్.. పశ్చిమ దేశాల ఆయుధ సాయంతో రష్యాపై ఎదురుదాడులకు సిద్ధమవుతున్నట్లు నివేదికలు వస్తున్నాయి. కొంత కాలంగా డ్రోన్ దాడులతోపాటు రష్యాలోని బెల్గొరాడ్ ప్రాంతంలో చొరబాటు యత్నాలు మాస్కోను కలవరపరుస్తున్నాయి. ఈ పరిణామాల నడుమ తాజాగా రష్యా రేడియో స్టేషన్లు హ్యాకింగ్ బారిన పడ్డాయి. ఈ క్రమంలోనే దేశాధ్యక్షుడు పుతిన్ పేరిట నకిలీ సందేశం ప్రసారమైంది. ఉక్రెయిన్ సరిహద్దులోని రష్యా ప్రాంతాల్లో కీవ్ బలగాలు ఆక్రమణకు దిగాయని, ఈ క్రమంలోనే అత్యవసర చర్యలు తీసుకుంటున్నట్లు ఆ సందేశంలో ఉంది. క్రెమ్లిన్ సోమవారం ఇదే విషయాన్ని వెల్లడిస్తూ.. రేడియో కేంద్రాలను ఎవరో హ్యాక్ చేసినట్లు తెలిపింది. 'నాటో దేశాల ఆయుధ సాయం, అమెరికా దన్నుతో ఉక్రెయిన్ బలగాలు.. రష్యాలోని కుర్స్క్, బెల్గొరాడ్, బ్రయానస్క్ భూభాగాలను ఆక్రమించాయి. దీంతో ఈ మూడు ప్రాంతాల్లో మార్షల్ లా విధించడంతోపాటు సైనిక సమీకరణ, పౌరుల తరలింపు చర్యలు చేపడుతున్నాం' అని పుతిన్ మాదిరి స్వరంతో సందేశం ప్రసారమైంది. అయితే, ఇదంతా హ్యాకింగ్ వల్లే జరిగిందని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ తెలిపారు. రేడియో వ్యవస్థను ఇప్పటికే పునరుద్ధరించామన్నారు. బెల్గొరాడ్ పాలనా యంత్రాంగం సైతం ఈ సందేశాన్ని 'డీప్ ఫేక్'గా కొట్టిపారేసింది. స్థానికులను భయభ్రాంతులకు గురిచేసేందుకే ఇలా చేసినట్లు ఆరోపించింది. పొరుగున ఉన్న వోరోనెజ్ ప్రాంత అధికారులు కూడా.. భయపడాల్సిన అవసరం లేదని తమ పౌరులకు సూచించారు. ఇదొక రెచ్చగొట్టే చర్య అని మిర్ రేడియో స్టేషన్ మండిపడింది.

## ఎస్ఐ చంద్రమోహన్ ఆధ్వర్యంలో 5కె రన్



కొమురవెల్లి, జూన్ 5, మనం న్యూస్ : కొమురవెల్లి మండలానికి చెందిన 11 గ్రామాల యువతీ యువకులతో కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం వద్ద గల పోలీస్ బొమ్మ చౌరస్తా నుండి కిష్టంపేట వరకు కొమురవెల్లి ఎస్ఐ బొల్లు చంద్రమోహన్ ఆధ్వర్యంలో 5కె రన్ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేర్యాల సిఐ సత్య నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న 5కె రన్‌లో యువతీ యువకులు పాల్గొనడం ద్వారా శారీరకంగా, మానసికంగా ధృఢంగా తయారయ్యేందుకు దోహదపడుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలను యువత తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌లు, ఆయా గ్రామాల సర్పంచ్, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## తొగుటలో 5కె రన్ విజయవంతం


- ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి



తొగుట, జూన్ 05, మనం న్యూస్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన 5కె రన్ విజయవంతం అయిందని తొగుట ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోన గ్రామాల యువకులు పాల్గొన్నారని, ఈ 5కె రన్ తొగుట పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమైఐ రాంపూర్ దేవాలయం వరకు రన్నింగ్ జరిగిందన్నారు. ఈరన్నింగ్ రేస్‌లో చందాపూర్ గ్రామానికి చెందిన బదనాపురం నవీన్‌కు ప్రథమ బహుమతి, బండారుపల్లి గ్రామానికి చెందిన యువకునికి ద్వితీయ బహుమతి, తృతీయ బహుమతి ఎనుముల సతీష్ యాదవ్‌కు అందిందన్నారు. మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు ఎస్ఐ నగదు బహుమతి అందజేశారు. సిద్దిపేటలో ఈనెల 12వ తేదీన జరిగే 5కె రన్, 10కె రన్‌లో తొగుట మండలానికి చెందిన యువకులు పాల్గొని మండలానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని యువకులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో చందాపూర్ సర్పంచ్ బొడ్డు నర్సింలు, ఎల్లారెడ్డిపేట గ్రామ ఉప సర్పంచ్ ప్రవీణ్‌రెడ్డి, బిఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షులు మాదాసు అరుణ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామదేవతల ప్రతిష్ఠా మహోత్సవం





కొండపాక, జూన్ 5, మనం న్యూస్ : కొండపాక మండలం బందారం గ్రామంలో నాభిశిల, గ్రామదేవతల ప్రతిష్ఠ మహోత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. శాస్త్రోక్తంగా యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ, నాభి ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## ప్రాజెక్టు పనుల నుండి సంపత్‌కుమార్ తొలగింపు

కొండపాక, జూన్ 05, మనం న్యూస్ః మల్లన్న సాగర్ తపాస్‌పల్లి కాలువ ప్రాజెక్టు పనుల నుండి సాయిదత్త కన్‌స్ట్రక్షన్ ప్రాజెక్టు మేనేజర్ సంపత్‌కుమార్‌ను విధుల నుండి తొలగించినట్లు సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. కాలువ పనుల్లో భాగంగా భూ సేకరణ విషయంలో సంపత్ కుమార్ మండల ఉపాధ్యక్షులు దేవి రవిందర్, మేదినీపూర్‌కు చెందిన రమేష్‌రెడ్డిలపై నిరాధారమైన ఆరోపణలు చేసిన విషయం తెలుసుకున్న యాజమాన్యం పూర్తి విచారణ చేసి సంపత్‌కుమార్‌ను విధుల నుండి తొలగిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన కాలువ పనులను ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారంతో త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు.

## మెరుగైన ఆరోగ్యానికి పరుగు అవసరం





దుబ్బాక, జూన్ 05, మనం న్యూస్ః ప్రజల మెరుగైన ఆరోగ్యానికి నడక, పరుగు ఎంతో అత్యవసరమని దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సిపి ఆదేశాల మేరకు దుబ్బాక పట్టణంలోని చీకోడు రోడ్‌లో 5కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే మానసికంగా ధృడంగా ఉంటామన్నారు. ప్రతి ఒక్కరు తమ నిత్య జీవితంలో నడక, పరుగును భాగంగా చేసుకోవాలన్నారు. అనంతరం రన్ ఫర్ హెల్త్‌లో పాల్గొన్న యువతను ఆయన అభినందించారు. అనంతరం 5కె రన్‌లో గెలుపొందిన వారిని పతకాలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా యువజన సంఘాలు, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్రంలో కోతల్లేని విద్యుత్ సరఫరా

- నాడు కరెంటు కష్టాలు.. నేడు మిగులు విద్యుత్
- గృహ, వ్యవసాయ రంగాలకు 24 గంటల విద్యుత్
- దేశానికే దిక్సూచిగా తెలంగాణ
- ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్





దుబ్బాక టౌన్, జూన్ 5, మనం న్యూస్ : గత పాలకుల తెలంగాణలో ప్రాంతంలో విద్యుత్ కోతలతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారమని, నేడు స్వరాష్ట్రం సిద్ధించాక 24 గంటల కరెంటు అందిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం రోజున తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా విద్యుత్ ప్రగతి నియోజకవర్గ స్థాయి కార్యక్రమాన్ని దుబ్బాక పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించగా జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి దేశంలో ఎక్కడా లేని విధంగా ఉచితంగా 24 గంటల కరెంటు ఇస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందన్నారు. నాడు కరెంటు కోతలతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారమని, వేసవి కాలంలో కరెంటు ఎప్పు స్తుందా అని ఎదురు చూసే రోజులుండేవని, నేడు తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక సీఎం కేసీఆర్ సారథ్యంలో గృహ అవసరాలకు కూడా ఒక్క నిమిషం కరెంటు పోకుండా 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందించడం జరుగుతుందని, వ్యవసాయ రంగానికి కూడా 24 గంటల కరెంటు ఇస్తున్నామన్నారు. నాడు రైతు పొలాల వద్ద ఉన్న ట్రాన్స్ ఫార్మర్ కాలిపోతే రైతులే ట్రాన్స్‌ఫార్మర్‌ను తీసుకువెళ్లి ఐదారు రోజులు పడిగాపులు కాయాల్సి వ చ్చేదని, నేడు ఫోన్ చేయగానే విద్యుత్ అధికారులే వచ్చి ఆరు గంటల్లోనే ట్రాన్స్‌ఫార్మర్ బిగిస్తూ వ్యవసాయ రంగాన్ని ఆదుకుంటున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నేడు దేశంలోనే మిగులు విద్యుత్ కలిగి ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. నాడు విద్యుత్ కోతలతో ఒక ఎకరం, రెండెకరాలు పంటలు వేస్తే కూడా కరెంటు కోతలతో పంటలు పండేవి కాదని, నేడు ఇస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్‌తో బీడు భూములు కూడా సస్యశ్యామలమై వ్యవసాయ రంగం దేశానికే అన్నం పెట్టే విధంగా నిలిచిందన్నారు. కాళేశ్వరం వంటి ప్రాజెక్టులు నిర్మించి విద్యుత్ ఉత్పత్తి చేసిన ఈ ప్రభుత్వానికే దక్కుతుందని, సోలార్ సిస్టం ద్వారా కూడా విద్యుత్ అందిస్తున్నామన్నారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తుందన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకు దూసుకవెళ్తుందని, దీనికి నిదర్శన మే తెలంగాణలో రెండుసార్లు బిఆర్‌ఎస్ పాలనే నిదర్శనమన్నారు. మరోసారి కూడా తెలంగాణలో ఎగిరేది గులాబీ జెండానే అన్నారు. కాంగ్రెస్, బీజేపి పాలిత ప్రాంతాల్లో వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ అందించడం లేదని, కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే ఇది సాధ్యపడిందని, నేడు తెలంగాణ దేశానికే దిక్సూచిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలత కిషన్‌రెడ్డి, ఏఎంసి ఛైర్మన్ చింతల జ్యోతి కృష్ణ, పిఎసిఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసం, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వంగ బాల్‌రెడ్డి, ఆత్మ కమిటీ ఛైర్మన్ నమిలె భాస్కరాచారి, ఆయా మండలాల జెడ్పిటిసిలు, ఎంపిపిలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ భూతాన్ని తరుముదాం

- పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత
- జూట్ బ్యాగ్‌లను వినియోగిద్దాం
- మున్సిపల్ ఛైర్‌పర్సన్ మంజుల రాజనర్సు




సిద్దిపేట, జూన్ 5, మనం న్యూస్ ప్రతినిధి : మానవ మనుగడకు విఘాతంగా మారుతున్న ప్లాస్టిక్ భూతాన్ని తరమాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సిద్దిపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్ కడవేర్గు మంజుల రాజ నర్సు అన్నారు. సిద్దిపేటను స్వచ్ఛ, ఆకుపచ్చ, ఆహ్లాద సిద్దిపేటగా మార్చు కోవడంలో సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నాడు మేరీ లైఫ్ మేరా స్వచ్ఛా షహర్ కార్యక్రమంలో భాగంగా ఆర్‌ఆర్‌ఆర్ (రీ యూజ్ – రెడ్యూజ్ – రీ సైకిల్) సిద్దిపేట బల్దియా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఐటిసి, వావ్ అండ్ బేసిల్ ఫౌండేషన్, డిఎక్స్ఎన్, ఆర్చ్ ఫార్మా కంపెనీల సంయుక్త ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలోని బీజేఆర్ చౌరస్తా నుండి ర్యాలీని నిర్వహించారు. అనంతరం సిద్దిపేటలో పలు ముఖ్య ప్రాంతా లలో ప్లాస్టిక్ వస్తువులను ఏరి పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అంటూ మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్‌తో కలిసి చెత్త ఏరే కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు తెలంగణ రాష్ట్ర ప్రభుత్వం వేస్తున్న అడుగులు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. పర్యావరణ పరిరక్షణ సమతుల్యానికి మొక్కలు నాటి, గ్రీన్ కవర్‌ను పెంచడం ఎంత ముఖ్యమో , ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం కూడా అంతే అవసరమన్నారు. ప్లాస్టిక్ వాడకం అనేది నేడు మనిషి జీవన విధానంలో వ్యసనంగా మారిందని, అలాంటి ప్లాస్టిక్ భూమి మీద కరుగక మానవ మనుగడకే ప్రమాదంగా మారుతోందన్నారు. చెరువులు, నదులు, సముద్రాల ఒడ్డున ప్లాస్టిక్ వ్యర్థాలు విపరీతంగా పెరుగుతూ పర్యావరణ సమతుల్యానికి విఘాతంగా మారుతున్నాయన్నారు. ప్లాస్టిక్‌ను కాల్చ డం ద్వారా వచ్చే పొగతో జీవ వైవిధ్యం దెబ్బ తింటుందన్నారు. మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్ మాట్లాడుతూ సిద్దిపేట పట్టణంలో ఇప్పటికే చాలా వరకు ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టడం జరిగిం దని, మంత్రి హరీష్‌రావు కృషితో ప్రతి వార్డులో స్టీల్ బ్యాంక్‌ను ఏర్పాటు చేసుకోవడమే కాకుండా వాడకంలోనూ ఆదర్శంగా ఉన్నామన్నారు. పట్టణంలోని ప్రతి పౌరుడు మాంసాహార దుకాణాలకు వెళ్లేటప్పుడు స్టీల్ బాక్సులు, మార్కెట్‌కు వెళ్లేటపుడు జూట్ బ్యాగులు వినియోగిస్తూ ఆదర్శంగా నిలుస్తు న్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్‌తో పది శాతాన్ని గ్రీన్ కవర్‌ను పెంచేందుకు కేటాయిస్తుండడం సంతోషమని, ప్రతి ఒక్కరు విధిగా చెట్లను నాటాలన్నారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ జంగిటి కనకరాజు మాట్లాడుతూ లేచిన నుండి పడుకునే వరకు ప్లాస్టిక్‌తో సావాసం చేస్తున్నామని, ప్లాస్టిక్ నిషేధం ప్రభుత్వ అధికారుల బాధ్యత మాత్రమే కాదని, అది ప్రతి ఒక్కరి కర్తవ్యమన్నారు. చిన్నప్పుడు రోడ్డుకు ఇరువైపులా అశోకుడు చెట్లు నాటించెనని చదువుకున్నామని, ప్రస్తుతం ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో విరివిగా మొక్కలు నాటుతూ వాటిని పెంచి పెద్ద చేస్తూ గత పదేళ్లలో వృక్షాలుగా మార్చుకోగలిగామన్నారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు రవిందర్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో మే 10వ తేదీ నుండి జూన్ 5వ తేదీ వరకు 20 రోజుల పాటు పర్యావరణ అనుకూల జీవన విధానాలపై అనేక కార్యక్రమాలు నిర్వహిం చామని, 2023 సంవత్సరపు పర్యావరణ థీమ్–ప్లాస్టిక్ కాలుష్యానికి పరిష్కా రాలు అనే నినాదంతో ముందుకు పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బాల సదనం విద్యార్థులకు వాటర్ బాటిళ్ల పంపిణీ



- మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడాలి

సిద్దిపేట, జూన్ 5, మనం న్యూస్ ప్రతినిధి : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామవరం రవిందర్‌రెడ్డి నేతృత్వంలో జిల్లా కేంద్రంలోని బాల సదనంలో విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్లను పంపిణీ చేశారు. బిఆర్‌ఎస్ మహిళా నాయకురాళ్లతో కలిసి సోమవారం నాడు బాలసదనంలోని పిల్లలకు స్టీల్ బాటిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామవరం రవిందర్‌రెడ్డి మాట్లాడుతూ తన పుట్టిన రోజు సందర్భంగా మంత్రి హరీష్‌రావు స్ఫూర్తితో పర్యావరణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి బాలసదనంలోని విద్యార్థులకు స్టీల్ బాటిళ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లలో నీళ్లు తాగడం ద్వారా క్యాన్సర్ సంబంధిత వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అందుకే ప్లాస్టిక్ బాటిళ్ల స్థానంలో మట్టి బాటిళ్లను కానీ, స్టీల్ బాటిళ్లను కానీ వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి ముందు కనీసం రెండుమూడు మొక్కలనైనా నాటి పరిరక్షించుకోవడంతో పాటు ప్లాస్టిక్ వాడకాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించి పర్యావరణ పరిరక్షణలో భాగం కావాలన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్లాస్టిక్ వినియోగం లేదని, చివరకు ఫంక్షన్‌లలో కూడా స్టీల్ ప్లేట్లు, గ్లాస్‌లనే వాడుతున్నారని, ప్రతి ఒక్కరు కూడా ప్లాస్టిక్‌పై సమరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. బిఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు బూర విజయ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి హరీష్‌రావు ఆదేశాలతో ప్రతి ఒక్కరు స్పందించడంతో నేడు సిద్దిపేట పట్టణం హరిత ఆహ్లాదంగా మారిందని, ఇంట్లో పిల్లలకు కూడా ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మహిళా నేతలు లక్కిరెడ్డి హరితారెడ్డి, రామోజిల నిర్మల, పొనమల సువర్ణ, కదుర్ల తార, షాకీర, సంతోషి, సింధు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ బల్దియాకు మరో అవార్డు



కరీంనగర్, జూన్ 5 (మనం న్యూస్) : స్వచ్ఛ సర్వేక్షణ్, పర్యావరణ పరిరక్షణ, మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ షేహార్ లో భాగంగా బల్దియా ఖాతాలో మరో అవార్డు చేరింది. తడి పొడి చెత్త సెగ్రిగేషన్, పాత వస్తువుల సేకరణలో రెడ్యూజ్ రీయూజ్ రీసైకిల్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించడం, వీటి పై ప్రజల్లో అవగాహన పెంచడం పై కేంద్ర పట్టణాభివృద్ధి సంస్థ కరీంనగర్ నగరపాలక సంస్థ కు అవార్డును ప్రకటించింది. ఈ నేపథ్యంలో టీఎస్ పీసీబి కార్యాలయం హైదరాబాద్ లోని సనత్ నగర్ లో సోమవారం రోజు కమీషనర్ సేవా ఇస్లావత్ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించారు. స్వచ్ఛతా కార్యక్రమాల్లో అవార్డులు కైవసం చేస్కుంటున్న కరీంనగర్ నగరపాలక సంస్థ అధికారులు పాలకవర్గాన్ని మంత్రులు ప్రశంసిస్తూ ఇలాంటి అవార్డులు మరెన్నో పొందాలని అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు, కమీషనర్ సేవా ఇస్లావత్ మాట్లాడుతూ ఇదే స్ఫూర్తి తో ప్రజలు, పాలకవర్గ సభ్యులు, అధికారులు కార్మికుల సహకారంతో నగర పారిశుద్యాన్ని మరింత మెరుగు పరిచేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వాలు ఇచ్చిన ప్రతి స్వచ్ఛతా పోటీల్లో కరీంనగర్ నగరపాలక సంస్థ పేరును ప్రథమ స్థానంలో నిలిచేలా మరెన్నో అవార్డులు దక్కించుకునేలా కార్యక్రమాలను చేపడుతామని తెలిపారు. పారిశుద్యాన్ని మెరుగు పరుస్తూ ప్లాస్టిక్‌ను నివారిస్తూ రెడ్యూజ్ రీయూజ్, రీసైకిల్ ప్రక్రియను నిరంతరంగా కొనసాగిస్తామన్నారు. నగర ప్రజలకు భవిష్యత్తులో డంపుయార్డు అనేది కనబడకుండా నగరపాలక సంస్థ కార్యక్రమాలు ఉంటాయని రాష్ట్రంతో పాటు దేశంలో కరీంనగర్ నగరాన్ని స్వచ్ఛమైన పరిశుభ్రమైన నగరంగా మార్చుతామని పేర్కొన్నారు. లక్ష పైబడిన నగరాల స్వచ్ఛతలో కరీంనగర్ బల్దియా కు అవార్డు దక్కడం చాలా గర్వకారణం అన్నారు. ఈ అవార్డు ప్రదానోత్సవం లో ఆర్ టీడీ సీఎస్ రాజీవ్ శర్మ ఐఏఎస్, సీఎస్ రజత్ కుమార్ ఐఏఎస్, టీఎస్పీసీబీ సెక్రటరీ నీతూ ప్రసాద్ ఐఏఎస్ ఈపిటీఆర్ఐ డైరెక్టర జనరల్ వాణీ ప్రసాద్, నగరపాలక సంస్థ ఎన్విరాల్ మెంట్ ఇంజనీర్ స్వామీ, సానిటేషన్ సూపర్ వైజర్ రాజమనోహార్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రిసెప్షన్ వేడుకలో ప్రముఖుల సందడి



కరీంనగర్, జూన్ 5 (మనం న్యూస్) : సోమవారం కరీంనగర్‌లో జరిగిన హిందూ వాహిని కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి శ్రీకాంత్ రిసెప్షన్ వేడుకలకు పెద్ద ఎత్తున ప్రముఖులు హాజరయ్యారు. బెజ్జంకి ఉషా సత్యం, బెజ్జంకి శ్రీనివాస్ సౌజన్య, బెజ్జంకి శ్రీధర్ తారిక ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో దాదాపు ఐదు వేల మందికి పైగా అతిథులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెండవ అదనపు సెషన్స్ జడ్జి వాణి, సబ్ కోర్ట్ జడ్జి అరుణ , కన్స్యూమర్ కమిషన్ ప్రెసి డెంట్ స్వరూప రాణి , సివిల్ సప్లయ్ కార్పొరేషన్ ఛైర్మన్ సర్దార్ రవీం దర్ సింగ్ , మాజీ ప్రభుత్వ విప్ ఆరేపల్లి మోహన్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు గడ్డం లక్ష్మణ్ గౌడ్, రాజిరెడ్డి, పూరెల్లి రాములు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రఘునందన్ రావు, ప్రధాన కార్యదర్శి లింగంపల్లి నాగరాజు, ఉపా.ధ్యక్షులు మహేందర్ రావు, సెక్రెటరీ సిరికొండ శ్రీధర్ రావు, సీనియర్ కార్యవర్గ సభ్యులు సుగుర్తి జగదీశ్వర చారి, పెంచాల శ్రీనివాసరావు , చార్టెడ్ అకౌంటెంట్ నిరంజన చారి, మాజీ ఉపాధ్యక్షులు ఆరెల్లి రాములు, సీనియర్ న్యాయవాదులు మెట్ట అనిల్ కుమార్, లింకల రామ్ రెడ్డి ,పాక సజన్ కుమార్ ,లక్ష్మణరావు ,మంద విక్రమ్ రెడ్డి ,కొరివి వేణు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తే అభివృద్ధికి మూలాధారం



నర్సంపేట, జూన్ 5, మనం న్యూస్ : వివిధ శాఖలు అభివద్ధి చెందాలంటే విద్యుత్ మూలధా రమని నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మా ట్లాడుతూ బితెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉ త్సవాలలో భాగంగా 4వ రోజు షెడ్యూల్ ప్రకారం సోమవారం నర్సంపేట పట్టణంలోని ఎంఎఆర్ ఫం క్షన్ హాల్ నందు విద్యుత్ ఉత్సవాలలో ముఖ్య అతి థిలుగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హాజరై ఉత్సవాలను ప్రారంభించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర రావు నాయకత్వంలో ఈరోజు తెలంగాణలో 24 గంటల కరెంటు తెలంగాణ ప్రజలకు మరియు రైతులకు అందివ్వ డం జరుగుతుందన్నారు. గతంలో చీకట్లో ఉన్న తెలంగాణను నేడు వెలుగు జిల్లా తెలంగాణగా మనం చూస్తున్నామని విద్యుత్ రంగం లో అనేకమైన మార్పులు తీసుకురావడంతోటే ఇది సాధ్యపడిందన్నారు. ఈరోజు తెలంగాణలో పరిశ్ర మలు చేతివత్తులు అనేక కులవత్తులను నాణ్యమైన విద్యుత్తును అందివ్వడం ద్వారా తెలంగాణ అభివద్ధి చెందుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వి ద్యుత్ సంస్కరణలో భాగంగా నాణ్యమైనటువంటి విద్యుత్తు విద్యుత్ పొందని వ్యక్తి అంటూ లేరు అని కొనియాడారు. వ్యవసా యపరంగా దేశంలోనే తలె త్తుకొని గుండెపై చేయి వేసుకొని రైతన్న నడుం బిగించాడు అంటే మొదటి విజయం అది కరేంటు విజయమే అని వ్యక్తం చేశారు. కేసిఆర్ పరిపాలన దక్షత రాష్ట్రంలో ఏ విధంగా ఉత్పత్తి విద్యుత్ జరగా లి తక్కువ సమయంలో రాష్ట్రంలో ఎక్కువ విద్యు త్తును ఉత్పత్తి చేసి నాణ్యమైన విద్యుత్తు అందిం చడం కోసం సబ్ స్టేషన్ లో ఎక్కడెక్కడ ఆరం భించాలి, అని సీఎం కేసీఆర్ గల ఉన్న విజన్ నే ఈరోజు రాష్ట్రంలో 24/7 కరెంటు ఉండడానికి కార ణం అని రాష్ట్రంలో కరెంటు మోటార్లకు మీటర్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం అంటే పెట్టకుండా సం త్స రానికి 10 కోట్ల రూపాయలు నష్టం మీద ప్రభు త్వం భరిస్తూ ప్రజలకు నాణ్యమైన ఉచిత కరెంటు ఇస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వి ద్యుత్ సంస్థలు మా రైతులకు నష్టం చేస్తాయంటూ కేసిఆర్ రిఫార్మ్స్ ను పంపించడం జరిగిందన్నారు. పక్క రాష్ట్రమైనటు వంటి ఆంధ్రప్రదేశ్లో మోటర్ల దగ్గ ర మీటర్లు బిగించడం జరిగిందన్నారు. దాన్ని స్టడీ చేయడానికి నర్సంపేట నియోజకవర్గం లోని ప్రజా ప్రతినిధు లు ముఖ్య నాయకులతో కలిసి శ్రీకాకుళం లో పర్యటించడం జరిగిందని, ఆ పర్యటన వివరాల ను అసెంబ్లీలో ప్రస్తావించడం వలన దానికి సీఎం కేసీఆర్ వివరణ ఇవ్వడం జరిగిందన్నారు. ఆనాడు అసెంబ్లీలో కేసీఆర్ మాట్లాడుతూ తన గొందిలో ప్రాణం ఉన్నంతవరకు రాష్ట్రంలో మోటర్లకు మీటర్లు పెట్టను ప్రజలకు ఇచ్చిన మాటను వెనక్కి తీసుకుని రైతులకు భరోసాని ఇవ్వడం జరిగింద న్నారు. ఎంత నష్టమైన భరిస్తాం కానీ రాష్ట్రంలో మోటర్లు మీటర్లు పెట్టమని స్పష్టంగా చెప్పిన మహానుభావుడు మన సీఎం కేసీఆర్ అన్నారు. ఐపిడిఎస్ పథకం ద్వారా నర్సంపేట పట్టణంలో ప్రతి వార్డుకు ప్రతి గల్లీకి కొత్త ట్రాన్స్ ఫార్మర్ లు వైర్లు బిగించుకొని నాణ్య మైన పవర్ సరఫరా చేస్తున్నామన్నారు. నియోజక వర్గం కూడా 10 కోట్ల రూపాయలతో ప్రతి గల్లీకి ప్రతి ఊరుకు కొత్త ట్రాన్స్ ఫార్మర్ కొత్త వైర్లు ఏర్పాటు చేశామన్నారు. నర్సంపేట నియోజక వర్గంలో 13/7 సబ్ స్టేషన్ల ద్వారా కరెంటు సర ఫరా జరిగేది కానీ ఇప్పుడు 27 సబ్ స్టేషన్ల ద్వారా నియోజకవర్గంలో కరెంటు సరఫరా అవుతుందన్నా రు.సీఎం కేసిఆర్ నాయకత్వంలోనే కొత్తగా 14 సబ్ స్టేషన్లో తీసుకొచ్చి గుర్తు చేయడం జరిగిందన్నా రు. వర్గానికి మరో కొత్త మూడు సబ్ స్టేషన్ కూడా నిర్మించబోతున్నామన్నారు. తెలంగాణ వచ్చాక నియాజకవర్గంలో 17 సబ్ స్టేషన్ లను మంజూరు చేశాం, మొత్తం 30 సబ్ స్టేషన్ లతో నియోజవ ర్గంలో నాణ్యమైన కరెంటు సప్లై చేయబోతున్నా మన్నారు. నియోజకవర్గంలో దరఖాస్తు పెట్టుకున్న ప్రతి ఒక్కరికీ రజకులకు నాయి బ్రాహ్మణులకు 250 యూనిట్ల ఉచిత కరెంటు కూడా సప్లై చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓడిసి ఎం ఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, నర్సంపేట ఆర్డీవో గారి, తహశీల్దార్లు, ఎంపిపిలు, జెడ్పిటిసిలు, పిఏసిఎస్ చైర్మన్లు, ఆర్ఎస్ఎస్ కన్వీన ర్లు, జిల్లా నియోజకవర్గ విద్యుత్ ఉన్నతాధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రబెల్లి స్వర్ణని మర్యాదపూర్వకంగా కలిసిన సింగపురం ఇందిర



హన్మకొండ టౌన్, జూన్ 5, మనం న్యూస్ : హన్మ కొం డలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షు రాలుగా నియమితులైన ఎర్రబెల్లి స్వర్ణ-రాజేశ్వర్ రావు ను వారి నివాసంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి సింగపురం ఇం దిర మర్యాదపూర్వకంగా కలిసి హార్ధిక శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ ఉపా ధ్యక్షులు లింగాల సుభాష్ రెడ్డి, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి, జనగామ జిల్లా యూత్ అధ్యక్షులు శివరాజు, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ యూత్ ఇంచార్జ్ అనిల్ కుమార్, జిల్లా నాయకులు సదానందం గౌడ్, స్టేషన్ ఘన్పూ ర్ నియోజకవర్గ మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ మహిళా అధ్యక్షు రాలు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం 2ను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



నర్మెట్ట, జూన్ 5, మనం న్యూస్ : మండల కేంద్రంలో సర్పంచ్ ఆమెడపు కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం 2 ను జనగామ నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సరైన సమయంలో సరైనటువంటి ఎరువులను అందిం చవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గద్దల నరసింహారావు జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి గౌస్, నర్మెట మండలం సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతకింది సురేష్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంద అపూర్వను సన్మానించిన సామాజికవేత్త ఈవి శ్రీనివాస్ రావు



హన్మకొండ, జూన్ 5, మనం న్యూస్ : యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వ హిం చిన పరీక్షలో అల్ ఇండి యా ర్యాంక్ సాధించిన హన్మ కొండకు చెందిన మంద అపూ ర్వ ను సోమవారం సామాజిక వేత్త ఈవి శ్రీనివాస్ రావు శాలువా తో సన్మా నించారు. యూపీఎస్సి-2022 లో 646 ర్యాంక్ సాధించడం గర్వకార ణమన్నారు. ఈ సందర్భంగా అపూర్వ తండ్రి విశ్రాంత ఆచార్య మంద అశోక్ కుమార్ ను అభినం దించారు.

## పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి, జూన్ 5, మనము న్యూస్ : వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఊకల్ గ్రామంలో ముదిరాజ్ కులస్తుల కుల దైవం పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి, భూమి పూజ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివద్ధి, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిధిగా పాల్గొని కొబ్బరి కాయ కొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని మతాలకు అన్ని కులాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించడం జరుగుతున్నదని ఆయన అన్నారు. అడిగిన వెంటనే వారికి దేవాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగింది అని ఆయన తెలిపారు. ఆ భగవంతుని కపతో అందరూ సుఖ శాంతులతో సంతో షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంచారపు హరినాథ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, వెంకట్ రెడ్డి యాకుబు రెడ్డి గ్రామస్తులు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను అంగన్వాడీలో చేర్పించండి : ఐసిడిఎస్ సూపర్వైజర్ సరస్వతి



మల్హర్, జూన్ 5, మనం న్యూస్ : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో నెలకొల్పిన అంగన్వాడీ బడుల్లో చిన్నారులను తలి దండ్రులు తప్పక చేర్పించాలని అంగన్వాడీ సూపర్వైజర్ సరస్వతి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం నాడు తాడిచెర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ సుంకరి సత్యనారాయణ అధ్యక్షతన అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ సరస్వతి మాట్లాడుతూ మూడు సంవత్సరములు దాటిన పిల్లలను తలి దండ్రులు అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని, శిక్షణ పొందిన టీచర్లు సిలబస్ ప్రకారం చిన్నారులకు విద్యాబోధన చేస్తారని, శారీరిక అభివద్ధి కొరకు నిత్యం కోడిగుడ్డు, ఆకుకూరలతో భోజనం అందిస్తారని తెలిపారు. అలాగే పిల్లల బరువు తీసి వారి పోషణ స్థాయిలను పేరెంట్స్ కు తెలియజేస్తారని తెలిపారు. పిల్లల శారీరిక, మానసిక, సాంఘిక మనోవి కాసం కలిగేలా ఆటపాటలతో విద్యాబోధన చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం తాడిచెర్ల గ్రామ వీధుల్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తల్లు లు, ప్రీ స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## సుజాత పాఠశాల ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవం

హసన్‌పర్తి, జూన్ 5, మనం న్యూస్ : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం హసన్ పర్తి మండల కేంద్రంలోని సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఆకుతోట శాంతారాం కారణ మాట్లాడుతూ 1973 వ సంవత్సరం జూన్ 5వ తేదీ నుండి ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. సుమారు 143 దేశాలు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయని అన్నా రు. పర్యావరణ పరిరక్షణ థీమ్ ప్లాస్టిక్ కాలుష్యాన్ని పరిష్కారాలు ఆఫ్రికా ఖండంలోని ఐ వరి కోర్టు దేశంలోనే నిర్వహిస్తున్నారని తెలిపారు. దీని ప్రకారం ప్లాస్టిక్ వినియోగాన్ని వదులుకునే విధం గా ప్రజలను ప్రోత్సహించడం పర్యావరణ క్షీణతకు మూలాలను గుర్తించడంపై దష్టి పెడుతున్నారు అని తెలిపారు. భూమిపై జరుగు తున్న మానవ ప్రకతి వ్యతిరేకత కార్యకలాపాల వలన జల కాలుష్యం భూ కాలుష్యం వాతావరణ కాలుష్యం ఏర్పడి మానవ ులకు జంతువులకు చర్మ సంబంధమైన వ్యాధులు మరియు క్యాన్స ర్ వ్యాధులు వస్తున్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు నాగరాజు విద్యార్థులు పాల్గొన్నారు.




# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు అవసరం



నెక్కొండ, జూన్ 5, మనం న్యూస్ : పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతగానో అవసరమవుతాయని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్గొండ సమ్మయ్య అన్నారు. పర్యావ రణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయ ఆవరణంలో వ్యవసాయ విస్తరణ అధికారులతో కలిసి ఆయ న మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటే ప్రయత్నం ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని అన్నారు. భూతాపాన్ని తగ్గించి జీవకోటి మనుగడ కొనసాగించడానికి చెట్లు నాటే బహత్తరమైన కార్యక్రమాన్ని తీసుకున్న నల్గొండ సమ్మయ్యను వ్యవసాయ విస్తరణ అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు అనుముల రాజీవ్, రాజేష్, అరుణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బోర్‌వెల్ పనులను ప్రారంభించిన సర్పంచ్ తప్పేట రమేష్



చెన్నారావుపేట, జూన్ 5, మనం న్యూస్ : చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామంలో బాలవికాస సంస్థ సహకారంతో మూడు బోరింగ్ పంప్ పనులను లింగాపురం గ్రామ సర్పంచ్ తప్పేట రమేష్ ప్రారంభించారు. గ్రామ ప్రజల నీటి అవసరాల కోసం పోచమ్మ దేవాలయం సమీపంలో యాదవ కాలనీతో పాటుగా మేగ్యా తండాలో గ్రామ ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడకుండా ఉండాలని బాలవికాస సంస్థ సహకారంతో మూడు చోట్ల బోరింగ్ లు వేయగా అన్ని బోరులలో నీరు పుష్కళంగా పడినట్టు సర్పంచ్ తప్పేట రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్వేత, వార్డ్ మెంబెర్స్ దుంకదువ సంధ్య, మచ్చిక రమాదేవి, యాదనాల కొంరమ్మ, చిన్నాల విజయ, మేరుగు శంకర్ లింగం, అజ్మీర శ్రీను, మాజీ సర్పంచ్ మేరుగు లక్ష్మి యాక య్య, మచ్చిక కుమారస్వామి, ఎలుగోయ అశోక్, ఆత్మకూరి ముత్తి లింగం, ఇందూరి రాజు, పల్లాటి రమేష్, నిమ్మనబోయిన అనిల్, తప్పేట అఖిల్, తిక్క రవి, అజ్మీర వెంకన్న, లచ్చిరాం, బాబు, రవి, వెంకటేష్, కుమార్, బాలవికాస ప్రతినిధులు కిషన్, సంపత్, విమల్, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి కర్తవ్యం

- ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి



మల్హార్, జూన్ 5, మనం న్యూస్ : భూమి, గాలి, నీరు సురక్షి తంగా ఉన్నప్పుడే జీవుల మునగడ సాధ్యమవుతుందని, పర్యావ రణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావ రణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తాడిచర్ల ఓసీపీ లో ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఓపెన్ కాస్ట్ లో వివిధ రకాల మొక్కలను నాటినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్ష ణకు మొక్కలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సేఫ్టీ ఆఫీసర్ సురేష్ బాబు, శ్రీనివాస్, సీపీఆర్వో మల్లేష్, రామ్ కుమార్, రవీందర్, రవికుమార్, అభిషేక్, తిలక్, సర్వోత్తమ్, అధిక సంఖ్య లో ఉద్యోగులు, కార్మికులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన సింగపురం ఇందిర



ధర్మసాగర్, జూన్ 5, మనం న్యూస్ : ధర్మసాగర్ గ్రామానికి చెందిన మాచర్ల భాస్కర్, శ్రీకాంత్ మాతమూర్తి మరణించగా వారిని, వారి కుటుంబ సభ్యులను టిపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘన్‌పూర్ ఇంఛార్జి సింగపురం ఇందిర పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు లింగాల సుభాష్ రెడ్డి, రాష్ట్ర యూత్ ప్రధాన కార్యద ర్శి కీసర దిలీప్ రెడ్డి, ధర్మసాగర్ మండల అధ్యక్షులు గుర్రపు రాజేంద్రప్రసాద్, సీనియర్ నాయకులు బుల్లెడ్ల పాపి రెడ్డి, ఎంపిటిసి వనమాల, మండలం మహిళా అధ్యక్షురాలు యామిని, మాజీ ఎంపి టిసి అంకారాపు రాజకుమారి, మాజీ ఎంపిటిసి జాలిగపు లక్ష్మి, స్థానిక కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్, బిజెపి కార్యకర్తలు



ధర్మసాగర్, జూన్ 5, మనం న్యూస్: ధర్మసాగర్ మండల పరిధిలోని పెద్ద పెండ్యాల గ్రామానికి చెందిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్య కర్తలు టిపిసిసి ప్రధాన కార్యదర్శి స్టేషన్ఘన్పూర్ ఇంచార్జ్ సింగపురం ఇందిర సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండలం అధ్యక్షులు గుర్రపు రాజేంద్రప్రసాద్, మండల నాయకులు బుల్లెడ్ల పాపి రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తపల్లి బిక్షపతి, మండల బిసి సెల్ అధ్యక్షులు పేసరు వెంకటేష్, యువజన నాయకులు వికాస్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు నేరెళ్ల రవి, మామిడాల కిషోర్, గంటే రాజకుమార్, రాజారపు చింటూ, నారాయణగిరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



సుల్తానాబాద్,జూన్ 05 మనం న్యూస్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి జిఎస్ ఎల్ ప్రియాంక అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్స వాన్ని పురస్కరించుకుని మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వ ర్యంలో సుల్తానాబాద్ కోర్టు ఆవరణలో జడ్జి ప్రియాంక న్యాయవా దులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జడ్జి ప్రియాంక మాట్లాడుతూ మానవళి మనుగడకు పర్యావరణం ఎంతగానో ఉప యోగపడుతుందని, పర్యావరణాన్ని పరిరక్షించడానికి మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్య క్షుడు భూసారపు బాలకిషన్ ప్రసాద్,ప్రధాన కార్యదర్శి పెగడ శ్యాం సుందర్, ఏపిపి శ్యాం ప్రసాద్, ఏజిపి మేకల తిరుపతిరెడ్డితో పాటు పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు కన్వీనర్‌ను బిఆర్ఎస్ పార్టీ నుండి బహిష్కరణ

రామగిరి,జూన్ 05 మనం న్యూస్ : రామగిరి మండలం రత్నా పూర్ గ్రామానికి చెందిన సాగర్ల తిరుపతి ముదిరాజ్ ను బిఆర్ఎస్ పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు గ్రామశాఖ అధ్యక్షులు భద్రపు ప్రశాంతరావు తెలిపారు. పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా, ప్రజల కు వ్యతిరేకంగా పనిచేయడంతో కార్యకర్తలు నుండి పలు ఫిర్యాదులు అందాయని తెలిపారు. దీంతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ఆయనను పార్టీ నుండి బహిష్కరిస్తూ,రత్నాపూర్ గ్రామరైతు సమ న్వయ సమితి అధ్యక్ష పదవి నుండి కూడా తొలగించాలని కోరుతూ మంథని నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్,జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌కి, జిల్లా పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్,రామగుండం ఎమ్మెల్యేకి, మండల పార్టీ అధ్యక్షులు శంకేషి రవీందర్‌కి,రామగిరి మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కుమార్‌యాదవ్‌కి,లేఖలు పంపించడం జరిగిందని తెలిపారు. ఇక నుండి ఆయనకు బిఆర్ ఎస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని ఆయన తెలిపారు.

## సింగరేణిపై బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధుల నిరసన

- ఉత్సవాలకు ఆహ్వానించి, అవమానించారు



రామగిరి,జూన్ 05 మనం న్యూస్ : సెంటినరీకాలనీ రాణి రుద్రమదేవి స్టేడియంలో సింగరేణి నిర్వహించిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు సోమవారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులను పిలిచి అవమానించడంపై పలువురు ప్రజాప్రతినిధులు ఆగ్రహం వెలిబుచ్చారు. స్టేజి మీదకు ఆహ్వానించకుండా అవమానపరిచారు. స్థానిక జీఎంలను కొందరు అధికారులు తప్పు దోవ పట్టించారు. భూములు గుంజుకుని,బొగ్గు తీసుకునే యజమాని ప్రభావిత గ్రామ ప్రజా ప్రతినిధులను చులకనగా చూడడంపై సి అండ్ ఎండి దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మ్యాదరవేన శారధ కుమార్,మండల బిఆర్ఎస్ అధ్యక్షులు శంకేసి రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, సర్పంచ్‌లు పల్లె ప్రతిమ పీవీరావు(రత్నాపూర్),అల్లం పద్మ తిరుపతి (పన్నూరు), బడికల విజయ్ శ్రీనివాస్(లద్నాపూర్),కనెవెన శ్రీనివాస్ (రచ్చపల్లి), బొల్లపల్లి శంకర్(జూలపల్లి),సిద్ధ రాజయ్య (అక్కేపల్లి),ఎంపిటీసీ ధర్మల రాజు సంపత్,మెడగోని ఉమా రాజ య్య, ఉపసర్పంచ్ దుబ్బాక సత్యరెడ్డి,దామెర శ్రీనివాస్,వార్డ్ సభ్యు లు తన్నీరు ప్రదీప్,బిఆర్ఎస్ నాయకులు కనవేనా సదానందం, సంజీవ రెడ్డిలు తెలిపారు.

## రత్నాపూర్‌లో బడిబాట

- బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరాలి
- ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు



రామగిరి, జూన్ 5 మనం న్యూస్ : రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీలో సోమవారం రోజున బడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల రత్నాపూర్‌లో ఉపాధ్యాయ,విద్యా కమిటీ బృందం గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ బడి ఈడు పిల్లలందరినీ గుర్తించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సర్కారు చేస్తున్న కృషిని వివరిస్తూ పాఠ శాలలో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచి గుణాత్మక మైన విద్యను అందించి పాఠశాల పురోగతికి ఉపాధ్యాయులు కృషి చేయాలని,ప్రజా ప్రతినిధులుగా తమ వంతు సహకారాన్ని అంది స్తామని ఉపాధ్యాయులకు పిలుపునివ్వడం జరిగింది. అదేవిధంగా అంగన్వాడి టీచర్ పల్లె అమర ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ధర్మల రాజసంపత్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేగోళపు సందవేన కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# నిత్యకోతల నుంచి నిరంతర వెలుగులకు విద్యుత్ ప్రగతి ప్రస్థానం

- దేశంలోనే రికార్డు స్థాయిలో రాష్ట్రంలో విద్యుత్ సరఫరా
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్



సిరిసిల్ల టౌన్ 5, జూన్ (మనం న్యూస్) : నిత్య కోతల నుంచి నిరంతరం వెలుగులు అందిస్తూ రాష్ట్రంలో విద్యుత్ ప్రగతి ప్రస్థానం విజయవంతంగా కొనసాగుతోందని, దేశంలోనే రికార్డు స్థాయిలో రాష్ట్రంలో విద్యుత్ సరఫరా జరుగుతోందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం సిరిసిల్ల పద్మ నాయకా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విద్యుత్ ప్రగతి ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గృహ, వాణి జ్య, పరిశ్రమలు, వ్యవసాయం సహా అన్ని రంగాలకు 24 గంటల పాటు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ ను సరఫరా చేస్తున్నా మని, ఇది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ఘనత అని పేర్కొ న్నారు. సమైక్య రాష్ట్రంలో విద్యుత్ రంగం నిర్లక్ష్యానికి గురైందని, అయి తే తెలంగాణ స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత అనేక కొత్త విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నిర్మించి ఎంతో పురోగతి సాధించామని, ప్రస్తుతం మిగు లు విద్యుత్ రాష్ట్రం దిశగా అడుగులు వేస్తున్నామని వినోద్ కుమార్ తెలిపారు. కొత్తగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, సబ్ స్టేషన్లు, కొత్త లైన్లు నిర్మించడం వల్ల రాష్ట్ర తలసరి విద్యుత్ వినియోగం 2,140 యూనిట్లకు చేరిందని, ఇది జాతీయ సగటు కంటే 70 శాతం అధిక మని వివరించారు. సోలార్ పవర్ జనరేషన్‌లో దేశంలోని అగ్రగామి రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రం ఒకటని వినోద్ కుమార్ తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్తగా 8.46 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని, 27.49 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని పేర్కొ న్నారు. తెలం గాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, పంపిణీ వ్యవస్థలను విస్తరించడానికి, పటిష్టం చేయడానికి రూ. 97, 321 కోట్లు వెచ్చించినట్లు వినోద్ కుమార్ తెలిపారు. టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ విద్యుత్ ప్రగతి, నిత్య కోతల నుండి నిరంతర వెలుగులకు ప్రస్థానం చేరిందన్నారు. రాష్ట్రం ఏర్పడిననాడు ఆవరించి ఉన్న చిమ్మ చీకట్లను చీల్చుకుంటూ, విద్యుత్తు రంగంలో అద్భుత రీతిలో పురోగతి సాధించి, దేశానికే దారి చూపే టార్చ్ బేరర్‌గా తెలంగాణ నిలిచింద న్నారు. కరెంట్ కోతలు, పవర్ హాలీడేలు, కరెంట్ కోసం ధర్నాలు, సబ్‌స్టేషన్ల ముట్టడి, రాస్తా రోకోలు 2014 కు పూర్వం నిత్యకృత్యాలు. స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ అకుంఠిత దీక్షతో కరెంట్ నిరంతరాయంగా వెలుగులు పంచుతుందన్నారు. నేడు యావత్ భారతదేశంలో కరెంటు కోతలు లేని ఒకే ఒక రాష్ట్రం అన్నారు. స్వతం త్ర భారత దేశంలో విద్యుత్తు రంగంలో ఏ రాష్ట్రము సాధించని విజ యాలు కేసీఆర్ నాయకత్వం లోని తెలంగాణ ప్రభుత్వం సాధించిం దన్నారు. జిల్లాలో సెస్ అప్రతి హతంగా తన విజయ ప్రస్థానాన్ని కొనసాగిస్తూ రైతులకు, వినియో గదారులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నారని తెలిపారు. జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ మాట్లాడుతూ సీఎం కెసిఆర్ నాయకత్వం లో రాష్ట్రం కరెంట్ కోతల నుండి నిరంతర వెలుగులు విరజిమ్ముతుం దన్నారు. నాడు సమైక్య రాష్ట్రంలో విద్యుత్ కోతల వలన ప్రజలు ఇబ్బంది పడ్డారని, నేడు నిరంతరం 24 గంటల విద్యుత్ ప్రజలకు అందుబాటులో ఉంటుం దన్నారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ పవర్ లూమ్ తో సహా రాష్ట్రంలో లేని విధంగా అన్నిరంగాలకు 24 గంటల నాణ్య మైన విద్యుత్ సరఫరాను రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత్ విద్యుత్ ను అందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. జిల్లా అభివృద్ధి ప్రస్థాన ప్రగతి ప్రస్తానని చాటేలా జిల్లాల గొప్పగా తెలంగాణ రాష్ట్ర వేడుకలను నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరు వేడుకల్లో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

# మహిళా రెజ్లర్ల పోరాటానికి సీసీప సంఘీభావం

- బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ అరెస్టుకు డిమాండ్
- ఖమ్మంలో కదంతొక్కిన ప్రత్యామ్నాయ పౌర సమూహం



ఖమ్మం, జూన్ 5(మనం న్యూస్) : మహిళా రేజ్లర్లను వేధింపులకు గురిచేసిన డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ ను తక్షణమే పదవి నుంచి తొలగించి, అరెస్టు చేయాలని కోరుతూ ప్రత్యామ్నాయ పౌర సమూహము (సీసీప) ఆధ్వర్యంలో ఖమ్మం జడ్పీ సెంటర్‌లో సోమవారం ఢిల్లీలో మల్లయోధుల పోరాటానికి సంఘీభావం తెలిపారు. మన ఆడబిడ్డలు జరిపే న్యాయమైన పోరాటానికి మద్దతు తెలపాలని సీసీప కోరింది. మల్లయోధులకు న్యాయం చేయని పక్షంలో ప్రపంచ రేజ్లింగ్ సమాఖ్య నుంచి భారతదేశాన్ని తొలగిస్తామని హెచ్చరించినా బీజేపీ ప్రభుత్వానికి ఏమాత్రం చలనం లేదని సీసీప నాయకులు డాక్టర్ గోపీనాథ్ ధ్వజమెత్తారు. సీసీప సభ్యులు డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ సంఘీభావ సభలో గోపీనాథ్ మాట్లాడారు. 'మీ దేవుళ్లను మీరు పూజించండి... కానీ బిజెపి వంటి దుర్మార్గపు ప్రభుత్వాలను అధికారంలోకి తేవద్దని' కోరారు. 'బీజేపీ హఠావో..దేశ్ కి బచావో' నినాదం దేశవ్యాప్తంగా మార్మోగాలని పిలుపునిచ్చారు. దేశం కోసం అహర్నిశలు శ్రమించి సాధించిన పతకాల ను గంగానదిలో పడవేసేందుకు మహిళా మల్లయోధులు పూనుకున్నా మోడీ సర్కారు స్పందించక పోవడం దారుణన్నారు. రేజ్లర్ల పోరాటానికి క్రీడా సంఘాలన్నీ మద్దతు ఇవ్వాలని సీసీప సభ్యులు రవిమారుత్ కోరారు. మనువాదుల దృష్టిలో మహిళలు రెండో తరగతి పౌరులని డాక్టర్లు నాగమణి, రెహానాబేగం వ్యాఖ్యానించారు. మహిళలను అవమా నించే వారికి భారత్ మాతాకీ జై అనే హక్కు ఎక్కడిదని? స్పర్శ భాస్కర్ ప్రశ్నించారు. దేశభక్తి అంటే మహిళలను అవమానించడమా? అని ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి అన్నారు. గిరిజన తెగల మధ్య కుంపట్లు పెట్టి మణిపూర్ లో అల్లర్లకు... రైల్వేను ప్రైవేటీకరిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్న బీజేపీని గద్దె దించాలని వక్తలు కోరారు. మోడీది మొండి ప్రభుత్వం... దీని మెడలు వంచి మహిళా లోకాన్ని గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంత రావు, సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. సంఘీభావం తెలిపిన వారిలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావీద్, బీఆర్ఎస్ నగర మాజీ అధ్యక్షులు, కార్పొరేటర్ కమర్తపు మురళి, సీపీఐ (ఎంఎల్ ) ప్రజాపంథ, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, పీవోడబ్ల్యూ నాయకులు శిరోమణి, మహిళా సంఘం నాయకులు పోటు కళావతి, బండి పద్మ, డాక్టర్లు బోడేపూడి శైలజ, పొన్నం ప్రియాంక, భారవి, సభ్యులు బండారు రమేష్, ఐవి రమణా రావు, లింగాల రవికుమార్, దామోదర్, చిర్రా రవి, సీపీఐ (ఎం) నాయకులు యర్రా శ్రీకాంత్, వై. విక్రమ్, బాగం అజిత, కాంగ్రెస్ నాయకులు మారం కరుణాకర్ రెడ్డి, తిలక్, బాణాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## 8న యస్‌బిఐటిలో జిల్లా యన్‌వైకె యూత్ ఫెస్టివల్

ఖమ్మం, జూన్ 5 (మనం న్యూస్) : ఖమ్మం నగరంలోని యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 8 న నెహ్రూ యువ కేంద్ర జిల్లా యూత్ ఫెస్టివల్ జరుగుతుందని, దీనికి ముఖ్య అతిధులుగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, యం.పి నామా నాగేశ్వరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవి చంద్ర, ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ హాజరు కాను న్నట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ , యన్.వై.కె. అధ్యక్షులు సి.హెచ్. అన్వేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫెస్టివల్ లో పెయింటింగ్, పోయమ్ రైటింగ్, ఫోటోగ్రఫీ వర్క్ షాప్, ఎలక్యూషన్, జానపద, శాస్త్రీయ నృత్యపోటీలు జరుగు తాయని తెలిపారు. కాంపిటీషన్ తీమ్ పంచప్రాణి అని తెలియచేసారు. పాల్గొనేవారు 9000432563 నెంబర్‌లో సంప్ర దించాలని తెలిపారు.

## విద్యుత్ సరఫరాలో విజయాలను ప్రజలకు తెలియపరచాలి

- ఈ నెల 21న కెటిఆర్ చేతుల మీదుగా కేబుల్ బ్రిడ్జి ప్రారంభం
- మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ బ్యూరో, జూన్ 5 (మనం న్యూస్) : తెలంగాణ ఆవిర్భావానికి పూర్వం సరైన కరెంటు అందించలేక ఇబ్బం దులు పడ్డ రోజుల నుండి రాష్ట్ర అవతరణ తరువాత 24 గంటల పాటు విద్యుత్‌ను అందించడంలో సాధించిన విజయా లను ప్రజలకు తెలియజేయాలని రాష్ట్ర బిసి సంక్షేమం, పౌరస రఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుక ల్లో భాగంగా సోమవారం జిల్లాకేంద్రంలోని విద్యుత్ శాఖ ఎస్.ఇ కార్యాలయం నుండి శుభం గార్డెన్స్ వరకు నిర్వహించిన బైక్ ర్యాలీని ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావానికి పూర్వం ఎదుర్కొన్న కరెంటు కష్టాలు, ఆవి ర్భావం తరువాత సాధించిన విజయాలను గురించి బాహ్య ప్రపంచానికి చాటి చెప్పాలన్నారు. భారతదేశంలోనే గొప్ప రాష్ట్రంగా వెలుగొందేలా ముఖ్యమంత్రి కేసిఆర్ తీసుకువచ్చిన సంస్కరణలతో, కరెంటు కష్టాలు పోయాయన్నారు.

### ఈ నెల 21న కేబుల్ బ్రిడ్జి ప్రారంభం

కేబుల్ బ్రిడ్జి, మానేరు రివర్ ఫ్రంట్ పనులను పరిశీంచిన అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో కేబుల్ బ్రిడ్జ్ ప్రారంభోత్సవంపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈనెల 21న కేబుల్ బ్రిడ్జిని రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభించ నున్నట్లు తెలిపారు. ఈ నెల 21, 22 తేదీల్లో సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించేలా కార్యచర ణను రూపొందించాలన్నారు. కమాన్ నుండి కేబుల్ బ్రిడ్జి మీదుగా సదాశివపల్లి వరకు రోడ్డు పనులు పూర్తయినందున లైటింగ్ ను ఏర్పాటు చేయాలని, డైనమిక్ లైట్స్, క్రాకర్ షో, లేజర్ షో మరియు కేబుల్ బ్రిడ్జి ప్రారంబాన్ని ప్రణాళిక ప్రకారం అద్భుతంగా జరిగాలని సూచించారు. కార్యక్రమం లో చివరగా కేబుల్ బ్రిడ్జి లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్, రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్, మానకొండూరు శాసనసభ్యులు రసమయి బాలకిషన్, మేయర్ వై. సునీల్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ఆర్ అండ్ బి ఎస్ఈ, ఇరిగేషన్ ఈఈ శివ ప్రసాద్, విద్యుత్ శాఖ ఎస్.ఈ. గంగా ధర్, కార్పొ రేటర్లు, ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాకు వనరులు సమకూరుస్తున్న సింగరేణి





సత్తుపల్లి, జూన్ 6(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సావాల్లో భాగంగా సోమవారం సత్తుపల్లి సింగరేణి కాలరీస్లో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్యతో కలిసి జ్యోతిప్రజ్వలన గావించి ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ ఖమ్మం జిల్లాలో అత్యధికంగా వనరులు చేకూర్చే సింగరేణి ప్రాంతానికి మంచి జరిగిందన్నారు. ఈ ప్రాంతానికే కాదు రాష్ట్రానికి, దేశానికి కూడా చాలా మంచి జరిగిందన్నారు. జిల్లాల పునర్విభజన తర్వాత ఖమ్మంలో ఉన్న ఏకైక ఇండస్ట్రీ సింగరేణి ఇండస్ట్రీ అని అన్నారు. అతిపెద్ద సింగరేణి మైనింగ్ ఇండస్ట్రీ మన ప్రాంతంలో ఉండటం అదృష్టం అన్నారు. స్థానిక శాసనసభ్యులు సింగరేణి ప్రభావిత ప్రాంతాల గురించి, చిన్న చిన్న సమస్యల గురించి ఎప్పుడూ నా దృష్టికి తీసుకుని వస్తుంటారు అని తెలిపారు. డిస్టిక్ మినరల్ ఫండ్ నుంచి 455 పనులు 183 కోట్లుతో మంజూరు చేయడమే కాకుండా పూర్తిచేయడం కూడా జరిగిందన్నారు. ఇదే కాకుండా సిఎస్ఆర్ నిధుల నుంచి 33 కోట్లు అభివృద్ధికి ఉపయోగించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సింగరేణి వచ్చే ఆదాయాన్ని సింగరేణి ఇండస్ట్రీ ఉన్న ప్రాంతం లోని ప్రజల అభివృద్ధికి ఉపయోగించడం జరగాలని తెలిపిందన్నారు. ఈ ఇండస్ట్రీ వల్ల నివాసులకు కొంత ఇబ్బందుల ఎదురవుతున్నాయని స్థానిక శాసన సభ్యులు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. దీనిపైన త్రీ మ్యాన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకూడదన్న ఉద్దేశంతో సింగరేణి సంస్థ సత్తుపల్లి ప్రాంతం నుంచి కొత్తగూడెం ప్రాంతం వరకు నూతనంగా రైలు మార్గం ఏర్పాటు చేసి బొగ్గు రవాణాకు ప్రత్యేకంగా ఒక రైలును ఏర్పాటు చేసిందన్నారు. ఈ రైలు మార్గం వలన భవిష్యత్తులో సత్తుపల్లి టు కొత్తగూడెం ప్యాసింజర్ రైలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. గతంలోని కొత్తగూడెం (భద్రాచలం) రైలు మార్గం కూడా అలాగే ప్రజలకు అందుబాటులోకి వచ్చింది అన్నారు. సింగరేణి ఇండస్ట్రీ వలన ఉపాధి అవకాశాలు పెంపొందాయి అన్నారు. కొత్తగూ డెంలోని కేటీపీఎస్, ఐటిసి, నవభారత్, బిటిపిఎస్ ఇండస్ట్రీలు రావడా నికి సింగరేణి ప్రధాన కారణమన్నారు. విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు ప్రధాన కారణం అని, ఆ బొగ్గు మన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లభ్యం అవ్వడం మనందరి అదృష్టమన్నారు. దీనివలన విద్యుత్ ఉత్పత్తికి ఎటువంటి డోకా లేదన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరాకు మన ప్రాంతంలో లభించే బొగ్గే ప్రధాన కారణమన్నారు. సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్తు కలిగిన సింగరేణి సంస్థను కాపాడుకోవడంలో మనమందరం భాగస్వామ్యం కావాల న్నారు. సింగరేణి మన ప్రాంతంలో ఉండబట్టే మన ప్రాంత అభివృద్ధికై రిజర్వేషన్లు సిఎస్ఆర్, ఎమ్డిఎఫ్ ఫండ్స్ వస్తున్నాయన్నారు. సత్తుపల్లి అభివృద్ధికి 100 కోట్ల నిధులను సింగరేణి అందించడం మామూలు విషయం కాదన్నారు. సింగరేణి ఇండస్ట్రీ వలన పర్యావరణానికి హాని, బ్లాస్టింగ్, ప్రజలకు ఇబ్బందులు వంటి అంశాలు ఉన్నా కూడా మన ప్రాంత అభివృద్ధి కోసం సత్తుపల్లి ప్రజానికం అనుకూల దృక్పథంతో ఉందన్నారు. గత నాలుగు నెలల కాలంలో సింగరేణి నుంచి 250 కోట్లు నిధులు సత్తుపల్లి అభివృద్ధికి కేటాయించడం జరిగిందన్నారు. 1200 మెగావాట్ల ధర్మల్ పవర్ స్టేషన్ మన ప్రాంత అభివృద్ధి కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అతి త్వరలో 1600 మెగావాట్ల ధర్మల్ పవర్ స్టేషన్ కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సింగరేణి జిఎం కె.రమేష్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ తెలంగాణ అభివృద్ధిలో ప్రము ఖ పాత్ర పోషిస్తుందన్నారు. 9 సంవత్సరాల కాలంలో సింగరేణి పనితీరు మెరుగ్గా ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రోత్సహిస్తే ప్రజలకే మేలు జరుగుతుందన్నారు. సింగరేణి అభివృద్ధిలో భాగస్వామ్ అయిన ప్రతి ఒక్కరికి ఆయన ఈ సందర్భంగా దశాబ్ది వేడుకల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కె.మహేష్, కమీషనర్ సుజాత, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, సత్తుపల్లి ఏ.సిపి బి.రామానుజం, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జ్యోతి, కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ, తహశీల్దారు శ్రీనివాసరావు, ఎం.పి.డి.ఓ శుభాసిని, ఎంపీపీలు హైమావతి, అలేఖ్య, జడ్పీటీసీలు కట్టా అజయ్ కుమార్, మోహనరావు , సింగరేణి సంస్థ యూనియన్ ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య...ఆధునిక సాగుబాట

- సేంద్రీయ పద్ధతిలో డ్రాగన్ ఫ్రూట్ సేద్యం
- అత్యాధునిక పద్ధతిలో సేంద్రీయ వ్యవసాయం చేస్తున్న ప్రొఫెసర్ డా. పారుపల్లి శ్రీనివాస్



డ్రాగన్ఫ్రూట్ సాగు



డ్రాగన్ఫ్రూట్ సేద్యం చేస్తున్న శ్రీశ్రీ

హుజూర్నగర్,జూన్ 5, మనం న్యూస్ : వృత్తి ఇంగ్లీష్ ప్రొఫెసర్... విద్యారంగంలో పాఠశాల, కళాశాల స్వదేశి, విదేశి యూనివ ర్సిటి విద్యార్థులకు విద్య నేర్పి ఎంతోమంది విద్యార్థులను గొప్ప మేధావులుగా తీర్చిదిద్దిన ఆంగ్ల ప్రొఫెసర్ డా. పారుపల్లి శ్రీనివాస్ రావు(శ్రీశ్రీ)విశ్రాంత సమయం లో ఆధునిక సాగుబాట పట్టి సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేస్తూ సర్వరోగ నివారిణిగా ప్రసిద్ధి చెందిన డ్రాగన్ ఫ్రూట్ సాగును తన వ్యవసాయ క్షేత్రంలో సేద్యం చేస్తున్నారు. మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన డా. పారుపల్లి శ్రీనివాస్రావు(శ్రీశ్రీ) వ్యవసాయ కుటుంబానికి చెందిన వాడే ఒకటి నుండి ఇంటర్ వరకు ప్రభుత్వ పాఠశాల హుజూర్నగర్లో, డిగ్రీ బిఎస్సీ కోదాడ కేఆర్ఆర్ కళాశాలలో, ఎంఏ ఇంగ్లీష్ ఉస్మానియా యూనివర్సిటీ, సీఫెల్ ఇఫ్లూ యూనివర్సిటిలో చదువుకుని ఆంగ్ల ప్రొఫెసర్గా దేశియ, విదేశీయ యూనివర్సిటీలో ఆంగ్ల ప్రొపెసర్గా పనిచేశారు. ఒకవైపు వృత్తి చేస్తునే తన స్వగ్రామంలో శ్రీనివాస్రావుకు చెందిన వ్యవసాయ క్షేత్రం 10ఎకరాల్లో 2010లోనే మామిడి సాగు చేశారు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో ఆధునిక పద్దతుల్లో సేంద్రీయ వ్యవసాయం సాగుకు ప్రభుత్వ ప్రోత్సా వాం, పంటల మార్పిడిని ప్రోత్సహిస్తున్న దృష్ట్యా డ్రాగన్ఫ్రూట్ సేద్యాన్ని చేయాలన్న ఆలోఛన వచ్చిన శ్రీనివాస్రావు తనకున్న 4ఎకరాల క్షేత్రంలో ఆధునిక పద్దతుల్లో డ్రాగన్ఫ్రూట్స్ సాగును చేపట్టారు. ఎకరాకు రూ. 10లక్షల ఆదాయం ఇస్తూ సిరుల పంటగా, సర్వరోగ నివారిణిగా ప్రసిద్ది చెందిన డ్రాగన్ ఫ్రూట్ సాగు పద్దతులు, అవసరమైన వనరులు, దిగుబడి, మార్కెటింగ్ తదితర అంశాలపై పూర్తి అవగాహణ కలిగి కేరళ, పశ్చిమబేంగాల్, గుజరాత్ రాష్ట్రాల్లో సుమారు 150డ్రాగన్ ఫ్రూట్ క్షేత్రాలను పరిశీలించి నాణ్యమైన అధికదిగుబడిని ఇచ్చే డ్రాగన్ఫ్రూట్ రకాలను ఎంచుకుని తైవాన్పింక్, సియాన్రెడ్, మొరాకెల్రెడ్, అమెరికన్బ్యూటీ, అసిస్వైట్, రాయల్రెడ్, ఇజ్రాయిల్ఎల్లో రకాలకు చెందిన డ్రాగన్ఫ్రూట్స్ను సాగు చేస్తున్నారు.

ఆధునిక పద్ధతిలో సాగు.... డ్రాగన్ ఫ్రూట్ మొక్కలను పూర్తిగా ఆర్గానిక విధానంలో నాటేందుకు పోల్స్ మధ్య అడుగు మందం బోదే పోసి వాటి మధ్యలో వర్మీకంపోస్ట్, పశువుల ఎరువు, గొర్రెలు, కోళ్ళపెంట ఎరువు వేయాలి, వీటితో పాటు ట్రైకోడెర్మా, సుడోమోవాస్, అజోస్పోరిల్లం, పాస్పరస్, సల్ఫర్బ్యాక్టీరియా కలిపి బోదెల్లో కప్పి ఆ తర్వాత వాటిపై సాప్ పిచికారీ చేయాలి. డ్రిప్ట్ పద్దతిలో నీరు అందిస్తూ వారానికి ఒకసారి మొక్కలకు జీవామృతం అందించాలి. మొక్కనాటి న 15రోజుల వరకు నిద్రావస్తలోనే ఉంటుంది. కాపు వచ్చేందుకు 8నెలలు సమయం పడుతుంది. చీమల నివారణకు పాల్డార్ పౌడర్, దోమల నివారణకు స్టికీ బ్యాగ్స్ వాడాలని తెలిపారు.

దిగుబడి మార్కెటింగ్..... సర్వరోగ నివారిణిగా ప్రసిద్ధి చెందిన డ్రాగన్ఫ్రూట్ సాగులో మంచి మెళకువలు పాటిస్తే ఎకరాకు 10టన్నుల దిగుబడి వస్తుందని, వీటిని స్థానిక వ్యాపారులతో పాటు హైదరాబాద్, ముంబై, పశ్చిమబేంగాల్ మార్కెట్ చేస్తే అధిక లాభాలు పొందవచ్చు అన్నారు.

**అంతర పంటల సాగుకు అనుకూలం....** డ్రాగన్ఫ్రూట్ సాగు చేస్తున్న స్థలంలో అంతరపంటలు వేసుకొవచ్చు అని సాగు రైతు డా. పారుపల్లి శ్రీనివాస్రావు తెలిపారు. డ్రాగన్ఫ్రూట్ సాగు అంతర పంటలుగా టమాట, వేరుశెనగ, పుచ్చ, దోస, ఆకూరలకు సాగు చేసుకోవచ్చు అన్నారు. డ్రాగన్ఫ్రూట్ సాగు చేయాలనుకున్న రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చేందుకు తానెప్పుడు సిద్ధమని 9618300450 నెంబర్కు ఫోన్ చేయవచ్చు అని శ్రీనివాస్రావు తెలిపారు.

**డ్రాగన్ఫ్రూట్ ఉపయోగాలు....**

డ్రాగన్ఫ్రూట్ ఇటీవల కాలంలో బాగా ప్రసిద్ధి చెందింది. ఈ ఫ్రూట్లో ప్రసిద్ధి చెందిన పోషక విలువలు శరీరానికి శక్తినిచ్చే ఫైబర్, ప్రోటియిన్స్, మెగ్నిషియం, కాల్షియం, ఐరన్, పాస్పరస్ వంటి మినరల్స్ మెండుగా ఉంటాయి. విటమిన్ సీ, బీ1, బీ2,బీ3 విటమిన్లు యాంటిఆక్సిడెంట్ లక్షణాలు రక్తంలో చెక్కరస్థాయిని నియంత్రించే గుణం, క్యాన్సర్, గుండె జబ్బులు ఉన్నవారికి ఈ డ్రాగన్ఫ్రూట్ కొంత ఉపశమనం కలిగిస్తున్న నమ్మకం అందు వలన డ్రాగన్ ఫ్రూట్ సర్వరోగ నివారిణిగా ప్రసిద్ధి చెందింది.

## ఉపాధిహామీ బలహీనపడితే ఆకలిచావులు తప్పవు

సూర్యాపేట టౌన్ జూన్ 05 మనం న్యూస్ః ఉపాధిహామీ చట్టం బలహీనపడితే వ్యవసాయ కార్మికుల ఆకలి చావులు తప్పవని, చట్టాన్ని బిజెపి నిర్వీర్యం చేస్తుందని తెలంగాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ముందు ఉపాధిహామీ చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... వ్యవసాయ రంగంలో యంత్రాలు రావడంతో వ్యవసాయ కార్మికులకు పని దొరకటం లేదని, ఉపాధిహామీ పని పై ఆధారపడి జీవిస్తున్నారని, అలాం టి వారి జీవితాలను నాశనం చేస్తు ఉపాధిని రద్దు చేస్తే వారు జీవించేమార్గంలేదన్నారు. జిల్లాలో రూ. 11 కోట్లకుపైగా కూలీల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని,వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటివల తీసుకొచ్చిన మొబైల్ మానిటరింగ్ సిస్టం వల్ల ఉపాధి కూలీలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎవో శ్రీదేవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బికేఎంయు ఎఐఎడబ్ల్యుయు, డిబిఎస్యు నాయకులు ములకలపల్లి రాములు, మట్టిపెల్లి సైదులు, రెమిడాల రాజు, ధూళిపాళ్ల ధనుంజయ్నాయుడు, దాసరి శ్రీనివాస్, పులుసు సత్యం, జానయ్య, వెంకటేశ్వర్లు, కూమార్, బాబు, వెంకన్న, పుట్టల దుర్గ పాల్గోన్నారు.



## పుట్టిన ఊరు రుణం తీర్చుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

నడిగుడెం జూన్ 05 మనం న్యూస్ః పుట్టిన ఊరు రుణం తీర్చుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంఈఓ సలీం అన్నారు. సోమవారం మండల పరిధిలోని సిరిపురంగ్రామ ప్రాథమిక పాఠశాలకు చెందిన వాసికర్ల విహారి, నీలిమా ప్రసాద్ తాత వాసికర్ల సత్యనారాయణ జ్ఞాపకార్థం పాఠశాల ప్రాంగణంలో రూ. 2.50 లక్షల విలువైన క్రీడా సమాగ్రి, కంప్యూటర్ డెస్కటాప్, ప్రింటర్లను పాఠశాలకు అందించడం అభినందనీయమని ఎంఈఓ సలీం అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... చిన్న వయసులో విహారి తన పుట్టిన ఊరుకు తనవంతు సహాయం చేసి రుణం తీర్చుకోవాలని ఆలోచనతో క్రీడా సామాగ్రి ని అందజేయడం మంచి ఆలోచన అని కొనియాడారు. ప్రతి ఒక్కరు వారు పుట్టిన గ్రామానికి కన్న తల్లిదండ్రులకు, చదువు నేర్పిన గురువులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీవీణ, బిక్షపతి, హెచ్ఎం కన్నెకంటి సుజాత, ఉపాధ్యాయులు జ్యోతి, ఎస్ఎంసి చైర్మన్ రాంబాబు, శౌరీ, గోవర్ధన్ తదితరులు పాల్గోన్నారు.



క్రీడా వస్తువుల గదిని ప్రారంభిస్తున్న దృశ్యం

## తిరుమలగిరిలో బడిబాట

పెద్దఅడిశర్లపల్లి, జూన్ 05(మనం న్యూస్) : నల్గొండ జిల్లా పీ.ఏ.పల్లి మండలం తిరుమలగిరి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగిం ది. గ్రామంలో గడపగడప తిరుగుతూ బడిబాట కార్యక్రమం గురించి వివరిస్తూ విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పడం జరిగింది.గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశా లలో మీ పిల్లల్ని చేర్పించండి వాళ్లకి ఒత్తిడి లేని నాణ్యమైన చదువు అందిస్తామని 1వతరగతి నుండి 5వతరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో బోధన,నాణ్యమైన మధ్యాహ్న భోజనం ఉంటుందని పాఠశాల యజమాన్య కమిటీ ప్రధానో ఉపాధ్యాయురాలు నాగేంద్ర,మరియు ఉపాధ్యాయురాలు మల్లిక, అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి, గ్రామ సర్పంచ్ సీత అంజమ్మ శ్రీరాములు,ఎస్ఎంసి చైర్మన్ కొండల్,డైరెక్టర్ ఆంజనేయులు, గ్రామపెద్దలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## ప్లాస్టిక్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో చర్యలు భేష్




అవార్డును స్వీకరిస్తున్న కమీషనర్

సూర్యాపేట టౌన్ జూన్ 05 మనం న్యూస్ః ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సూర్యాపేట పురపాలక సంఘం అవలంభిస్తున్న ఘన, ప్లాస్టిక్ వ్యర్థాలను శాస్త్రీయ పద్దతిలో తీసుకుంటున్న చర్యలు ఎంతో బాగున్నాయని, స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జారీ చేసిన అవార్డును పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్యాదవ్, దేవాదాయ, న్యాయ, ఫారెస్ట్, ఎన్విరాన్మెంట్ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్రెడ్డిల చేతులమీదుగా మున్సిపల్ కమీషనర్ రామాంజుల రెడ్డి సోమవారం అందుకున్నారు.

## సమస్యలు సామరస్యంగా పరిష్కరించుకోవాలి : ఎస్పీ



సూర్యాపేట జూన్ 05 మనం ప్రతినిధిః సమస్యలు ఏమైనా ఉంటే వాటిని సామరస్యంగా పరిష్కరిం చుకోవాలని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. సోమవా రం పోలీస్ గ్రీవెన్స్ డే ను జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా గ్రీవెన్స్ డేలోప్రజల నుండి మొత్తం పిర్యాధులు 8 అందినట్లు తెలిపారు. పిర్యాధు దారులతో ఎస్పీ మాట్లాడి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పిర్యాధు దారుల సమ స్యలపై వేగంగా స్పందించాలని, వారికి భరోసా కల్పించాలన్నారు.

## శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయం ప్రతిష్ట



హాలియా, జూన్ 5(మనం న్యూస్) : మండలంలోని హజారిగూడెం శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయం ప్రతిష్ట మహోత్సవానికి హాజరైన సుమారు 8వేల మంది భక్తులకు హాలియా టైమ్ స్కూల్ వారు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం పాఠశాల డైరెక్టర్స్ మంద నరేందర్ రెడ్డి, కోటిరెడ్డి, నర్సిరెడ్డి, గార్లకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత

- తెలంగాణలో కోతలు లేని విద్యుత్ సరఫరా
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

హుజూర్నగర్,జూన్ 5,మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రైతులకు 24గంటలు ఉచిత విద్యుత్ అందిస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్లో సోమవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యుత్ ప్రగతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి హజరైయారు. విద్యుత్ శాఖ డీఈ వెంకట కృష్ణయ్య తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి వినియోగం, హుజూర్ నగర్ నియోజకవర్గంలో విద్యుత్ శాఖ ప్రగతి అంశాలపై సమగ్ర నివేదిక, విడియో ప్రదర్శన ద్వారా వివరించారు. అనంతరం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వాల హయం లో గృహ, వ్యవసాయ,పారిశ్రామిక అవసరాలకు విద్యుత్ సరఫరా సరిపడ ఉండేది కాదని విద్యుత్ కోతలతో రైతులు, పారిశ్రామిక వేతలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలంగాణ రాష్ట్రం వచ్చాక ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో 2018 జనవరి 1 నుండి వ్యవసాయానికి 24గంటల ఉచిత విద్యుత్ సరఫరా అందించడమే కాకుండా, థర్మల్, సోలార్ పవర్ప్లాంట్ ద్వారా విద్యుత్ ఉత్పాధన, ఛత్తీస్గడ్ నుండి విద్యుత్ కొనుగోలు చేసి పారిశ్రామిక, గృహ అవసరాలకు కోతలు లేని విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. రజక, నాయిబ్రహ్మణులకు నెలకు 250యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ అని విద్యుత్ సరఫరాతో వ్యవసాయ పరంగా, పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి సాధించామని ఎంతోమందికి ఉపాధి అవకాశాలు దొరికాయని రాష్ట్రం అభివృద్ధి పదంలో ముందుకు సాగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలే మళ్ళీ బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని కాంగ్రెస్,బీజేపీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి యాదయ్య, డీఈ వెంకటకృష్ణయ్య, ఏడీఈ సక్రునాయక్, ఎంపీపీలు గూడెపు శ్రీనివాస్, పార్వతికొండనాయక్, పెండెం సుజాత శ్రీనివాస్, జెడ్పీటీసీలు కొప్పుల సైదిరెడ్డి, బానోత్ జగన్నాయక్, సర్పంచ్లు, ఎంపీటీసీలు, విద్యుత్ ఏఈలు, సిబ్బంది, రైతులు, పరిశ్రమ యాజమానులు, వినియోగ దారులు పాల్గొన్నారు.

## వెలిశాలలో బడిబాట

తిరుమలగిరి, జూన్ 5, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రో. జయశంకర్ బడిబాట కార్యక్ర మంలో భాగంగా సోమవారం వెలిశాల గ్రామంలో ఇంటింటికి వెళ్లి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చల్లగుండ్ల సోమయ్య మాట్లాడుతూ... సర్కార్ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. విశాలమైన తరగతుల గదులు, చక్కటి త్రాగునీరు, మద్యాహ్న భోజనం, ప్రతి విద్యార్థికి రెండు జతల ఏకరూప దుస్తులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు స్కాలర్షిప్లను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంతుళ్లు ఎల్లమ్మ, అనిత కూమారి, ఎస్ఎంసి వైస్ చైర్మన్ ఏపూరి ధనమ్మ, కర్ణాకర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గోన్నారు.



బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయుడు

## తెలంగాణలో నో పవర్ హాలిడేస్

- తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి





హాలియా, జూన్ 5(మనం న్యూస్) : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం హాలియా పట్టణంలోని లక్ష్మి నర సింహ ఫంక్షన్ హాల్ లో నాగార్జున సాగర్ నియోజకవర్గ విద్యుత్ విజ యోత్సవాల వేడుకలకు ముఖ్య అతిధిగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రం గొప్పగా అభివృద్ధి చెందిందన్నారు. రైతులకు ఉచితంగా 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్న రాష్ట్రం ఒక్క తెలంగాణ రాష్ట్రం మాత్రమేనన్నారు. గతంలో కరెంట్ కష్టాలు ఎన్నో చూసాం. ఉమ్మడి రాష్టంలో అసెంబ్లీ సమావేశాలు జరిగితే ఎండిన వరి పంట,మొక్క జోన్న, మిర్చి ,మొక్కలతో ప్రతిపక్షాల నేతలు నిరసనలు చేసే వారు.. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ప్రతిపక్షాలకు పని లేదన్నారు. గతంలో పవర్ హాలిడేస్ కారణంగా చాలా పరిశ్రమలు మూతపడ్డాయి..కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత నో పవర్ హాలిడేస్ అన్నారు.

**ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన దక్షతతో రాష్ట్రం విద్యుత్ కాంతులతో వెలుగుతోందన్నారు.**

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజయేం దర్ రెడ్డి జడ్పిటిసి అబ్బిడి కృష్ణారెడ్డి, ఎంపీపీ బొల్లం జయమ్మ, మున్సిపల్ చైర్మన్ వెంపటి పార్వత మ్మ శంకరయ్య, మార్కెట్ చైర్మన్లు మర్ల చంద్రారెడ్డి, జవాజి వెంక టేశ్వర్లు, పిఎసిఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ పీడీ రాజుకుమార్, మండల పార్టీ అధ్యక్షులు బహు నుతల నరందర్, తాటి సత్యపాల్, పిడిగం నాగయ్య,పట్టణ అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పోలే డేవిడ్,నాయకులు దూళిపాలా రామచంద్రయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి, మెండే సైదులు, ఎంపీటీసీలు, మార్కెట్ వైస్ చైర్మన్ లు,మార్కెట్ డైరెక్టర్ లు,సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ నెంబర్లు,టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, తాసిల్దారులు, ఎంపిడిఓలు, విద్యుత్ శాఖ అధికారులు,పాల్గొన్నారు.

## గీతకార్మికుల సంఘం నూతన కమీటి ఎన్నిక



తిరుమలగిరి జూన్ 05 మనం న్యూస్ః మండల పరిధిలోని తొండ గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా కునురు నాగమల్లు, ఉపాధ్యక్షుడుగా కొండ సోమనర్సయ్య, కార్యదర్శి లోడే వెంకన్న, డైరెక్టర్లుగా నిమ్మల యాద య్య, చిత్తలూరి పెద్దయాదగిరి, ఖమ్మంపాటి రవి, రెడ్డిమల్ల యాకన్న, చిత్తలూరి నర్సయ్య, ఎరు కల సత్తెమ్మ, ఏకగ్రీవ ంగా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.... తమ ఎన్నికకు సహ కరించిన గీతకార్మికులందరికి కృతజ్ఞతలు తెలిపారు. అనం తరం ఎన్నికైన సభ్యులకు నియా మక పత్రాలు అందజేశారు.

# తెలంగాణ సాధించిన విజయాల్లో ప్రధానపాత్ర విద్యుత్ శాఖదే

- నాణ్యమైన విద్యుత్‌ను అందించడంలో తెలంగాణ అగ్రభాగాన నిలిచింది
- బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్ బ్యూరో, జూన్ 5 (మనం న్యూస్)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అద్భుతమైన పథకాలను ప్రవేశపట్టి విజయాలను సాధించ డంలో విద్యుత్ శాఖదే ప్రధానపాత్ర అని రాష్ట్ర బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా మూడవ రోజు నిర్వహించిన తెలంగాణ విద్యుత్ విజయోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని శుభం గార్డెన్స్ లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నతనంలో కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడో పోతుందో తెలియక, రోజులో కొద్ది సమయం మాత్రమే ఉండే కరెంటును చూశామన్నారు. ప్రపంచంలోని అమెరికా లాంటి దేశాలు కరెంటు కోతలు లేకుండా ఉంటాయంటే విని అభూత కల్పనలుగా కొట్టి పారేశామని, భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిననాటి నుండి సరైన ఆదరణ లేక అన్ని రంగాల్లోను తెలంగాణ వెనకబడిపోయిందని, గ్రామీణ ప్రాంతాలలో కరెంటు సరిగా రాకపోవ డంతో వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులు ముంబాయి, భీవండి, దుబాయ్ వంటి ప్రాంతాలకు వలసలు వెళ్లిపోయె పరిస్థితులు ఉండేవన్నారు. పక్కనే గలగల పారే గోదావరి నీళ్లు, సింగరేణి బొగ్గు నిక్షేపాలు సమద్ధిగా ఉన్నప్పటికీ వాటిని ఇక్కడ వినియోగించకుండా తెలంగాణను గుడ్డి దీపం చేశారన్నారు. నీళ్లుంటే కరెంటు ఉండని, కరెంటుంటే నీళ్లుండని పరిస్థితులు, లోఓల్టేజి సమస్యతో ఎండిపోయిన నారు, పేలిపోయిన ట్రాన్స్ ఫార్మర్లు, కాలిపోయిన మోటార్లతో రైతులు అరిగోస పడి పండించిన పంటను మొత్తం పశువులకు గ్రాసంగా ఇచ్చే దుర్భర పరిస్థితులను చూశామన్నారు. తెలంగాణలో సరైన నీరు, కరెంటు ను సక్రమంగా వినియోగించబడాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ గలగలా పారే గోదారి నీరు తరలి పోకుండా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో మండుటెండల్లో మత్తడులను దూకే చెరువులను సాదించుకున్నామని తెలిపారు. పవర్ ప్లాంట్ల నిర్మాణాలను చేపట్టడంతో రాష్ట్ర అవతరణకు పూర్వం 14 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే పండించుకోగలిగితె, తరువాత భూమికే బరువ య్యేంత పంటను పండించుకోగలిగామంటే కారణం విద్యుత్ శాఖ అని అన్నారు. 2014 కంటెముందు కరీంనగర్ జిల్లాలో తలసరి విద్యుత్ వినియోగం 1550 యూనిట్లు మాత్రమే ఉంటే, రాష్ట్ర ఆవిర్భావం అనం తరం నేడు 2729 యూనిట్ల తలసరి విద్యుత్ ను వినియో గిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు ఒక్కొరైతుపై నెలకు 15 నుండి 20 వేల వరకు ప్రభుత్వమే ఖర్చుచేస్తుందని, 8 రూపాయలకు కరెంటును కొనుగోలు చేసి ఉచితంగా అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు. దాదాపు 50వేల కోట్లు రైతులపై ఖర్చుచేయడం జరుగుతుందని, రైతుబందు, రైతుభీమా, ఉచిత కరెంటు వంటి పథకాలను తెలంగాణలో అమలు చేసుకోవడంతో రైతు ఆత్మహత్యలు తగ్గిపోయాయన్నారు. క్వాలిటి ఆఫ్ కరెంట్ ను ఇవ్వడంతో తెలంగాణ దేశంలో అగ్రగామిగా నిలిచిందని, తెలంగాణలో ఎక్కడా రోడ్డుకు మధ్యలో, అడ్డంగా ఉన్న కరెంటు స్తంభాలు, లూస్ వైర్లు, లో ఓల్టెజి సమస్య కనబడడం లేదని తెలిపారు. తెలంగాణ అన్ని రంగాల్లో నిర్విరామంగా ముందుకు సాగుతోందంటే అందులో ప్రధాన పాత్ర విద్యుత్ శాఖకే దక్కుతుందని, అందుకు నిదర్శనమే కరీంనగర్ జిల్లాలో నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జి పనులని గంగుల తెలిపారు. బ్రిడ్జి వద్ద 15రోజుల్లో డైనమిక్ లైటింగ్, లేజర్ లైట్ షో ఇతర నిర్మాణ పనులకు సరిపడా విద్యుత్ అందించేలా ఏర్పాటు చేశారని కొనియా డారు. సర్వమతాలు కలసి దశాబ్ది వేడుకలను అద్భుతంగా నిర్వహిం చుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్రం ఏర్పడక ముందు అంతులేని కోతలు పవర్ హాలిడేలు ఉండేవని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత దేశంలో కరెంటు కోతలు లేని ఏకైక రాష్ట్రంగా తెలం గాణ నిలిచిందన్నారు. విధి నిర్వహణలో వెలుగులు నింపి అసువులు బాసిన ఎంతోమంది లైన్ మెన్, విద్యుత్ ఉద్యోగులకు మంత్రి ఈ సందర్భంగా సంతాపం తెలిపారు. కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ తెలంగాణ అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందంటే నిదర్శనం విద్యుత్ శాఖవల్లనేనని, రాష్ట్రంలో ఏ సంఘటన జరిగిన 24 గంటల పాటు అప్రమత్తమైన సేవలందించే శాఖల్లో విద్యుత్ శాఖ ముందు వరుసలో నిలుస్తోందన్నారు. వ్యవసాయ పనులకు సబ్సిడిలను ఇస్తూ, సరిపడా విద్యుత్ అందిస్తు తెలంగాణ విద్యుత్ శాఖ దేశంలో తెలంగాణను అగ్రభాగాన నిలిపిందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ వై.సునీల్ రావు, విద్యుత్ శాఖ ఎస్ఈ గంగాధర్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, జిల్లా గ్రందాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ఎంపిపి టి.లక్ష్మయ్య, ఆర్డిఓ ఆనంద్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, యంపిటిసి సభ్యులు, కార్పొరేటర్లు, విద్యుత్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దేవాలయ స్థల దాతలకు ఘన సన్మానం



శంకరపట్నం,జూన్ 5 (మనం న్యూస్) : కేశవపట్నం శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయ స్థల దాతలను ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఘనంగా సన్మానించారు. కేశవపట్నంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీవేణుగోపాల స్వామి ఆలయ పునర్నిర్మాణానికి సంకల్పం చేసి, స్థల విస్తరణకు సహకారం కోరగా పలవురు దాతలు స్థలం విరాళంగా ఇచ్చుటకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా తనుకు శ్రీనివాస్, తనుకు లక్ష్మీనారాయణ, తనుకు దశరధరాములు, అల్లెంకి తిరుపతయ్య, పాలడుగుల జగదీశ్వరయ్య, తనుకు ప్రకాశ్, తనుకు స్వప్న అందరూ కలిసి 11/2 (పదకొండున్నర) గుంటల స్థలాన్ని ఆలయానికి దారాదత్తం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గూడూరి శ్రీనివాస్ రావు, గిర్దావర్ అరుణ, వీఆర్ఏ ఇలియాస్ ఎంజాయిమెంట్ సర్వే నిర్వహించి, దాతల స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. అనంతరం తహసీల్దార్ ఆలయం పేరున ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు దాతలకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కాగా మరికొంత మంది దాతలు సైతం స్థలం ఇవ్వడానికి ముందుకు వచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు గుర్రం రామస్వామి, అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోపు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు జుమువాల రాజమల్లు, కత్తెరమల్ల కిష్టస్వామి, –భూపతి నాగభూషణం, పాలడు గుల సోమేశ్వర్, కార్యవర్గ సభ్యులు బొంగోని శ్రీనివాస్, తనుకు శ్రీనివాస్, బొంగోని మధూకర్, రాయి చంద్రగుప్త, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వవిప్ కౌశిక్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి



వీణవంక, జూన్ 5(మనం న్యూస్) : శాసనమండలిసభ్యులు, ప్రభు త్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి రైతులపై చేసిన అనుచిత వాఖ్యలకు వెంట నే క్షమాపణ చెప్పాలని మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎండి.సాహెబ్‌హుస్సేన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా ఆబాది జమ్మికుంటలో జరిగిన రైతు దినోత్సవ వేడుక సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ లను నెరవేర్చిందని అబద్ధపు ప్రసంగం చేస్తుంటే రైతులు నిలదీ యడం జరిగిందన్నారు. 9సంవత్సరాల క్రితం మీ ప్రభుత్వం అధి కారంలోకి రావడానికి ఇచ్చిన హామీ లక్ష రూపాయల రుణమాఫీ ఏమైందని రైతు బుర్ర కుమార్ ప్రశ్నించగా అతనిని సిగ్గు శరం లేదా అని దూషించడం తగదని అన్నారు. నెల రోజుల క్రితం అకాలవర్షాలతో వరి,మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులకు ఒక్కో ఎకారానికి 10వేల రూపాయలు ఇస్తామని ముఖ్యమంత్రి కెసీఆర్ హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఏ రైతుకు కూడా నష్టపరిహారం ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. వరిపంట పండించి రైతుల ధాన్యం కల్లాలోనే ఉండి కొనడానికి రైస్‌మిల్లర్ 40 కిలోల బస్తాకు 4కిలోల వడ్లను కట్ చేసుకుంటున్నారని రైతులు ఆందోళన చెందు తుంటే జిల్లా మంత్రి గంగుల కమలాకర్ తడిసిన ధాన్యం ఎటువంటి కటింగ్ లేకుండా కొంటామని అలా కటింగ్ చేసిన ఏదైనా రైస్ మిల్లు ఉంటే వెంటనే మూసివేస్తామని చెప్పిన మాటలు ఏమ య్యా యని ప్రశ్నించారు. ప్రభుత్వం అబద్ధాలు చెప్తూ రైతులను మోసం చేస్తుంద ని అడిగినందుకు కౌశిక్‌రెడ్డి నోటికి వచ్చినట్లు దుర్భాష లాడి రైతులను అవమానపరచడాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 24గంటలో కౌశిక్‌రెడ్డి రైతులకు క్షమాపణలు చెప్పకుంటే హుజురాబాద్ నియోజకవర్గంలో ఎక్కడ తిరుగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జున్నుతుల మధుకర్‌రెడ్డి, చింతల హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యశాఖ ఆధ్వర్యంలో 'ఫిష్ ఫుడ్ ఫెస్టివల్'

- జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్



సిరిసిల్ల టౌన్,జూన్ 5 (మనం న్యూస్) : జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు సిరిసిల్ల ఇంటిగ్రేటెడ్ రైతు బజార్ లో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించనున్నట్లు జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్ తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ ఫెస్టివల్ లో సిరిసిల్ల రైతు బజార్ లో మొత్తం 20 స్టాళ్లను ఏర్పాటు చేసి, నోరూరించే చేపల వంటకాలు, సంప్రదాయక రుచులు, సీ ఫుడ్, ఎండు చేపలు, రెడీ టూ ఈట్ చేపలును అందరికీ అందుబాటులో ఉంచనున్నారని తెలిపారు. ప్రజలకు చేపల వంటకాలపై అవగాహన పెంచడంతో పాటు ఆరోగ్యం కోసం ఏఏ చేపల ఆహారం తీసుకోవాలో ఆ విభాగానికి సంబంధించిన అధికారులు వివరిస్తారన్నారు. చేపల ఉత్పత్తులు, వినియోగంపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కూడా అవగాహన కల్పించనున్నారని తెలిపారు.

### ప్రచార కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు సిరిసిల్ల ఇంటిగ్రేటెడ్ రైతు బజార్ లో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ ప్రజావాణి కార్యక్రమంలో ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ కు సంబంధించి ప్రచార కరపత్రాలనుసోమవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలోజిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్, ఆర్డీఓ టి శ్రీనివాసరావు, జిల్లా మత్స్య శాఖ శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మనపల్లిలో ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహ శోభాయాత్ర

- విగ్రహ ప్రతిష్టాపనకు భారీ ఏర్పాట్లు
- 8న అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, 9న బోనాలు



చిగురుమామిడి, జూన్ 5 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహానికి సోమవారం ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మామిడి సంపత్ మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించ నున్నట్లు తెలిపారు. 6వ తేదీన ఆలయంలో హోమం, ప్రత్యేక పూజలు, 9న పెద్దమ్మ తల్లికి బోనాలు, 10వ తేదీన పెద్దమ్మ తల్లి జాతర ఉత్సవాలు వైభవంగా ముగుస్తాయని తెలిపారు. బొమ్మనపల్లి నుండి రాములపల్లికి వెళ్లే రహదారి పక్కన దాదాపు 10గుంటల స్థలంలో పెద్దమ్మ తల్లి ఆలయాన్ని దాదాపు 60లక్షల రూపాయలతో అన్ని హంగులతో నిర్మించినట్లు పేర్కొన్నారు. ముదిరాజ్ లందరూ ఐక్యతతో జాతరకు ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. ఆలయాన్ని అందంగా అలంకరించి భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చలువ పందిల్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మామిడి శ్రీనివాస్, వైస్ చైర్మన్ మామిడి మల్లయ్య, సెక్రటరీ మామిడి సంజీవ్, మామిడి చంద్రమౌళి, పెండేల ఎల్లయ్య, మామిడి రాజయ్య, మామిడి కుమార్, కుందేళ్ళ కుమార్, సొసైటీ మెంబర్, వైస్ ప్రెసిడెంట్ కీసర రాజ్ కుమార్, సెక్రటరీ ఎంబ్రి రాజు, పెండల గురువయ్య, మామిడి రాజయ్య, మామిడి వెంకటేష్, మామిడి రాజు, మామిడి అంకుష్, మామిడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోలేటి దామోదర్ జన్మదిన వేడుకలు

- ప్రభుత్వాసుపత్రిలో పండ్ల పంపిణీ

హుజురాబాద్ రూరల్, జూన్ 5 (మనం న్యూస్)ః పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్ జన్మదిన వేడుకలను హుజురాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు పుల్లూరి శ్రీకాంత్, బల్లు పున్నం చందర్, జిల్లా మాజీ అధ్యక్షుడు తాటిపల్లి రాజన్న, క్యాస ఉపేందర్, నర్సన్న , భూపతి లచ్చన్న, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## పాడి కౌశిక్ రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలి

- కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి



జమ్మికుంట, జూన్ 5 (మనం న్యూస్)ః దేశానికి వెన్నెముక అయిన రైతు సమస్యను పరిష్కరించాలని కోరితే, రైతు వేదిక సాక్షిగా నానా బూతులు తిట్టిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి వెంటనే రైతుకు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పత్తి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం జమ్మికుంట పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కృష్ణారెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రజాస్వామ్యం బతికుందా అనే అనుమానాలు తలెత్తుతున్నాయన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదని, అలాంటి రైతుకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని ఎన్నికల వాగ్దానాలు చేసిన బిఆర్ఎస్ నాయకులు రైతుల సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని విమర్శించారు. హామీలిచ్చిన మేరకు రుణమాఫీ ఎక్కడ, నష్టపరిహారం ఎక్కడా అని అడిగితే ఆ రైతును నానా బూతులు తిట్టడం ఎక్కడి న్యాయమని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి తన హోదాను మరిచి ఇటు అధికారులను అటు కార్యకర్తలను, నాయకులను చివరకు దేశానికి అన్నం పెట్టే రైతులను కూడా తను ఇష్టమొచ్చినట్టు మాట్లాడడం సిగ్గుచేటని మండిపడ్డారు. నియోజకవర్గంలోని పోలీస్ స్టేషన్లను అడ్డాగా మార్చుకొని ఇసుక దందా చేస్తున్న ఘనత ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డిదని ఆరోపించారు. ఒకప్పుడు మానేరు పరివాహక ప్రాంతం నుండి జమ్మికుంటకు ఒక ట్రాక్టర్ ఇసుక కావాలంటే 1600 నుండి రెండు వేల రూపాయల వరకు ఇసుకను ట్రాక్టర్ యజమానులు తీసుకువచ్చేవారని కానీ ఇప్పుడు కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి పోలీస్ స్టేషన్ నుండి తనకు ఇసుక ట్రాక్టర్ల నుండి మామూలు రావాలని హుకుంజారీ చేయడంతో మామూలు ఇచ్చుకోలేక ట్రాక్టర్ యజమానులు ఇసుక రవాణాను ఆపేసినట్లు ఆరోపించారు. నియోజకవర్గంలోని పోలీస్ స్టేషనులను అడ్డాగా చేసుకొని ఎమ్మెల్సీ దందా కొనసాగిస్తున్నారని అంతేకాకుండా నియోజకవర్గంలోని షాపుల వద్ద కూడా పార్టీ ఫండ్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నాడని ఇది సిగ్గుమాలిన చర్య అని అన్నారు, గవర్నర్ తిరస్కరించిన ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవిస్తే ఆ పదవిని అడ్డుపెట్టుకొని అక్రమాలు చేస్తున్న ఎమ్మెల్సీకి త్వరలోనే నియోజకవర్గ ప్రజలు సరైన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని రాబోయే ఎన్నికల్లో డిపాజిట్ కూడా రాకుండా ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డిని ఇక్కడి నుండి ఇక్కడ ప్రజలు పంపిస్తారన్నారు. ఇప్పటికైనా రైతు బుర్ర కుమార్ గౌడ్ కు ఎమ్మెల్సీ క్షమాపణ చెప్పాలని సామాన్య ప్రజలు ఇబ్బంది పడకుండా ఇసుక రవాణాను ఎలాంటి మామూళ్లు లేకుండా నడిచే విధంగా చర్యలు తీసుకొని సామాన్యులు ఇసుకను కొనుక్కునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. కొంతమంది నిజాయితీపరులైన ఆఫీసర్లు ఇలాంటి రాజకీయ నాయకుల చేతుల్లో పనిచేయలేక తలలు పట్టుకుంటున్నారని నిజాయితీగా పనిచేసే అధికారులకు బెదిరింపులు ఎక్కువయ్యాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గూడెపు సారంగపాణి, జమ్మికుంట పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల పండుగను విజయవంతం చేయాలి

- తహసిల్దార్ మాధవి

ఇల్లందకుంట, జూన్ 5 (మనం న్యూస్)ః తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 8వ తేదీన జరుగనున్న చెరువులపండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ మాధవి పిలుపునిచ్చారు. మండలస్థాయి అధికారులతో చెరువుల పండుగ కార్యక్రమ సన్నాహక సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ చెరువుల పండుగ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమాల్లో పాల్గొనే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ అధికారులు, ఎంపిఓ, ఎంఇఓ, ఎస్ఐ తదితర మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.




## బొడ్రాయి ప్రతిష్టాపనలో పాల్గొన్న ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డి



వీణవంక, జూన్ 5(మనంన్యూస్): మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన బొడ్రాయి (గ్రామదేవతలు) ప్రతిష్టాపన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, శాసనమండలి సభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వహణకు తన వంతు విరాళాన్ని కౌశిక్‌రెడ్డి కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు



హుజురాబాద్ రూరల్, జూన్ 5 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ పి.లక్ష్మీ నరసింహమూర్తి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, మానవాళి మనుగడ పర్యావరణ పరిరక్షణ పై ఆధారపడి ఉందని అన్నారు. వృక్ష శాస్త్ర విభాగాధిపతి సి.రాజకుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.హరి ప్రసాద్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసి కో–ఆర్డినేటర్ డాక్టర్ పి.దినకర్, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.మధు, ఉపన్యాసకులు ఎన్. ఉదయశ్రీ, రమేష్, స్వరూప, స్వప్న, బోధనేతర సిబ్బంది పాషా, రాజ్ కుమార్, రమేష్, శ్రీలత, స్పందన, శ్రీకాంత్,అకిన్ ,కళాశాల విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యుత్తు అందించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం

- **కలెక్టర్ శశాంక**

మహబూబాబాద్, జూన్ 5 (మనం ప్రతినిధి): వనరులను సద్వినియోగం చేసుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం విజయం సాధించిందని అందుకు ఉదాహరణ విద్యుత్ రంగమేనని, నాణ్యమైన విద్యుత్తు అందించడమే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అని జిల్లా కలెక్టర్ శశాంక స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్స్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యుత్ శాఖ మూడవరోజు చేపట్టిన విద్యుత్ దినోత్సవంను ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ 9 వసంతాలలో అన్ని రంగాలలో అద్వితీయమైన గణనీయమైన ప్రగతి సాధించిందన్నారు. నాణ్యమైన విద్యుత్తును 24 గంటలు అందించేలా అద్భుతమైన ప్రగతిలో కొనసాగుతున్నదన్నారు. అక్రమ విద్యుత్తు కూడా వినియోగించడం నేరమన్నారు. నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవమని ఈ పర్యావరణ దినోత్సవానికి విద్యుత్ రంగానికి అవినాభావ సంబంధం ఉందన్నారు. పార్లమెంటు సభ్యురాలు మాలోత్ కవిత మాట్లాడుతూ... విద్యుత్ రంగాన్ని అద్వితీయంగా తీర్చిదిద్దిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కే దక్కిందన్నారు. లో వోల్టేజితో మోటలు కాలిపోయావని మరమ్మత్తులు చేయించుకునే స్తోమత లేక పొలాలు ఎండిపోయేవని రైతన్నల బాధలు చూడలేకపోయే వాళ్ళమన్నారు. నేడు మోటర్లు బాగు చేసే వాళ్లే ఎక్కడా కనిపించట్లేదని రైతన్న కష్టాలను తొలగించి నాణ్యమైన విద్యుత్తును అందిస్తూ ఆ రీతిగా విద్యుత్ రంగం మెరుగుపడిందన్నారు. ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు మాట్లాడుతూ... విద్యుత్ రంగం సాధించిన ఘనత ఎంత చెప్పినా తక్కువేనన్నారు. వ్యవసాయం పచ్చగా ఉండాలంటే నాణ్యమైన



విద్యుత్తు ఉండాలని త్రాగునీటికి కూడా విద్యుత్ ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. నాడు విద్యుత్ కొరత తీవ్రంగా ఉండడం ఇబ్బందులు కు అలవాటు పడ్డామని నేడు ఒకరోజు విద్యుత్తు లేకపోయినా తట్టుకోలేని పరిస్థితికి ఎదిగిపోయామన్నారు. త్రాగునీరు కోసం అల్లాడి పోయేవారమని రోడ్లెక్కి ధర్నాలకు దిగేవాళ్ళమని మిషన్ భగీరథ పథకంతో మరిపెడ వద్ద ప్లాంట్ నిర్మించడంతో పాలేరు నీటిని శుద్ధి చేసిన త్రాగునీరుగా పొందుతున్నామన్నారు. విద్యుత్ రంగం మెరుగుపడడంతో పారిశ్రామిక రంగం మరింత ముందుకు పోతున్నదని తెలియజేశారు పెట్టుబడులు పెట్టేందుకు ఔత్సాహకులు ఉత్సాహం చూపుతున్నారని అన్నారు.మహబూబాబాద్ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ కుటుంబ అవసరాలలో నేడు విద్యుత్తు ప్రధాన భూమిక పోషిస్తున్నదని ఉదాహరణకు తన నియోజకవర్గంలో అత్యంత పేరు తెచ్చినది విద్యుత్తు రంగమైనదని అది సభ ముఖంగా తెలియజేస్తున్నాం అన్నారు విద్యుత్ సిబ్బంది అద్భుతమైన సేవలు అందిస్తున్నట్లు తెలియజేశారు విద్యుత్ రంగం ద్వారా తన నియోజకవర్గంలో పేరు ప్రతిష్టలు వచ్చాయన్నారు.220 కిలోవారడ్స్ సబ్ స్టేషన్ను 50 కోట్లతో పది ఎకరాల్లో నిర్మించుకున్నట్లు తెలియజేశారు నెల్లికుదురు గూడూరులలో కూడా విద్యుత్ మెరుగుపడిందన్నారు 91 కోట్ల విద్యుత్ బకాయిలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చి మాఫీ చేయడం జరిగిందన్నారు థర్డ్ ఫేస్ ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది అన్నారు విద్యుత్ ప్రమాదాలపై మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు అదేవిధంగా ఆక్రమ కనెక్షన్లపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు.మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలో 25 ట్రాన్స్ఫార్మర్స్ భద్రత కల్పిస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందన్నారు శాసనసభ్యుల చొరవతో 11 ఎంఎం పోల్స్ ఏర్పాటు చేసుకున్నామన్నారు.అంతకుముందు జిల్లా కేంద్రంలోని కోర్టు వద్ద అమరవీరుల స్థూపానికి విద్యుత్ శాఖ ఘనంగా నివాళులర్పించింది. విద్యుత్ శాఖ సిబ్బందితో కళాకారులతో గిరిజన మహిళలతో శాసనసభ్యులు శంకర్ నాయక్ నృత్యం చేసి అలరింపచేశారు. ర్యాలీకి ఉత్సాహాన్ని అందించారు అనంతరం ఏర్పాటు చేసిన ర్యాలీ బాలాజీ గార్డెన్ వరకు కొనసాగింది. విద్యుత్ శాఖ ప్రదర్శింపజేసిన ఎగ్జిబిషన్ వినియోగదారులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందిఈ కార్యక్రమంలో ఆర్డీవో కొమరయ్య ఎంపీపీ మాధవి మున్సిపల్ వైస్ చైర్మన్ ఫరీద్ విద్యుత్ శాఖ అధికారి నరేష్ డి ఈ సునీత దేవి కార్యక్రమం నోడల్ అధికారి సూర్యనారాయణ విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫౌండేషన్ నా బలం ప్రజలే నా బలగం

- **సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్**



కేసముద్రం, జూన్ 5 (మనం న్యూస్) : ఫౌండేషన్ నా బలం, ప్రజలే నా బలగమని సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పేర్కొన్నారు. కేసముద్రం మండల కేంద్రంలోని ఎర్రగడ్డ కాలనీకి చెందిన జెల్లంపల్లి అశోక్ పొట్టి శ్రీరాములు విగ్రహం సెంటర్లో ఇడ్లీ బండి పెట్టుకొని జీవనం సాగిస్తూ ఉండేవాడు. అకస్మాత్తుగా అనారోగ్యం కారణంగా మరణించిన విషయం తెలుసుకున్న సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అశోక్ కుటుంబాన్ని కలిసి పరామర్శించి క్వింటా బియ్యం అందజేసారు. అశోక్ కు భార్య లావణ్య, కుమారుడు ధనుంజయ్, కుమార్తె ఉదయ చంద్రిక ఉండగా పిల్లల చదువులకు ఎల్లవేళలా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. పరామర్శలో భాగంగా హాజరైన వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ జాటోత్ హరి నాయక్ 2000 రూ.లు ఆర్థిక సహాయం చేసి కుటుంబానికి భరోసాగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆగే మంజుల వెంకన్న,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దామరకొండ ప్రవీణ్ ,భారాస నాయకులు మోడెం రాజు, జెల్లంపల్లి శ్రీను, సుధాకర్, మణికంఠ,గుడెల్లి రాజు, వాంకుడోత్ రాజా, గాజుల రవి,సునీల్ పాల్గొన్నారు

## విద్యతోనే గ్రామీణాభివృద్ధి

- **బడిబాట మండల పరిశీలకులు మోత్కురి వెంకటేశ్వర్లు**




మరిపెడ జూన్ 5(మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖలో ప్రతిష్టాత్మకంగా చేపట్టుతున్న బడిబాట కార్యక్రమం సత్ఫలితాలనిస్తుందని, విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని, విద్యతోనే గ్రామీణాభివృద్ధి తద్వారా దేశాభి వృద్ధి సాధ్యమవుతుందని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ బడిబాట మండల పరిశీలకులు మోత్కురి వెంకటేశ్వర్లు అన్నా రు.సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలోని సీతారాంపురం పాఠశాల ఉపాధ్యాయులతో కలసి సమావేశం ఏర్పాటు చేయడంతో పాటు స్వయంగా బడిబాట కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన ఊరు – మనబడి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం విద్యార్థులకు సకాలంలో అందేలా చూడాల నారు. గ్రామ విద్య రిజిష్టర్ను పకడ్బందిగా నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇన్ ఛార్జ్ నందిగామ. జనార్దనాచారి , ఉపాధ్యాయులు నెహ్రు), సారయ్య, హరి, సృజన, సుధ,వీరన్న, ప్రభాకర్, బంగారి తదితరులుపాల్గొన్నారు .

## గుండెపుడిలో బడిబాట



మరిపెడ, జూన్ 05(మనం న్యూస్): ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం గుండెపూడి గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంచుతూ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానో పాధ్యాయులు కుడితి ఉపేందర్ రెడ్డి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయనే మాట్లాడుతూ పాఠశాలల ఎన్నో వసతులను ప్రభుత్వం కల్పిస్తోందని, బడీడు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో బోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచితంగా రెండు జతల స్కూల్ ఏకరూప దుస్తులు, సన్న బియ్యంతో కూడిన మధ్యాహ్న భోజన వసతి, వారానికి మూడు కోడి గుడ్లు, ఆకర్షణీయమైన తరగతి గదులు, ఆట స్థలము, సురక్షితమైన మంచినీటి వసతి, పరిశుభ్రమైన టాయిలెట్స్ వంటి సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనేపిల్లలందరినీ చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నామా, ఉపాధ్యాయులు దోమల లింగయ్య, రాజు, శ్రీను, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఆశలపై అదనపు పని భారాన్ని తగ్గించాలి

- **వైద్య అధికారుల తీరు నిరసిస్తూ ఎండలో ఆందోళన**

గార్ల జూన్ 5 (మనం న్యూస్): ఆశలపై పారితోషికం లేని అదనపు పనుల భారాన్ని తగ్గించాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆశ వర్కర్ల కు పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వాలని, ఆశా వర్కర్లపై అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త అందోళన పిలుపు లో భాగంగా ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్వర్యంలో సోమవారం మండలంలోని ముల్కనూరు పిహెచ్ సి హాస్పిటల్ ఎదుట అందోళన నిర్వహించారు. వినతిపత్రం అందించాలని సంబంధిత వైద్య అధికారులకు తెలియ పర్చగా వైద్య అధికారులు అనుమతి లేదంటూ,ఆశాలు అందోళన కు వెళ్తే గైర్హాజరు అయినట్లు అటెండెన్స్ వేస్తామని అనడంతో వైద్య అధికారులు తీరును నిరసిస్తూ ఎండలో గంట పాటు గ్రామస్థులతో అందోళన చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో ఇచ్చిన విధంగా నెల నెలకు పారితోషికం చెల్లించాలని,కేంద్ర ప్రభుత్వం అందించిన కరోన రిస్క్ అలవెన్స్ 16 నెలల పాటు పెండింగ్లో ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.టిబి ,లెప్రసీ, కంటి వెలుగు తదితర పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్స్ల సమస్యలై వినతిపత్రం అందజేసే విషయంలో వైద్య అధికారుల నిర్లక్ష్య వైఖరి పట్ల సంఘం నాయకులు, ఆశాలు,



గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తూ ఎర్రటి ఎండలో అందోళన చేయడం గమనార్హం.అనంతరం వైద్య అధికారిణి షాజియా,సి హెచ్ వో సక్కుబాయి లకు డిమాండ్ లతో కూడిన వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో అశ వర్కర్స్ యూనియన్ నాయకులు పి రమాదేవి, యం. రమణ, పి.ఉమాదేవి, సుజాత, దేవి, పుష్ప, ఆశా కుమారి, కౌసల్య, నాగరత్నం, అరుణ, హైమా, శాంత, నీలా, సిపిఎం, సిపిఐ నాయకులు ఆర్.శ్రీను, జె.సత్యం, పి.ఉపేందర్, వీరన్న, నాగరాజు, వేణు, భద్రు,కృష్ణ మూర్తి, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## 11న సిపిఐ ప్రజా గర్జన సభను జయప్రదం చేయండి



గార్ల, జూన్ 05(మనం న్యూస్): జూనై 11న కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో లక్షలాది మందితో జరిగే ప్రజా గర్జన సభకు గార్ల మండలం నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారంనాడు స్థానిక సిపిఐ పార్టీ కార్యా లయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కట్టెబోయిన శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ భుజం భుజం కలిపి కదంతొ క్కుతూ కదులుదలి కొత్తగూడెం ప్రజా గర్జన లో బయ్యారం ఉక్కు నినాదం అయి మోగుదామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టే విధంగా జూనై 11న కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో లక్షలాది మందితో జరిగే ప్రజా గర్జన సభకు గార్ల మండలం నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. తెలంగాణ విభజన హామీలో స్పష్టంగా పొందు పరిచిన బయ్యారం ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సహాయ కార్యదర్శి రాగం రమేష్, కట్టెభోయిన భిక్షమయ్య, కట్టెభోయిన పిచ్చయ్య,దారావత్ వీరన్న, మాగం రంగయ్య, కట్టెబోయిన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ దేవాలయం ప్రారంభం



పెద్దగూడూరు, జూన్ 5(మనం న్యూస్) : మండలంలోని కొల్లాపురం గ్రామంలోని గంగాదేవి తండలో నూతన గంగమ్మ దేవాలయం సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధాకర్ రావు, ఎంపీటీసీ కవిత వెంకన్న, గ్రామ పెద్దలు గుర్రం నాగేశ్వరరావు, లక్ష్మణరావు, నునావత్ కృష్ణ ,శ్రీను ,భూక్య బాసు, సాజ్య, మోహన్తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఊరూరా చెరువుల పండుగ

- **కార్యక్రమాలకు పటిష్టమైన ఏర్పాట్లు : కలెక్టర్**



మహబూబాబాద్, జూన్ 05 (మనం ప్రతినిధి): ఈ నెల 8వ తేదీన నిర్వహించే ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమాన్ని పటిష్టం గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శశాంక మండల స్థాయి అధికారులను ఆదేశించారు.సోమవారం ఐ.డి.ఓ.సి.లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా 8వ తేదీన గ్రామపంచాయతీ లలోని చెరువుల వద్ద నిర్వహించే ఊరూరా చెరువుల పండగ కార్యక్రమం నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తో కలిసి మండల స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ప్రతి చెరువుల వద్ద పండుగ వాతావరణం కనిపించేలా అలంకరణ చేపట్టాలన్నారు. కట్ట మైసమ్మ తల్లికి పూజలు జరిపించాలన్నారు.కట్టకు దగ్గర్లో విశాలమైన స్థలంలో స్టేజి ఏర్పాటు చేసుకోవాలని సూచించారు అకాల వర్షాలకు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు.సాయంత్రం నాలుగు గంటలకు ప్రజలంతా ఊరేగింపుగా చెరువు కట్ట వద్దకు చేరుకోవాలన్నారు. కార్యక్రమం పూర్తయ్యే వరకు చెరువులోకి ఎవరిని వెళ్ళనీయరాదన్నారు గజ ఈతగాళ్లను సిద్ధం చేసుకోవాలన్నారు.లైటింగ్ ఏర్పాట్లు ఉండాలన్నారు కరెంటు పోతే ఇబ్బందులు పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు నీటిపారుదల శాఖ అధికారులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని కరపత్రాలు పంచాలని కలెక్టర్ ఆదేశించారు. సాధ్యమైనంతవరకు కార్యక్రమాన్ని సాయంత్రం నాలుగు గంటలకు చేపట్టి తొందరగా రాత్రి 7 గంటలలోపు ముగింపు చేయాలన్నారు. మత్స్యకారుల సంఘాలతో సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు .ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డేవిడ్, ఏ ఎస్ పి చెన్నయ్య, ట్రైనీ కలెక్టర్ పింకేశ్ కుమార్, జడ్పి సి.ఈ.ఓ.రమాదేవి, నోడల్ అధికారులు సూర్యనారాయణ, సుధాకర్, విద్యుత్ శాఖ అధికారి నరేష్, నీటిపారుదల శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఫిషరీస్ అధికారి నాగమణి, పంచాయతీ అధికారి నర్మద పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

- **జిల్లా కలెక్టర్ కె.శశాంక**

మహబూబాబాద్, జూన్ 5(మనం ప్రతినిధి): గ్రీవెన్స్ లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డోర్నకల్ మండలం రావిగూడెం గ్రామానికి చెందిన కొత్తపల్లి వెంకటేశ్వర్లు కరెంట్ షాక్ వలన ప్రమాదవశాత్తు తన చెయ్యి పోవడం జరిగిందని తనకు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారని కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉందని ఆర్థికంగా సహాయం అందించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. బయ్యారం మండలం పెద్ద చెరువు ఏడు బుర్రల పారకం కాల్వ కింది రైతులు తమ పంట పొలాలకు వచ్చే నీరుపారకాన్ని అక్రమంగా గుర్తుతెలియని వ్యక్తులు చెడగొట్టి ఇబ్బంది గురి చేస్తున్నారని బెదిరింపులకు పాల్పడుతున్నారని విచారణ జరిపి వారిపై చట్టరీత్యాచర్యలు తీసుకొని కాలువలను యధావిధిగా పునరుద్ధరించగలరని కోరారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు ప్రజలు వార్డులోని 20 గుంటల ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి ఇల్లు కడుతున్నారని చొరవ చూపి అట్టి స్థలం దురాక్రమణకు కాకుండా చర్యలు తీసుకుని ఆ స్థలంలో పార్కు నిర్మించగలరని కోరారు.నరసింహుల పేట మండలం బొజ్జన్నపేట గ్రామానికి చెందిన గుండమల్ల శ్రీనివాస్ స్వచ్ఛభారత్ మిషన్లో భాగంగా తన ఇంటికి బాత్రూం మంజూరు చేయగలరని కోరారు.మహబూబాబాద్ పట్టణంలో ఎరుకల బజార్ కు చెందిన రాగం రాంబాబు తన కులాంతర వివాహం చేసుకు న్నానని బీకాం కంప్యూటర్స్ విద్యార్హతతో ఎటువంటి ఉద్యోగం లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నానని తనకు చిన్నపాటి జీవనోపాధి కల్పించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. నరసింహుల పేట మండలం జయపురం గ్రామానికి చెందిన చుక్క శాంతమ్మ తను నిరుపేద వికలాంగురాలని కిరాణం అండ్ జనరల్ స్టోర్ పెట్టుకునేందుకు లోన్ మంజూరి చేయగలరని వేడుకున్నారు.అనంతరం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో భాగంగా మేరీ లైఫ్ మేరా స్వచ్ షహార్ అనే కార్యక్రమంతో పట్టణాల్లో ముఖ్య కూడళ్లలో ఆర్ ఆర్ ఆర్ సెంటర్లను ఏర్పాటు చేశామని వీటి ముఖ్య ఉద్దేశం కాలుష్యానికి కారణం అవుతున్న ప్లాస్టిక్ ను నిరోధించాలని, రీసైక్లింగ్ కు అవకాశం ఉన్న ప్లాస్టిక్ నే వాడాలని అన్నారు. భూమిపై కాలుష్యానికి కారణం అవుతున్న ప్లాస్టిక్ని నిషేధించి పర్యావరణానికి తోడ్పడాలని, పచ్చదనంతో ఉన్న వాతావరణం నేడు చెట్ల నరికివేతతో పర్యావరణానికి



హాని కలిగిస్తుందని ప్రజలు జీవనశైలిని మార్చుకుని పర్యావరణ అభివృద్ధికి తోడ్పడాలని, కాలుష్య కొరల్లోంచి ప్రజలను, పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా అధికారులతో మున్సిపల్ కమిషనర్ కే ప్రసన్న రాణి ప్రతిజ్ఞ చేయించారు.ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ లో వచ్చిన (91) దరఖాస్తులను వివిధ శాఖల అధికారులకు పరిష్కారానికై ఆదేశించినైనదిఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్యానాయక్ ద్వారానే అభివృద్ధి సాధ్యం

- **సీసీ రోడ్డు పనులు ప్రారంభోత్సవంలో ఎంపీపీ**



కురవి, జూన్ 05 (మనం న్యూస్) : కురవి మండలం చీమల తండా గ్రామపంచాయతీ లో ఎమ్మెల్యే రెడ్యానాయక్ సహకారంతో ఎంపీపీ నిధుల నుండి మంజూరైన సీసీ రోడ్డు పనులను ఎంపీపీ గుగులోతు పద్మావతి రవినాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కృషితోనే తండాలకు సీసీ రోడ్లు,బీటీ రోడ్లు మంజూరీ అయి ప్రజలకు సౌకర్యం కలుగుతుందని అన్నారు. ఈ నియోజకవర్గ సర్వతో ముఖాభివృద్ధి కోసం ఎమ్మెల్యే అనుక్షణం కష్టపడుతున్నారని అన్నారు. రెడ్యానాయక్ అంటేనే అభివృద్ధికి పర్యాయ పదమని అన్నారు. ఆది నుంచి ఈ నియోజకవర్గమును అభివృద్ధి, సంక్షేమం పరంగా ముందుకు తీసుకెళ్తుంది కేవలం రెడ్యానాయక్ మాత్రమే అని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే రెడ్యానాయక్ ని అందరూ దీవించాలని, ఆదరించాలని కోరారు.

## ఘనంగా విద్యుత్తు విజయోత్సవం

- పల్లె ప్రగతి పట్టణ ప్రగతిలో రికార్డ్ స్థాయిలో లైన్లకు మరమ్మత్తులు
- దేశంలోనే తలసరి వినియోగం పెరిగిన తెలంగాణ
- ధూమ్ దాం కళాకారులతో ర్యాలీ పాల్గొన్న విద్యుత్ ఉద్యోగులు



ఖమ్మం, జూన్ 5 (మనం బ్యూరో) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా టీఎన్జీవోస్ ఫంక్షను హాలులో సోమవారం విద్యుత్తు విజయోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మున్సిపాలిటీ కమిషనర్ ఆదర్శ సురభి, నగర మేయర్ పునుకొల్లు నీరజ , సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ , విద్యుత్ శాఖ ఎస్.ఇ ఏ.సురేందర్, ట్రాన్స్‌కో ఎస్. ఇ శ్రీనివాస్ పాల్గొని ప్రసంగించారు. విద్యుత్ గొప్పదనాన్ని , దీన్ని ఎలా పొదుపుగా వాడుకోవాలి, దీని వల్ల పొందే ఉపయోగాలను గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన పురోగతిని సాధించిన విజయాలను తెలియజేశారు. రైతులకు 24 గంటలు నిరంతర కరెంటు, దళిత గిరిజన వారికి వందలోపు యూనిట్లు ఫ్రీ, నాయి బ్రాహ్మణ., దోబి సెలూన్లకి 250 వరకు ఫ్రీ, ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్ అయితే డిపార్ట్మెంట్ వాళ్లు 24 గంటల్లో అమర్చటడం, పట్టణంలో, పల్లెల్లో లూజు లైన్లు, దూర లైన్లు సరి చేయడం, గ్రామీణ విద్యుద్దీకరణ పథకాల ద్వారా కొత్త లైన్లు ఏర్పాటు, పారిశ్రామిరణలో పురోగతి తదితర అంశాలు స్లైడ్‌ల ద్వారా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు, పలు సంఘాల విద్యుత్ నాయకులు పలువురు ఇంజనీర్లు ఉద్యోగులు, అకౌంట్స్ అధికారులు, కార్పొరేటర్లు, సంఘాల నాయకులు, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు. తొలేత ఇల్లందు క్రాస్ రోడ్ కరెంట్ ఆఫీస్ నుండి ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీగా వెళ్లారు. కళాకారుల ధూంధాం ప్రోగ్రాం ను ఆనందోత్సవంతో తిలకించారు.

## సేవ చేయడం నాకు ఇష్టం




కరకగూడెం, జూన్ 5 (మనం న్యూస్) : అతిమారుమూల మండలమైన గుండాల మండలంలో పుట్టి సర్కార్ స్కూల్లో చదువుకొని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అయిన గడ్డం సతీష్ సోమవారం గుండాలలో రక్త శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వన్ లైఫ్ బ్లడ్ బ్యాంక్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులుగా పని చేస్తున్నానని అన్నారు. తల సేమియా చికెల్ సెల్ ఎనీమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 54 మంది బ్లడ్ డొనేషన్ చేశారన్నారు. ఖమ్మంలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తూ ఈ సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. డ్యూటీలో ఆసుపత్రికి వెళ్ళినప్పుడు సమయానికి బ్లడ్ దొరకక వివిధ సమస్యలతో మృతి చెందిన వారిని చూసి వారికి సేవ చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఈ మారుమూల గుండాల మండలం నుంచి వివిధ సమస్యలతో ఆసుపత్రికి వచ్చిన వారికి తన వంతు ఆర్థిక సాయం చేస్తూ ట్రీట్మెంట్ చేస్తున్నాని బ్లడ్ డొనేషన్ కి వచ్చిన యువకులు తెలిపారు.చిన్న వయసులోనే పెద్ద మనసుతో సేవలందించడాన్ని మండల ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో వన్ లైస్ బ్లడ్ బ్యాంకు సిబ్బంది , యువకులు పాల్గొన్నారు.

## పెద్దగొల్లగూడెం ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభించిన ఎంఎల్ఏ



దమ్మపేట, జూన్ 5(మనం న్యూస్) : మండలంలోని పెద్దగొల్లగూడెం గ్రామంలో పెద్దగొల్లగూడెం ప్రీమియర్ లీగ్‌ను అశ్వారావుపేట ఎంఎల్‌ఏ మెచ్చా నాగేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. అనంతరం క్రీడా కారులను పరిచయం చేసుకున్నారు. అలాగే ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా జాగ్రత్తలు పాటిస్తూ ఆడుకోవాలని క్రీడాకారులకు సూచించారు. అనంతరం మల్కారం(గ్రామం)లో చల్లా లక్ష్మినారాయణ – ప్రమీల దంపతుల కుమారుడు రాజేష్ వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొనీ నవ దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, ఎంపీపీ సోయం ప్రసాద్, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున్ రావు, ఎంపిటిసి యాట్లా సావిత్రి, సర్పంచ్ లు తొట్ల నాగమణి, రూప సింగ్, దమ్మపేట ఉప సర్పంచ్ దారా యుగంధర్, గుత్తా రాజా,జలగం వాసు,అంకత ఉమామహేశ్వరరావు,రావుల శ్రీను, చిన్నంశెట్టి సత్యనారా యణ,రావూరి వీరయ్య,యోగానంద్ రావు,రామదాసు, కుమార్, శ్రీకాంత్, అబ్దుల్ జిన్నా, రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విద్యుత్ దినోత్సవ వేడుకలు

- 9 ఏళ్లలో విద్యుత్‌లో ఎంతో ప్రగతి : కలెక్టర్
- విద్యుత్ శాఖ సేవలు అమోఘం : ఎంఎల్ఏ సండ్ర



ఖమ్మం, జూన్ 05(సత్తుపల్లి) (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం నాల్గవ రోజున విద్యుత్ దినోత్సవాన్ని సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో స్థానిక మాధురి ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలిసి జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తొమ్మిది సంవత్సరాల్లో విద్యుత్తుకు సంబంధించి సాధించిన ప్రగతి గురించి ప్రజలకు తెలియజేయాల న్నారు. ఒకప్పుడు రోజు మొత్తం మీద నాలుగు నుండి ఐదు గంటల కరెంటు ఉంటే గొప్ప అని, ఇప్పుడు 24 గంటల విద్యుత్తు సరఫరా అవుతుందని, ఇది తెలంగాణ రాష్ట్ర ప్రగతి అని అన్నారు. విద్యుత్ ఉత్పత్తికి 75 శాతం బొగ్గు అవసరమని ఆయన తెలిపారు. మన ప్రాంతంలోని సత్తుపల్లి విద్యుత్ ఉత్పత్తికి కావాల్సిన వనరుల విషయంలో నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. వ్యవసాయానికి సంబంధించిన విద్యుత్ పథకాలపై రైతులలో అవగాహన కల్పించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు సంబంధించి నలుగురు, ఐదుగురు రైతులు కలిస్తే ఒక ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందన్నారు. 75 వేల రూపాయల సబ్సిడీ పోను రైతుపై ఐదు నుంచి పదివేలు రూపాయలు మాత్రమే భారం పడుతుందన్నారు. ట్రాన్స్ఫా ర్మర్, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ లైన్లు వంటి విషయాలు సులభం అవుతాయన్నారు. గిరి వికాస్ పథకం గురించి గిరిజనుల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ పథకం ద్వారా త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయవచ్చన్నారు. అలాగే ట్రాన్స్ఫా ర్మర్, మోటర్, పవర్ లైన్ వంటి సదుపాయాలు కల్పించవచ్చన్నారు. పాత పథకాల గురించి వివరిస్తూనే కొత్త పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో అందరూ భాగస్వా మ్యం కావాల న్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, చిమ్మ చీకట్లో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని వెలుగు జిలుగుల కాంతుల నడుమ ముందుకు తీసుకెళుతున్నది విద్యుత్తు శాఖ అని అన్నారు. తుఫాను వచ్చిన, గాలి దుమ్ము వచ్చిన, వర్షం వచ్చిన విద్యుత్ సరఫరాకు ఆటంకం కలగకుండా విద్యుత్ శాఖ సిబ్బంది అందిస్తున్న సేవలు అమోఘం అన్నారు. విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, వినియోగం యొక్క ప్రాముఖ్యత గురించి ముఖ్యమంత్రి ప్రణాళికబద్ధంగా ప్రగతి పథంలో మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. కోతలు లేని విద్యుత్తు ఈరోజు తెలంగాణ ప్రగతి అని అన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా తెలంగాణ రాష్ట్ర ప్రగతి అని అన్నారు. రైతాం గానికి త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం అందిస్తున్నట్లు ఆయన అన్నారు. విద్యుత్ సరఫరాకు ఎనలేని సేవలు అందిస్తున్న విద్యుత్ సిబ్బంది సేవలు వెలకట్టలేనివని అన్నారు. దశాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు తెలి యజేస్తూ, ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీవో సిహెచ్. సూర్యనారాయణ, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహేష్, విద్యుత్ శాఖ డిఈ రాములు, మున్సిపల్ కమిషనర్ సుజాత, ఎంపీపీలు హైమావతి, అలేఖ్య, జడ్పీటీసీలు కట్టా అజయ్ కుమార్, మోహనరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ నివారిస్తేనే మానవ మనుగడ

- కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ర్యాలీ

భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 4 (మనం ప్రతినిధి) : మానవులు దైనందిన జీవితంలో విరివిగా వినియోగిస్తున్న ప్లాస్టిక్ ను నివారిస్తేనే పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా మానవ మనుగడ సాధ్యపడుతుందని పర్యావరణ అధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, కొత్తగూడెం ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5 న గ్రీన్ ర్యాలీని సింగరేణి మహిళా కళాశాల నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా ఐ.ఎం.ఏ హాల్ దాకా నిర్వహించారు. ఈ యొక్క ర్యాలీని పర్యావరణ ఇంజనీర్ బిరవీందర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ యొక్క ర్యాలీలో సింగరేణి ఎన్విరాన్మెంట్ డిపార్ట్మెంట్ అధికారులు, ఇతర పరిశ్రమలు అధికారులు వారి ప్రతినిధులు మరియు సింగరేణి మహిళా కళాశాల లెక్చరర్స్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5 సందర్భంగా ప్రత్యేక ఉద్దేశ్యమైన ' ప్లాస్టిక్ కాలుష్యానికి పరిష్కారాలు ' అనే అంశంపై అవగాహన సదస్సు ను జిఎండి ఐ సి టి సీతారాం ముఖ్యఅతిథిగా ఐ ఎం ఏ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా పర్యావరణ ఇంజనీర్ బి రవీందర్ మాట్లాడుతూ, పర్యావరణ కాలుష్య నియంత్రణ చట్టాలు జిల్లాలో వాటి అమలును , పరిశ్రమలు మరియు ప్రజలు వారి దైనందిత జీవితములో తీసుకోవలసిన పర్యావరణ హితమైన చర్యలు గురించి వివరించినారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించి వాటి బదులుగా నారా లేదా గుడ్డ సంచులను వాడాలని కోరారు. సింగరేణి అడిషనల్ మేనేజర్ (ఎన్విరాన్మెంట్) రవి కిరణ్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో చేపట్టిన పర్యావరణ హితమైన చర్యలు గురించి మాట్లాడుతూ , ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. సింగరేణి సైంటిఫిక్ ఆఫీసర్ (ఎన్విరాన్మెంట్) బి వెంకటేశ్వరరావు ఈ సంవత్సరం ముఖ్య ఉద్దేశం అయిన ' ప్లాస్టిక్ కాలుష్యానికి పరిష్కారాలు ' అనే అంశంపై తీసుకోవలసిన చర్యల గురించి ప్రజలకు వివరంగా తెలిపారు. సర్వారాయ సుగర్స్ కంపెనీ క్వాలిటీ అస్యూరెన్సు మేనేజర్ (సత్తుపల్లి) దాసు మాట్లాడుతూ, వారి పరిశ్రమలో నిర్వహిస్తున్న ప్లాస్టిక్ నియంత్రణ మరియు ప్లాస్టిక్ రీసైక్లింగ్ విధానాల గురించి వివరించారు.సింగరేణి జిఎం (ఎన్విరాన్మెంట్ ) జీ వీ.ఎల్ గణపతి మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో పర్యావరణ సంరక్షణకు ప్రాముఖ్యత ఇస్తున్నామని తెలుపుతూ దానికి ఉదాహరణగా సింగరేణి సంస్థలో అమలుపరిచిన పర్యావర ణహితమైన చర్యలను గురించి వివరించారు. జిఎం డిఐసి టి సీతారాం మాట్లాడుతూ, దేశ మరియు రాష్ట్ర అభివృద్ధికి పరిశ్రమలు అవసరమని తెలుపుతూ, పరిశ్రమల నిర్వహణ పర్యావరణ చట్టాలకు లోబడి ఉండాలని తెలిపారు. అనంతరం జిఎం డిఐసి టి సీతారాం జ్యూట్ బ్యాగులను వి డుదల చేసారు. కొత్తగూడెం కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం తరపున బిరవీందర్, పర్యావరణ ఇంజనీర్, ఎన్ వెంకటేష్ , సహాయ పర్యావరణ ఇంజనీర్, జి లింగయ్య , సహాయ పర్యావరణ శాస్త్రవేత్త మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసారు.



## బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడిగా దేవేంద్ర వరప్రసాద్



కరకగూడెం, జూన్ 5 (మనం న్యూస్) : బిజెపి జిల్లా అధ్యక్షుడిగా జాడి దేవేంద్ర ప్రసాద్ ఎన్నికయ్యారు. బిజెపి సిద్ధాంతం, ఆదర్శాలకు పునరంకితమై, నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో వ్యవహరిస్తారని, తగిన సమయం ఇచ్చి జిల్లాలోని పార్టీ నాయకులు, కార్యకర్తలందరిని సమన్వయం చేస్తూ జిల్లాలోని ప్రజలు' ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఉద్యమాలు చేయడం ద్వారా పార్టీని సంస్థాగతంగా పటిష్ట పరచాలని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాస్, కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి ఏనుగుల వెంకట్ రెడ్డి, నియోజకవర్గం కన్వినర్ పున్నం బిక్షపతి, పార్లమెంట్ కన్వినర్ ముస్కు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా ప్రెసిడెంట్ చిర్రా సరస్వతి, ఓబీసీ మోర్చా ప్రెసిడెంట్ ఆకుల నాగేశ్వరావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలంపల్లి ప్రాథమిక పాఠశాలలో బడిబాట

కారేపల్లి రూరల్,జూన్ 5 (మనం న్యూస్): విద్య అనేది ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని ఐదు సంవత్సరాల చిన్నారులందరూ తప్పనిసరిగా పాఠశాలకు వెళ్లాలని పోలంపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాయక్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం పోలంపల్లిలో ర్యాలీ నిర్వహించారు. చిన్నారులను తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించి సరైన విద్యను అందిస్తే వారి భవిష్య త్తు ఉన్నతంగా ఉంటుందన్నారు. బడిబాటలో భాగంగా ఒకటవ తరగతిలో ఇద్దరు విద్యార్థులను పాఠశాలలో నమోదు చేయించడం జరిగిందన్నారు. కాగా వారం రోజుల్లో పాఠశాల ప్రారంభం పొద్దున్న తరుణంలో ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు త్వరగా పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు వెంకటలక్ష్మి, ఆయా శ్రీ లత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యుత్ ప్రగతి కార్యక్రమం విజయవంతం

- పాల్గొన్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు



మధిర, జూన్ 5 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మధిర రెడ్డి గార్డెన్స్ నందు మధిర శాసనసభ నియోజకవర్గ విద్యుత్ విజయోత్సవాలు డిఈ బాబురావు అధ్యక్షతన విద్యుత్ ప్రగతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి జడ్పీ చైర్మన్ లింగాల కమల రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యుత్ సమస్యలన్నీ పరిష్కరించబడ్డాయని విద్యుత్ కోతల లేని రాష్ట్రంగా తెలంగాణ దేశానికి ఆదర్శవంతంగా ఉందని , తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత చీకటిలో నుండి వెలుగులోకి అడుగు పెట్టిందని, ఎస్సీ ఎస్టీ, బీసీ కుల వృత్తుల వారికి అవసరమైన విద్యు త్తును ఉచితంగా అందిస్తూ వారు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఎంత ద్రోహం పడుతున్నారని, 50 సంవత్సరాల పాలన కాలంలో పాలించిన పాలకులు రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టి వేస్తే తెలంగాణ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు రాష్ట్రానికి 24 గంటల కరెంటును అందించడం ద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పదములు ప్రయాణింప చేస్తు న్నారు. ఈ కార్యక్ర మంలో సిఐ మురళి,మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి ,మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత జయకర్, ఎంపీపీ లలిత, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత వెంకట రెడ్డి, ఎర్రుపాలెం ఎంపీపీ దేవరకొండ శిరీష, చింతకాని ఎంపీపీ, ఆత్మ కమిటీ చైర్మన్ గుర్రం రామారావు, నియోజకవర్గస్థాయి, మండల ,గ్రామ నాయకులు, విద్యుత్ శాఖ ఉన్నత అధికారులు, నియోజక వర్గంలోని ఏవిధ గ్రామాల సర్పంచులు, జడ్పిటిసిలు, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, వినియోగదారులు పాల్గొన్నారు.

## మహిళా రెజ్లర్ల ఆందోళనకు యూనిటీ ఆఫ్ మాల జిల్లా కమిటీ మద్దతు



తిరుమలాయపాలెం, జూన్ 5 (మనం న్యూస్): ఢిల్లీలో జరిగే మహిళా రెజ్లర్ల ఆందోళనకు యూనిట్ ఆఫ్ మాల సంఘీభావం వ్యక్తం చేసింది. సోమవారం అంబేద్కర్ భవన్లో జరిగిన యూనిటీ ఆఫ్ మాల ఖమ్మం జిల్లా కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. బిజెపి ఎంపీ, సమాఖ్య అధ్యక్షుడు లైంగిక వేధింపులను కూడా యూనిటీ ఆఫ్ మాల జిల్లా కమిటీ ఖండించింది. తక్షణమే అతన్ని అరెస్టు చేయకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన జరుపుతామని ప్రకటించింది. ఈ సమావేశంలో యూనిటీ ఆఫ్ మాల ఖమ్మం జిల్లా అధ్యక్షులు కందుల ఉపేందర్, జిల్లా కార్యదర్శి గుమ్మడి కనకరాజు, జాగటి మధు జమ్మి వీరబాబు, గుజ్జ రామకృష్ణ, జంఘం లక్ష్మి నారాయణ, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు కోటేశ్వరరావు గులగట్టు ఎల్లయ్య చిలకబత్తిని కనకయ్య తెలగమళ్ళగోవిదు తోగర భాస్కర్ గండమళ్ళ మల్లయ్య అంథోని అయోధ్య సూతగాని కృప కొనకంచి మోష గడ్డికోప్పుల ఆనందరావు మేడికొండ శౌరి బందెల ప్రసాద్ మరియు ఇతర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## యస్‌బిఐటిలో సేల్స్‌ఫోర్స్, మైక్రోసాఫ్ట్ అజూర్‌పై శిక్షణ



ఖమ్మం, జూన్ 5(మనం బ్యూరో) : ఖమ్మం నగరంలోని యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో కాగ్నిజెంట్ వారిచే సేల్స్ ఫోర్స్, మైక్రోసాఫ్ట్ అజూర్ పై 15 రోజుల శిక్షణ సోమవారం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ బయట ఒక్కొక్క విద్యార్థికి 25 వేల చొప్పున ఖర్చు అయ్యే ఇలాంటి కార్యక్రమాలు ఐ.సి.టి. అకాడమీ వారు కాగ్నిజెంట్ కంపెనీ ద్వారా మహిళా సాధికారతలో భాగంగా సేలో ఫోర్స్, మైక్రోసాఫ్ట్ అజూర్ లపై శిక్షణ అందించటం అభినందించదగిన విషయమన్నారు. గతంలోనూ తమ విద్యార్థులు ఉద్యోగాలలో చేరిన తర్వాత ఇలాంటి శిక్షణలు పొందారని, ఈ సంవత్సరం నుండి అకడమిక్స్‌తో పాటే శిక్షణ అందించటం జరుగుతుందని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో ఎదిగినపుడే దేశం మంచిగా ఎదుగుతుందని, ఆవిషయాన్ని గ్రహించే మహిళా సాధికారతలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి మాట్లాడుతూ అమ్మాయిలు కూడా ఏ రంగంలో అబ్బాయిలకు ఏ మాత్రం తీసిపోరని నిరూపించుకోవడానికి ఇలాంటి శిక్షణలు అవసరమన్నారు. విద్యార్థులకు అవసరయ్యే ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు మరిన్ని నిర్వహించేందుకు టి.పి.ఒ. ఎల్లప్పుడు సిద్ధమేనని, విద్యార్థులు మేమందించే శిక్షణలు పరిపూర్ణంగా వినియోగించుకోవాలన్నారు. తదనంతరం విద్యార్థులకు శిక్షణ మెటీరియలును అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజ్‌కుమార్, ఐ.టి.సి. రీజినల్ కో ఆర్డినేటర్ గౌస్ పాషా, ఐ.సి.టి. ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దినేష్, ట్రైనర్లు వెంకటరమణ, రితేష్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ గంధం శ్రీనివాసరావు, ఎకడమిక్ డైరెక్టర్స్, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డాక్టర్ జి. సుభాష్ చందర్, డా జె. రవీంద్రబాబు, టి.పి.ఒ.లు, యన్. సవిత, ఎ. మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## 42వ డివిజన్ అంగన్‌వాడీ స్కూల్‌లో శ్రీమంతం

ఖమ్మం, జూన్ 5(మనం న్యూస్) : నగరంలోని 42వ డివిజన్ కార్పొరేటర్ పాకలపాటి విజయ నిర్మల శేషగిరి ఆధ్వర్యంలో 42వ డివిజన్‌లో అంగన్వాడి స్కూల్‌లో శ్రీమంతం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంగన్వాడి టీచర్స్ ముంతాజ్, నాగమణి, ఆయాలు తదితరుల పాల్గొన్నారు.

### తెలంగాణ కరెంట్ కోతల నుండి నిరంతర వెలుగుల వరకు అద్భుత

# విజయం సాధించిన విద్యుత్ శాఖ

- విధి నిర్వహణలో అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ ప్రతి చిన్న ఫిర్యాదుపై చర్యలు
- తెలంగాణ అభివృద్ధిలో విద్యుత్ ఉద్యోగుల పాత్ర కీలకం
- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి, జూన్ 5 (మనం ప్రతినిధి) : గత పాలనలో ఉన్న నిత్య కరెంట్ కోతల నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నప్పటి నుండి విద్యుత్ నిరంతర వెలుగుల వరకు విద్యుత్ శాఖ అద్భుత విజయాన్ని సాధించిందని, తెలంగాణ అభివృద్ధిలో విద్యుత్ ఉద్యోగుల పాత్ర కీలకమని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ప్రశంసించారు. తెలంగాన రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా విద్యుత్ ఉద్యోగులు స్థానిక నందన గార్డెన్‌లో ట్రాన్స్‌కో సూపరింటెండెంట్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్ ఆధ్వర్యంలో విద్యుత్ విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, ఎమ్మెల్యే దాసరి మనోహరెడ్డి ,జిల్లా







అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణలు జ్యోతి ప్రజ్వలన చేసి విద్యుత్ విజయోత్సవ సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో విద్యుత్ సరఫరా లేక రైతులు, పరిశ్రమలు మూసుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత పరిశ్రమలు, రైతులకు నిరంతరంగా నాణ్యమైన విద్యుత్‌ను కేసీఆర్‌తోనే సాధ్యమైందన్నారు. 2014కంటే ముందు విద్యుత్ కనెక్షన్ పొందాలంటే ఎన్నో వ్యయప్రయాసాలు పడవల్సి వచ్చేదని, ప్రస్తుం వారం రోజులలోపే కనెక్షన్ భిగిస్తుండడం సంతోషకరమన్నారు. 24గంటల పాటు కరెంట్ సరఫరాతో మోటార్లు కాలిపోకుండా రైతులకు అదనపు భారాన్ని తగ్గించాయని ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కులవృత్తులపై ఆధారపడి జీవనోపాదిని పొందుతున్న వారికి ప్రభుత్వం అండగా ఉంటూ రజకులకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తోందని అన్నారు. గత ప్రభుత్వాల హాయంలో సరిపడే విద్యుత్ సరఫరా లేక పోవడం వలన ఉత్పత్తి తగ్గి అనేక పరిశ్రమలు మూత పడ్డాయన్నారు. నిరంత కరెంట్ కోత వలన విద్యార్థులు దీపాల వెలుతురులో చదువుకునే దౌర్భాగ్యస్థితి ఉండేదని గుర్తు చేశారు. అంతకు ముందు ఎస్ఈ కార్యాయం నుండి నందన గార్డెన్ వరకు విద్యుత్‌శాఖ సిబ్బంది బోనాలు, బతుకమ్మ, తదితర కలలను ప్రదర్శిస్తూ జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మమతారెడ్డి, కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొద్దుల లక్ష్మణ్, వివిధ మండలాల జెడ్పీటీసీలు బండారి రాంమూర్తి, వంగల తిరుపతి రెడ్డి, ఎంపీపీ కూనారపు రేణుకా దేవి, బాలాజీరావు, సంపత్, వ్యవసాయ అధికారులు,పెద్దపల్లి ఏడీఈ సత్యనారాయణ, విద్యుత్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

#### ర్యాలీలో తల్వార్ వివాదం..

జిల్లా కేంద్రంలోని విద్యుత్ విజయోత్సవ సంబరాలలో భాగంగా విద్యుత్ శాఖ చేపట్టిన ర్యాలీలో ట్రాన్స్‌కో సూఫరింటెండెంట్ బొంకూరి సుదర్శనం చేసిన తల్వార్ విన్యాసం వివాదస్పదమయ్యింది. డిజే సౌండ్స్‌తో సాగుతున్న ర్యాలీలో విద్యుత్ సిబ్బంది తల్వారును అందించగా, గాల్లో తల్వారు తిప్పుతూ ఎస్ఈ విన్యాసాలు చేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యే, జిల్లా అదనపు కలెక్టర్, పోలీస్ సిబ్బంది అక్కడే ఉన్నాగాని ఆయనను నిలువరింపలేక పోయారు. ఎస్ఈ చర్యను స్థాని కులు ఖండించారు. ఎస్ఈ చేసిన తల్వార్ విన్యాసాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## అత్యున్నత విద్య కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి

- అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల ఇంటింటి ప్రచారం



సిరిసిల్ల టౌన్, జూన్ 5 (మనం న్యూస్) : ఉద్యోగ ఉపాధి అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందిం చడంతో పాటు, నాణ్యమైన అత్యున్నతమైన డిగ్రీ విద్య కోసం అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి అంటూ అధ్యాపకులతో కలసి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ చందుర్తి మండలంలోని చందుర్తి మల్యాల లింగంపేట గ్రామాలలో విద్యార్థుల ఇంటింటికి తిరిగి కరప త్రాలను పంచి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 36 సంవత్సరాల సుదీర్ఘ అకాడమిక్ ఎక్సలెన్స్ కలిగి, నాక్ అక్రిడేషన్, ఐఎస్ఓ సర్టిఫికెట్ కలిగిన ఏకైక కళాశాల అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అన్నారు. విశాలమైన డిజి టల్ తరగతి గదులు, డాక్టరేట్ నెట్ సెట్ అర్హతలతో సుదీర్ఘ అనుభవం కలిగిన అధ్యాపకులు, డిజిటల్ తరగతుల ద్వారా విద్యా బోధన, డిజిటల్ లైబ్రరీ ఈ కళాశాల ప్రత్యేకతలను పేర్కొన్నారు. విద్యార్థులలో సామాజిక సేవను పెంపొందించ డానికి ఎన్ఎస్ఎస్, పరిశోధన వైపు ప్రోత్స హించడానికి జిజ్ఞాస, విద్యార్థులలోని ప్రతిభను వెలికితీయడానికి యువ తరంగం వంటి అనేక కార్యక్రమాలు నిర్వహి స్తామని పేర్కొ న్నారు. టీఎస్ కేసి ద్వారా విద్యార్థులలో నైపు ణ్యాలను పెంపొందింపజేసి జాబ్ మేళా ద్వారా వారికి ఉద్యోగ అవకాశా లను కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. అకాడమీ ప్రతిభ కనబరిచిన వారికి గోల్ మెడల్ ప్రధానం నగదు ప్రోత్సాహం యూనివర్సిటీ టాపర్లకు లాప్టాప్‌లు ప్రధానం చేయబడుతుందని పేర్కొన్నారు. కళాశాల కామర్స్ విభాగా ధిపతి డాక్టర్ ఎం మల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధికి అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏకైక చిరునామా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశా ల ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్, కళాశాల కామర్స్ విభా గాధిపతి డాక్టర్ ఎం మల్లారెడ్డి అధ్యాపకులు డాక్టర్ అర్జున్, రమేష్ శర్మ విద్యార్థులు పాల్గొన్నారు. ప్రచారం నిర్వహించిన ప్రిన్సిపాల్, అధ్యాపకులను కళాశాల సిబ్బంది విద్యార్థులు అభినందించారు.

## సింగరేణి సంస్థను కాపాడుతున్న మహానాయకుడు కేసీఆర్

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



గోదావరిఖని, జూన్ 5 (మనం న్యూస్) : సమైక్య పాలనలో సింగరేణి కార్మికులు తీవ్రమైన పని ఒత్తులకు, ఆర్థిక దోపిడీకి గురయ్యారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సింగరేణి కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దశాబ్ది ఉత్సవాలకి పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్,పెద్దపల్లి జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ హజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితేనే మా బతుకులు మారుతాయని భావించి సీఎం కెసిఆర్ సారధ్యంలో చేపట్టిన మహా ఉద్యమంలో కార్మికులు ముందు భాగంలో నిలవడం అభినందనీ యమన్నారు. సీఎం కేసీఆర్, సింగరేణి సి ఎండి శ్రీధర్ నేతృత్వంలో సింగరేణి అభివృద్ధి బాటలో నడుస్తుందన్నారు. కార్మిక సంక్షేమం కోసం సింగరేణి సంస్థ అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. కార్మికు లకు లాభాలు ఇచ్చే సంస్థ ప్రపంచంలోనే సింగరేణియని పేర్కొన్నారు. సమైక్య పాలనలో వారసత్వపు హక్కు కోల్పోవడం జరిగిందని, తెల ంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ పునరు ద్ధరించారని అన్నారు. దీంతో సింగరేణి వ్యాప్తంగా 16వేల మంది యువత ఉద్యోగులుగా తమ జీవితాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా మహిళలకు సైతం సింగరేణిలో ఉద్యోగం కల్పించడం ఒక అద్భుతమని అన్నారు. రక్తాన్ని చెమటగా మార్చి దేశానికి వెలుగులు ఇస్తున్న కార్మిక లోకానికి సీఎం కెసిఆర్ ఎల్లప్పుడు అండగా ఉంటారని సూచించారు. రామగుండంలోని అన్ని వర్గాల ఆరోగ్యం కోసం సింగరేణి సంస్థ మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కళాశాలతో స్థానిక నిరుపేదలకు వైద్యం లభించడం సంతోషాన్ని ఇచ్చిం దన్నారు. అంతేగాకుండా సింగరేణి కార్మికులకు ప్రత్యేక బ్లాకులతో పాటు వారి పిల్లలకు రిజర్వేషన్ సైతం కల్పించడం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ గొప్ప పాలనలో రామగుండం నియోజకవర్గం అభి వృద్ధి, సంక్షేమంలో ముందుకు దూసుక ుపోతుందన్నారు. కాగా రామ గుండం నియోజకవర్గ ప్రజానీకం కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని, ఊపిరి ఉన్నంత వరకు ప్రజా సేవలోనే ఉంటానని ఎమ్మెల్యే చందర్ స్పష్టం చేశారు.

## రైతులు సహకార సంఘ సేవలను స్వనియోగం చేసుకోవాలి



తుంగతుర్తి, జూన్ 5 మనం న్యూస్‌: అన్నదాతలు రైతు సహకార సంఘం సేవలను సద్వినియోగం చేసుకోవాలని డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పాలక వర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... యాసంగిలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని తుంగతుర్తి, వెలుగు పల్లి, అన్నారం, మూడు ధాన్యం కొనుగోలు సెంటర్‌ల ద్వారా 95 వేల బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. కేంద్రాలలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని సేకరించినందుకు సొసైటి సిబ్బందిని సమావేశంలో అభినందించారు. ప్రస్తుతం సొసైటిలో యూరియా 10-26-26, 20-20-013 ఎరువుల బస్తాలు అందుబాటులో ఉన్నాయని, జిలుగా విత్తనాలు 30వేల బస్తాలు అందుబాటులో ఉంచామని, కావాల్సిన రైతులు సొసైటిని సంప్రందించి కొనుగోలు చేయాలని సూచించారు. అనంతరం ఏప్రిల్, మే నెలలో సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాపార లావాదేవిలను ఆమోదించడం జరిగింది. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మోడెం శ్రీలత, కార్యదర్శి వెంకటేశ్వర్లు, డిసిసిబి మేనేజర్ యాదగిరి, అసిస్టెంట్ మేనేజర్ ప్రశాంత్, డైరెక్టర్లు యాదగిరి, రామచంద్రు, బిక్షంరెడ్డి, రామనర్సయ్య, ఈదయ్య, పూలమ్మ, యాకయ్య, రవీందర్‌రెడ్డి, చాంప్లానాయక్, సిబ్బంది యాదగిరి, మహేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

### గౌతమ్ ఇంగ్లీష్ మీడియం

# స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

- డీఈఓకు ఏఐఎస్ఎఫ్ వినతిపత్రం అందజేత



నల్లగొండ, జూన్ 5 (మనం న్యూస్)ః నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో ఉన్న గౌతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం అనుమతులు లేకున్నా అనుమతులు ఉన్నాయంటూ విద్యార్థులను విద్యార్థులు తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏ ఐఎస్ ఎఫ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బరిగల వెంకటేష్ సోమవారం డిఈఓ కార్యాలయంలో డీఈవో బిక్షపతికి సంఘ నాయకులతో వినతి పత్రం అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ గౌతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కి ఏడవ తరగతి వరకు ప్రభుత్వ పరిమిషన్ గుర్తింపు ఉంటే పదవ తరగతి క్లాసులు ప్రారంభిస్తున్నట్లు బ్రోచర్, ప్లెక్సీ ,పోస్టర్ ద్వారా ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. స్టేట్ సెలబస్ లో బోధన చేయాలి కానీ సిబిఎస్ ఈ ప్యాటరన్ అని చెబుతున్నారని అన్నారు. అదేవిధంగా హాస్టల్ పర్మిషన్ లేకున్నా ఉన్నట్లు ప్రచారం చేస్తున్నారని పాఠశాల రేకుల షెడ్ లో నడపడం వలన విద్యార్థులకు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. తక్షణమే గౌతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఆశా వర్కర్ల పరీక్షలు రద్దు చేయాలి



సంస్థాన్ నారాయణపురం, జూన్ 5,(మనం న్యూస్): ఆశా వర్కర్ల పరీక్షను రద్దుచేసి నెలకు 18 వేల కనీస వేతనం అందజేయాలని మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో భువనగిరి జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి మాట్లాడుతూ ఆశా వర్కర్లచే ప్రభుత్వము గతపతి సంవత్సరం నుండి వెట్టి చాకిరి చేయించుకుంటుందన్నారు. ఆశా వర్కర్లకు 18 వేల వేతనం అందజేయాలని కోరుతూ 10 సంవత్సరములుగా పోరాటం చేస్తుందన్నారు. కరోనాకాలంలో ఇవ్వాల్సిన ఆరు నెలల ఇన్సెంటివ్ ఇప్పటికి ఇవ్వలేదన్నారు. ఆశా వర్కర్ల సమస్యలపై సిఐటి యు ఆధ్వర్యంలో సుదీర్ఘకాలం పోరాటం నడుపుతుందని ఈ పోరాటాలను పక్కదారిని పట్టించే విధంగా కొంతమంది యూనియన్ ముసుగులో ప్రభుత్వాలకు ఊడిగం చేసే పనిలో పడ్డారని ఇకనైనా పాలక వర్గాలకు తాబేదారులుగా ఉండే పద్ధతులు మానుకోవాలని ఆశా కార్యకర్తల కోసం జరిగే పోరాటంలో కలిసి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పారిజాత, దోర్నాల ధనలక్ష్మి, రాచకొ ండ నాగమణి, చింతకాయల జంగమ్మ, వెలిజాల శోభ, సరిత, లావ ణ్య, గనిలా, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల దగ్గర ఉపాధ్యాయుల బడిబాట



మహబూబాబాద్ రూరల్, జూన్ 5(మనం న్యూస్) : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంబాలపల్లి ఉపాధ్యాయులు, ఎంపియుపిఎస్ కొల్లాపురం ఉపాధ్యాయులు అందరూ కలసి కొల్లాపురం గ్రామంలో నిర్వహిస్తున్నటువంటి ఉపాధి హామీ పనుల దగ్గరికి వెళ్లి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులు అంతా ఉదయం ఆరు గంటలకే ఉపాధి హామీ పనులకు వెళుతుండడంతో ఉపాధ్యాయులు అంతా కలిసి ఆ పనులు జరిగే ప్రాంతం దగ్గరికి వెళ్లారు. ప్రభుత్వ బడులలో విద్యార్థులను చేర్పించడం వల్ల ఎటువంటి లాభాలను పొందుతారో వివరించారు. ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైనటువంటి విద్య విద్యార్థులకు అందుతుందని తెలిపారు. గత సంవత్సరం పాఠశాలలో సాధించినటువంటి విజయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు ఏ.వెంకట్రాంనరసయ్య, ఆర్.శ్రీధర్ రెడ్డి, పి.సూర్యనారాయణ, ఎంపిటిసి గుర్రం వెంకన్న, ఏ.సోమేశ్వర్, ప్రభాకర్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ

- జెడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి న్యాలకొండ అరుణా రాఘవరెడ్డి



సిరిసిల్ల టౌన్, జూన్ 5 (మనం న్యూస్) : వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందిస్తూ దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవరెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలో పద్మ నాయక ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ విద్యుత్ విజయోత్సవం కార్యక్రమంలో సెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి న్యాలకొండ అరుణా రాఘవరెడ్డి మాట్లాడుతూ రైతంగానికి కేవలం 7 గంటల విద్యుత్ సరఫరా ఉండగా నేడు కెసిఆర్ నాయకత్వంలో వ్యవసాయ రంగానికి నిరంతర ఉచిత విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. నేడు నాయిబ్రాహ్మణ, ధోబీ ఘాట్ మరి యు రజక వృత్తిదారుల కు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫ రా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు.కేటిఆర్ మార్గదర్శ కత్వంలో సహకార విద్యుత్ సరఫరా సంఘం (సెస్) ప్రజలకు నాణ్యమైన కరెంట్ సరఫరా చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రమేష్ బాబు, టేస్కాబ్ ఛైర్మన్ రవీందర్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, జిల్లా రైతు బంధు అధ్యక్షులు గడ్డం నర్సయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మున్సిపల్ చైర్ పర్సన్స్ జిందం కళ చక్రపాణి, రామతీర్థపు మాధవి రాజు, జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి ఎంపీపీలు, జడ్పీటిసి లు, సెస్ డైరెక్టర్స్,ప్రజా ప్రతినిదులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భూలక్ష్మి మహాలక్ష్మి ప్రతిష్టాపనలో పాల్గొన్న ఈటల



వీణవంక, జూన్ 5 (మనం న్యూస్) : మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామంలో జరిగిన శ్రీ భూలక్ష్మి, మహాలక్ష్మి బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామదేవతల దీవెనలు ఎల్లప్పుడు గ్రామస్తుల పై ఉండాలని వారి కృప వలన పాడి పంటలు సమృద్ధిగా పండాలని అన్నారు. ఉత్సవ నిర్వహణ కొరకు తనవంతు విరాళాన్ని కమిటీ సభ్యులకు ఈటల అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



త్రిపురారం, జూన్ 5 (మనం న్యూస్): త్రిపురారం మండలం లో కంపసాగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఆవాస గ్రామమైన కోమటిగూడెం లో నేతాజీ యువసేన ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది. మొదటి బహుమతి 25016 రూపాయలు ధూలిపాలి రామచంద్రయ్య మరియు గ్రామ సర్పంచ్ దాసరి అడివయ్యా, ద్వితీయ బహుమతి 20016 రూపాయలు కొండ భాస్కర్, తృతీయ బహుమతి12016 రూపాయలు నూకల ఉపేందర్ రెడ్డి, చతుర్ధ బహుమతి7016 రూపాయలు నూకల సీతారాంరెడ్డి, ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు రంగారెడ్డి, రామకృష్ణ, సైదులు, శివ, రమేష్ ,సైదులు, లక్ష్మణ్ ,రవి, శివ, శశి ,మహేష్ ,చిన్ని పాల్గొన్నారు.

## ఆటల్లో మంచి పేరు తేవాలి



త్రిపురారం, జూన్ 5 (మనం న్యూస్): గ్రామీణ స్థాయిలో యువత ఆటల్లో మంచి పేరు తీసుకురావాలని ₹గుడిపాటి రవి₹ అన్నారు. ఆదివారం మండలం లోని అల్వాల పాడ్ లో క్రికెట్ క్రీడాకారులకు స్పోర్టస్ టీషర్టు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ యువత ఆటలను సామరస్యంగా అడు కోవలని, ఆటలతో స్నేహ భావం పెంపో దుతుదన్నరు. కార్యక్రమంలో సందీప్, ఆకాష్, కళ్యాణ్, రామలింగం, సాయి, సైదా, అంజి, రాంబాబు, సంతోష్, కోటయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం



త్రిపురారం, జూన్ 5 (మనం న్యూస్): త్రిపురారం మండలం రాగడప గ్రామంలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ద్వితీయ వార్షికోత్స వానికి ముఖ్య అతిథులుగా నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి హాజరై న అనంతరం గ్రామంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు మాధ ధనలక్ష్మి వెంకటేశ్వర్లు గౌడ్, గ్రామ సర్పంచ్ రేవురి వెన్నెల, కొండల్, గ్రామ పార్టీ అధ్యక్షు డు వెంకన్న, కలకొండ వెంకటేశ్వర్లు ,గట్టిగుర్ల పెద్దలు బొల్లం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ పోషబోయిన సైదయ్య, రేవురు కోటయ్య, షేక్ యూసుఫ్, నల్లమోతు రాములు, షేక్ జానీ, పొట్టి పాక బిక్షం ,పులి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి



నకిరేకల్, జూన్ 05, (మనం న్యూస్): నకిరేకల్ మండలం పాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్స వ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై,ప్రత్యేక పూజలు నిర్వ హించిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య. అనంతరం గ్రామం లో నూతనంగా నిర్మించనున్న గ్రంధాలయ నిర్మాణానికి రూ. 10 లక్ష ల రూపాయలను నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే చిరుమర్తి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్, షీప్ అండ్ గోట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు, మంత్రి తలసాని ఓఎస్డి కళ్యాణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## అత్యున్నతమైన, నాణ్యమైన, విద్య గురుకులాలతో సాధ్యం

నాగార్జునసాగర్, జూన్ 5 (మనం న్యూస్) : నాగార్జునసాగర్ మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ గురుకుల ప్రధాన ఆచార్యులు రజినీకాంత్ మాట్లాడుతూ అత్యున్నతమైన నాణ్యమైన విద్య కొరకు ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి గురుకులలతోనే సాధ్యమని తెలిపారు. ఎంట్రన్స్ టెస్ట్ రాసి ఉత్తీర్ణత పొందిన వారు నెట్ సెంటర్ ద్వారా మీసేవ ద్వారా పొందిన అనుమతి పత్రాన్ని తమ వెంట తీసుకురావాలని, మొదటి లిస్టులో పేర్లు వచ్చినవారు పదవ తేదీ లోపు మీరు ఎంపిక చేయబడిన కళాశాలలో చేరాలని తెలిపారు. వీరు వెంట కళాశాల సిబ్బంది ఉన్నారు.

# రైతులు ఉచిత విద్యుత్తును సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరి, జూన్ 5 (మనం న్యూస్) : విద్యుత్ రంగంలో ముఖ్యమంత్రి చేపట్టిన సంస్కరణల మూలంగా రైతాంగానికి, పరిశ్రమలకు, వినియోగదారులకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్ అందించడం జరుగుతున్నదని జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు రాయగిరి లోని సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాలులో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యుత్ విజయోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 2014 సంవత్సరానికి ముందు విద్యుత్ వ్యవస్థ, రాష్ట్రం సాధించుకున్న తర్వాత విద్యుత్ రంగంలో చేపట్టిన విద్యుత్ సంస్కరణలు, సరఫరా, వినియోగం పట్ల డాక్యుమెంటరీ ప్రైజెంటేషన్ ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొలుత జాతీయ గీతాలాపన, జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మాట్లాడుతూ, విద్యుత్ రంగంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన సంస్కరణల మూలంగా రైతాంగమే కాకుండా పరిశ్రమలు, గృహ, తదితర రంగాలలో 24 గంటల నాణ్యమైన విద్యుత్ నిరంతర సరఫరా జరుగుతున్నదని, రాష్ట్రం సాధించుకున్న తర్వాత ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకు వెళుతున్నారని, ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి అయిన జిల్లా మంత్రి సహకారంతో విద్యుత్ రంగంలో ఎంతో ప్రగతి సాధించడం జరిగిందని అన్నారు. 2014 తరువాత విద్యుత్ తలసరి వినియోగం రెట్టింపు అయ్యిందని, అయినా రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం సంక్షేమాన్ని దృష్టిలో



వుంచుకొని నాణ్యమైన ఉచిత విద్యుత్, అన్ని వర్గాల వారికి విద్యుత్ రాయితీలు అందిస్తున్నదని అన్నారు. 2014 ముందు పరిశ్రమలకు పవర్ హాలిడే, పవర్ కట్ ఉండేదని, అలాంటి పరిస్థితులు దాటి పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ అందుతున్నదంటే దాని ఘనత ముఖ్యమంత్రిదేనని, అలాగే విద్యుత్ సరఫరాలో రైతాంగానికి మెరుగైన సత్వర సేవలు అందించడం జరుగుతున్నదని, జిల్లాలో 50 వేల మెట్రిక్ టన్నుల నుండి 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించడంలో రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి, విద్యుత్ రంగంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే నిదర్శనమని అన్నారు. జిల్లా కలెక్టరు పమేలా సత్పథి మాట్లాడుతూ, అన్ని రంగాలలో విద్యుత్ వినియోగం పెరిగిందని, కనెక్షన్లు పెరిగాయని, అలాగే ప్రభుత్వం అన్ని రంగాలలో రాయితీ, సబ్సిడీలు అందిస్తున్నదని తెలిపారు. రైతాంగానికి కల్పిస్తున్న ఉచిత విద్యుత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ విద్యుత్ వినియోగాన్ని వృధా చేసుకోరాదని, తద్వారా చాలా నష్టాలు వస్తాయని, భూగర్భ జలాలు తరుగుతాయని అన్నారు. అలాగే గృహ రంగాలలో లైట్లు, ఫ్యాన్స్, ఎసిల వాడకంలో కూడా వృధా కనబరచవద్దని అన్నారు. 2014 ముందు జిల్లాలో 3 లక్షల కనెక్షన్లు ఉండేవని, ప్రస్తుతం 43 శాతం పెరిగి 4 లక్షల 30 వేల కనెక్షన్లు ఉన్నాయని, విద్యుత్ రంగంలో సిబ్బంది చాలా అలర్ట్ గా వుంటూ నిరంతర విద్యుత్ సరఫరాకు పాటుపడుతున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, ఎంపిపి నరాల నిర్మల, జడ్పిటిసి బీరు మల్లయ్య, జిల్లా చైర్మన్ అమరేందర్, జిల్లా ట్రాన్స్ కో సూపరింటెండెంట్ ఇంజనీరు శ్రీనాథ్, భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేందర్రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, రైతులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, విద్యుత్ రంగం డిఇ, ఎఇ లు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడుతామని అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

# రైతులకు ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ, జూన్ 05(మనం న్యూస్) : అన్ని రంగాలకు నిరంతరాయంగా 24 గంటల కరెంట్ అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.సోమవారం కోదాడ మేళ్లచెరువు కాశీనాథం పంక్షన్ హాల్ లో జరిగిన తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా తెలంగాణ విద్యుత్ ప్రగతి కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అరవై ఏండ్ల పరిపాలనలో ఏ ఒక్క ప్రభుత్వమూ విద్యుత్తు సమస్యను పరిష్కరించ లేదు అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ వస్తే రాష్ట్రం అంధకార బంధురమవుతుందని,తీగెల మీద బట్టలు ఆరేసుకోవాల్సి వస్తుందని సమైక్య పాలకులు ఎద్దేవా చేశారు. శాపనార్ధాలు పెట్టారు.కానీ,వారి అంచనాలను తలక్రిందులు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం విద్యుత్తు రంగంలో విప్లవాత్మక విజయాలు సాధించింది అని ఆయన అన్నారు.వ్యవసాయానికి ఉచితంగా విద్యుత్తు సరఫరా చేసే ఏకైక రాష్ట్రంగా తెలంగాణ అని ఆయన అన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు కోసం ప్రభుత్వం ఏటా 12 వేల కోట్లు ఖర్చు చేస్తుంది అని ఆయన తెలిపారు.సౌర విద్యుదుత్పత్తిలో తెలంగాణ దేశంలో అగ్రభాగాన నిలిచింది అని ఆయన అన్నారు.తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడే నాటికి స్థాపిత విద్యుదుత్పత్తి సామర్థ్యం మెగావాట్లకు పెరిగింది అని ఆయన అన్నారు.రాష్ట్రం ఏర్పడిన నాడు సోలార్ పవర్ ఉత్పత్తి తక్కువ మెగావాట్లు మాత్రమే ఉండగా, నేడది 5,741 మెగావాట్లకు పెరిగింది అని ఆయన అన్నారు.ఉత్పత్తితోపాటు సరఫరా ను మెరుగు పరచడంలో కూడా తెలంగాణ విద్యుత్తు సంస్థలు ఎంతో ప్రగతి సాధించాయి అని ఆయన అన్నారు.22,502 కోట్ల రూపాయల వ్యయంతో సబ్ స్టేషన్ల నిర్మాణం,పవర్ ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు,కొత్త లైన్ల నిర్మాణం చేయడంతో పంపిణీ వ్యవస్థ బలో



పేతం చేయడం జరిగింది అని ఆయన అన్నారు.విద్యుత్ శాశ్వతంగా సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం కొత్త పవర్ స్టేషన్లను నిర్మాణం చేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు.తెలంగాణ రైతుకు కరెంటు లేక నీళ్ళు ఆగిపోతాయనే రంది లేదు.మోటర్ కాలి పోతదన్న భయం లేదు.చివరి మడి దాకా తడి ఒక్కతీరుగ అందు తున్నది అని ఆయన అన్నారు.ప్రభుత్వం నిర్మించిన 1080 మెగావాట్ల భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో ఉత్పత్తి ప్రారంభమైంది. 4000 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో టీఎస్.జెన్కో దామరచర్లలో నిర్మిస్తున్న యాదాద్రి అల్ట్రా మెగా పవర్ ప్లాంటు నిర్మాణం తుదిదశకు చేరింది అని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ హేమంత్ కేశవ్,ఎంపీపీలు,జడ్పిటిసిలు,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు,ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్రకృతిని కాపాడాలి



భువనగిరి, జూన్ 5 (మనం న్యూస్): ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భముగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి. బాల భాస్కర్ రావు సూచనలమేరకు పర్యావరణం పట్ల అందరికీ చైతన్య రావాలని, పర్యావరణ చట్టాలను అందరూ విధిగా పాటించాలనే ఉద్యేశ్యముతో ర్యాలి నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యాక్రమములో న్యాయమూర్తులు, న్యాయవాదులు, అటవీశాఖ అధికారులు, ఆశా వర్క్ర్స్, అంగన్వాడీ ఉపాధ్యాయులు, భువనగిరి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్టినీలు, పారా లీగల్ వాలంటీర్లు, తెలంగాణ సంస్కృతి సారధి సంస్థ వారు, ప్యానల్ లాయర్లు పాల్గొన్నారు. ఈ ర్యాలీ కార్యాక్రమము అనంతరం కోర్టు ఆవరణలో మొక్కలు నాటే కార్యాక్రమాన్ని నిర్వహించారు. ర్యాలి కార్యక్రమములో పాల్గొన్నవారు పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ అంశాలతో రూపొందించిన ప్ల-కార్డులను ప్రదర్శించారు. మరియు తెలంగాణ సంస్కృతి సారధి పర్యావరణంపై చైతన్య గీతాలను ఆలపించి అందరినీ చైతన్య పరిచారు. మరియు న్యాయమూర్తులు పారా లీగల్ వాలంటీర్ కె. మల్లేశ్ తయారుచేసిన కాగితపు సంచులను చిరు వ్యాపారులకు అందించి ప్లాస్టిక్ బ్యాగుల వాడకం ఆపివేయాలని తెలిపారు. అనంతరం కోర్టు ఆవరణలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, విధ్యార్థినులు మొక్కలను నాటారు. ఈ కార్యాక్రమములో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి. బాల భాస్కర్ రావు మాట్లాడుతూ భూమిని కాపాడితేనే జీవం మనుగడ సాగుతుందని, అధిక ప్లాస్టిక్ ఉపయోగం విశ్వాన్ని నాశనం చేస్తుందని, పర్యావరణ చట్టాలు ఎవ్వరూ పాటించట్లేదని, దీని వలన మనుషులు అనేక రోగాలకు గురి కావాల్సి వస్తుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్రకృతిని కాపాడాలని రేపటి భవిష్య తరాలకు ప్రాణవాయువును అందించాలని తెలిపారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె. మారుతి దేవి, సంస్థ కార్యదర్శి మరియు ప్రధాన సీనియర్ సివిల్ జడ్జ్ కె. మురళీమోహన్, అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ కె. దశరథ రామయ్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ డి. నాగేశ్వర రావు, జిల్లా అటవీ శాఖ అధికారి పద్మజ రాణి, రేంజ్ ఆఫీసర్ కె. కిరణ్ కుమార్, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య, కార్యదర్శి సి. హెచ్. రాజశేఖర్ రెడ్డి పాల్గొని పర్యావరణ అంశాలపై, రేడియో ధార్మికత ముప్పుపై అందరికి అవగాహన కల్పించారు. ఈ కార్యాక్రమంలో వైద్యాధికారులు డా.వివేకానంద్, డా.కె. మురళి మోహన్ , డా. సాయికిరణ్ రెడ్డి, డా.బషీరుద్దీన్, డా.ప్రియాంక రెడ్డి మరియు సిబ్బంది, న్యాయసహాయ న్యాయవాది జి. శంకర్, భువనగిరి న్యాయవాదులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు, భువన గిరి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పి.ఇ.టి. ప్రతిభ, స్కూల్ అసిస్టెంట్ రేణుక, విధ్యార్థులు పాల్గొన్నారు.

# రూ.9.50 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మణుగూరు, జూన్ 5 (మనం న్యూస్) : మణుగూరు మండలం లోని కూనవరం గ్రామపంచాయతీ పరిధిలో ఎస్డిఎఫ్ నిధులు, సింగరేణి నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు అధ్యక్షుడు రేగా కాంతారావు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుండి బొంబే కాలనీ వరకు రోడ్డు వై డేనింగ్ , డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనుల కోసం సుమారు 9 కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం సుమారు 50 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. పల్లెలలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ప్రజల అభివృద్ధి కోసమే నిరంతరం పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని అన్నారు. సంక్షేమ పథకాల అమల్లో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ గా ఉందన్నారు. మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పెద్ద తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## 24 గంటలు నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

- ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు
- విద్యుత్ ఉద్యోగులకు కలెక్టర్ అనుదీప్ ప్రశంసలు



భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 5 (మనం ప్రతినిధి) : దేశంలో మరే ఇతర రాష్ట్రంలో లేని విధంగా అన్ని రంగాలకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరావు అన్నారు . తెలంగాణ రాష్ట్ర అవదతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం చుంచుపల్లి మండలం, ఎన్కేనగర్ లోని కమ్మవారి కళ్యాణ మండపంలో విద్యుత్ శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన తెలంగాణ విద్యుత్ విజయోత్సవం లో శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్, జిల్లా కలెక్టర్ అనుదీప్, విద్యుత్ శాఖ ఎస్ఈ రమేష్ కల్సి పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిం చిన అనంతరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు, తరువాత విద్యుత్ శాఖలో సాధించిన ప్రగతిపై సియం సందేశాన్ని వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో కరెంటు కోతలతో అన్ని వర్గాల ప్రజలు నానా ఇబ్బందులు పడే వారని, తెలంగాణ వచ్చిన తరువాత అనతి కాలంలో విద్యుత్ సమస్యను అధిగమించి నేడు అన్ని రంగాలకు 24 గంటలు నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్న రాష్ట్రంగా విరాజిల్లుతున్నా మని చెప్పారు . 45 సంవత్సరాల క్రింత తన ఇంటికి కరెంట్ లేదని గుర్తు చేస్తూ నేడు రాష్ట్రంలోని ప్రతి రంగానికి నిరంతరా యంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు. నిరంతరా య , నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేస్తూ నేడు తెలంగాణ భారతదేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా ఉందని శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ తెలిపారు. ఒకపుడు అందని ద్రాక్షలా విద్యుత్ ఉండేదని , నేడు ఆ స్థాయి నుండి 24 గంట లు నిరంతర విద్యుత్ సరఫరా చేసేస్థాయికి చేరామని తెలి పారు. గతంలో ట్రాన్స్ఫార్మర్ ఆ గ్రామానికి వస్తే పండుగలా ఉండేదని నేడు అడిగిన వారందరికీ ట్రాన్స్ఫార్మర్లు ఇస్తూ లో ఓల్టేజి సమస్యను పరిష్కరించుకున్నామని చెప్పారు. గత సం వత్సరం గోదావరి వరదల సమయంలో విద్యుత్ శాఖ సిబ్బంది ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. రాష్ట్ర ఏర్పాటు తదుపరి విద్యుత్ రంగంలో మనం చేసిన ప్రగతికి గణాంకాలు ప్రతీకగా నిలుస్తున్నాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు . జిల్లాలో 2014 సంవత్సరానికి ముందు జిల్లాలో 39 సబ్ స్టేషన్లుండగా , రాష్ట్ర ఏర్పాటు తదుపరి 73 పెరిగినట్లు చెప్పారు . వీటి విలువ మొత్తం 836 కోట్లు అని చెప్పారు. జిల్లాలో నూతనంగా వెంకటాపురం మండలం పినపాకలోను, ముల్కలపల్లి మండలంలోని మంగలిగుట్ట వద్ద, ఇల్లందు మండలంలోని పోలారంలలో 33/11 కెవి ఉప కేంద్రాలు నిర్మా ణం చేపట్టినట్లు చెప్పారు. జిల్లాలో సబ్ స్టేషన్లు నిర్మాణానికి ప్రతిపాదనలు అందచేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. వీటి విలువ 21.15 కోట్లు వరకు ఉంటుందని చెప్పారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు 9382 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మ ర్లుండగా ప్రసుత్తం 18085 ఉన్నాయని చెప్పారు . వీటి విలువ 169 కోట్లు వరకు ఉంటుందని చెప్పారు . రాష్ట్ర ఏర్పాటుకు ముందు 319060 ఉండగా రాష్ట్ర ఏర్పాటు తదుపరి నూతనంగా 107881 కనెక్షన్లు ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు 28536 ఉన్న వ్యవసాయ కనెక్షన్లును 103 కోట్ల వ్యయంతో 20569 నూతన కనెక్షన్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు . పల్లె , పట్టణ ప్రగతిలో వంగిన , విరిగిన , లూజు విద్యుత్ వైర్లను సామూహికంగా ప్రక్షాళన చేసినట్లు చెప్పారు. గత సంవత్సరం గోదావరి వరదలకు గోదావరి పరి వాహక మండలాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడిన దాదాపు 200 గ్రామాలకు 48 గంటల్లో సేవలు పునరుద్దరించారని విద్యుత్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ రమేష్ , జడ్పి వైస్ ఛైర్మన్ కంచర్ల చంద్ర శేఖర్రావు, జడ్పి సిఈఓ విద్యాలత, సర్పంచ్ సుగుణ, చుంచు పల్లి, లక్ష్మీదేవిపల్లి యంపిపిలు బదావత్ శాంతి, భూక్యా సోని, మున్సిపల్ వైస్ ఛైర్మన్ దామోదర్, డిఈలు వెంకటరత్నం, శేషాద్రి, ఏడిఈలు హేమచంద్ర, ప్రభాకర్ , యాసిన్ , లక్ష్మణ్ , ఏఈలు పాల్గొన్నారు.

# రెజ్లర్ల ఉద్యమం నుంచి నేను తప్పుకోలేదు


సాక్షి మాలిక్

న్యూఢిల్లీ: రెజ్లర్ల ఉద్యమం నుంచి తాను తప్పుకున్నట్లు వస్తున్న వార్తలను భారత స్టార్ రెజ్లర్ సాక్షి మాలిక్ ఖండించింది. ఇవన్నీ తప్పుడు వార్తలని ట్విటర్ వేదికగా స్పష్టం చేసింది. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(డబ్ల్యూఎఫ్ఐ) మాజీ ప్రెసిడెంట్, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ను అరెస్ట్ చేయాలని గత కొంతకాలంగా ఆందోళన చేస్తున్న రెజ్లర్లు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. శనివారం జరిగిన ఈ సమావేశంలో రెజ్లర్లకు అమిత్ షా నుంచి స్పష్టమైన హామీ లభించలేదని తెలుస్తోంది. అయితే ఈ సమావేశం అనంతరం సాక్షి మాలిక్ రెజర్లు చేస్తున్న పోరాటం నుంచి తప్పుకున్నట్లు జాతీయ మీడియా పేర్కొంది. ఆమె తిరిగి తన రైల్వే ఉద్యోగం చేరినట్లు వరుస కథనాలు వచ్చాయి. ఈ ప్రచారంపై సాక్షి మాలిక్ ట్విటర్ వేదికగా స్పందించింది. న్యాయం దక్కేవరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేసింది. 'రెజ్లర్ల ఉద్యమం నుంచి నేను తప్పుకున్నట్లు జరుగుతున్న ప్రచారం వాస్తవం కాదు. మాకు న్యాయం దక్కేవరకు ఈ పోరాటాన్ని కొనసాగిస్తాం. మాలో ఏ ఒక్కరు కూడా వెనక్కి తగ్గరు. ఆ ఆలోచన కూడా మాకు లేదు. రైల్వేలో ఉన్న నా బాధ్యతలను నిర్వర్తించేందుకే ఉద్యోగంలో చేరాను. అంత మాత్రాన మా పోరాటాన్ని ఆపేసినట్లు కాదు. దయచేసి ఎవరూ కూడా తప్పుడు ప్రచారం చేయవద్దు.'అని సాక్షి మాలిక్ ట్వీట్ చేసింది. సాక్షి మాలిక్తో పాటు బజరంగ్ పూనియా, వినేశ్ ఫోగాట్లు రైల్వేలో విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ అరెస్ట్ గురించి అమిత్ షా నుంచి ఎలాంటి హామీ లభించలేదని సాక్షి మాలిక్ భర్త సత్యవ్రత్ కడియన్ ఇండియా టుడేకు తెలిపారు. 'అమిత్ షా నుంచి మేం కోరుకున్న రియాక్షన్ రాలేదు. దాంతో మేం సమావేశం మధ్యలోనే బయటకు వచ్చేసాం. భవిష్యత్తులో మా పోరాటాన్నిఎలా చేయాలనేదానిపై ఫోకస్ పెట్టాం. వ్యూహాలు రచిస్తున్నాం. మేం ఈ పోరాటం నుంచి వెనక్కి తగ్గలేదు.'అని కడియన్ తెలిపారు. అమిత్ షాను కలిసిన రెజ్లర్లలో సాక్షిమాలిక్, వినేశ్ ఫోగాట్, బజరంగ్ పూనియా ఉన్నారు. జూన్ 9లోపు బజరంగ్ పూనియాను అరెస్ట్ చేయకపోతే తమ పతకాలను గంగలో విసిరేస్తామని ఇప్పటికే రెజ్లర్లు ప్రభుత్వానికి డెడ్ లైన్ విధించారు. అమిత్ షాను కలిసే ముందు రెజ్లర్లు కేంద్ర క్రీడా శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ను కూడా కలిసారు. నిష్పాక్షికమైన దర్యాప్తు జరుగుతుందని, రెజ్లర్ల కాస్త సహనంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఐసీసీ కీలక నిర్ణయం..


**వరల్డ్ కప్‌ను ఇంగ్లండ్‌కు మార్చాలని యోచన!**

వచ్చే ఏడాది జరిగే టీ20 వరల్ కప్ వేదిక మారే అవకాశం కనిపిస్తోంది. ఈ మెగా టోర్నీకి యూఎస్ఏ, వెస్టిండీస్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. అయితే ఇక్కడ క్రికెట్ మైదానాల్లో ఇన్ఫ్రాస్ట్రక్చర్ సరిగా లేదని, ఐసీసీ ప్రమాణాలకు తగ్గట్లు లేదని తెలుస్తోంది. అందుకే ఈ వేదికను మార్చే పరిస్థితి కనిపిస్తోంది.

ఐసీసీ టీ20 వరల్ కప్ వేదికను ఇంగ్లండ్కు మార్చాలని ఐసీసీ భావిస్తోందట. ఎందుకంటే ఈ వరల్ కప్ మరో 12 నెలల్లోనే ఉంది. ఆలోపు అమెరికాలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ మార్చడం అంత ఈజీకాదు. అందుకే ఈ టోర్నీని నిర్వహించాలని ఇంగ్లండ్ను రిక్వెస్ట్ చేయాలని ఐసీసీ అనుకుంటోంది. గతంలో ఐసీసీ ప్రకటన ప్రకారం 2030 టీ20 వరల్ కప్ ఇక్కడ జరగాల్సి ఉంది.

ఇప్పుడు పరిస్థితుల దృష్ట్యా వచ్చే వరల్ కప్పు ఇంగ్లండ్లో నిర్వహించి, 2030లో టోర్నీని అమెరికాలో ఏర్పాటు చేయాలని ఐసీసీ ప్లాన్ చేస్తోందట. ఇలా చేయడం వల్ల ఐసీసీ ఈవెంట్ నిర్వహించే స్థాయికి యూఎస్ఏ స్టేడియాల్లో వసతులు అందుబాటులోకి వస్తాయని భావిస్తోంది. 'యూఎస్ఏలో వసతులు ఏమంత బాగలేవు. అందుకే 2024, 2030 వేదికలను స్వాప్ చేయాలని ఐసీసీ అనుకుంటోంది. లేదంటే మరీ ఇంత తొందరగా వసతులు ఏర్పాటు చేయడం జరగదు' అని ఐసీసీకి సంబంధించిన వాళ్లు చెప్తున్నారు.

ప్రస్తుతం యూఎస్ఏలో కేవలం రెండు స్టేడియాల్లో మాత్రమే అంతర్జాతీయ స్థాయి వసతులు ఉన్నాయని తెలుస్తోంది. వీటిలో ఫ్లోరిడాలోని సెంట్రల్ బ్రోవార్డ్ రీజనల్ పార్క్ ఒకటి కాగా.. టెక్సాస్లోని మూసా స్టేడియం రెండోది. ఇప్పటి వరకు అసోసియేట్ దేశాలు ఆడిన 12 వన్డేలకు మూసా స్టేడియం వేదికగా నిలిచింది. ఇక సెంట్రల్ బ్రోవార్డ్ రీజనల్ పార్క్ ఇండియా, వెస్టిండీస్, న్యూజిల్యాండ్, శ్రీలంక తదితర దేశాలు పాల్గొన్న 14 టీ20లకు ఆతిథ్యం ఇచ్చింది. టీ20 వరల్ కప్ కోసం మరిన్ని స్టేడియాలను అభివృద్ధి చేయాల్సి ఉంది.





# స్పిన్నర్ ఒక్కడే!

## భారత్‌తో ఆడే ఆసీస్ తుది జట్టు ఇదే!

హైదరాబాద్: ప్రతిష్టాత్మక వరల్ టెస్ట్ ఛాంపియన్షిప్ ఫైనల్కు రంగం సిద్దమైంది. లండన్లోని ఓవల్ మైదానం వేదికగా భారత్–ఆస్ట్రేలియా మధ్య జరగనున్న ఈ మెగా ఫైనల్కు మరో రెండు రోజుల్లో తెరలేవనుంది. బుధవారం నుంచి ఆదివారం వరకు జరిగే ఈ టైటిల్ ఫైట్కు సోమవారాన్ని రిజర్వ్ డేగా ప్రకటించారు. ఇప్పటికే ఇరు జట్లు లండన్ చేరి ముమ్మరంగా సాధన చేస్తున్నాయి. గత రెండేళ్లుగా సాగిన ఈ టోర్నీలో అసాధారణ ప్రదర్శనతో ఫైనల్ చేరిన ఈ రెండు జట్లు విశ్వవిజేతగా నిలిచేందుకు ఉవ్విళ్లూరుతున్నాయి. టీమ్ కాంబినేషన్తో పాటు పకడ్బందీ ప్రణాళికలపై స్పెషల్ ఫోకస్ పెట్టాయి. ఇక ఈ ఫైనల్ మ్యాచ్కు ముందే ఆస్ట్రేలియాకు గట్టి షాక్ తగిలింది. స్టార్ పేసర్ జోష్ హజెల్ వుడ్ గాయంతో ఆసీస్కు వెనుదిరిగాడు. అతని స్థానంలో స్కాట్ బోలాండ్ ఆడే అవకాశం ఉంది. అయితే అతనికి మైకేల్ నెసర్తో పోటీ నెలకొంది. హజెల్ వుడ్ మినహా ఆసీస్కు ఎలాంటి గాయల బెడద లేదు. ఐపీఎల్ 2023 సీజన్లో సూపర్ ఫామ్ కనబర్చిన కామెరూన్ గ్రీన్.. అదే జోరును కొనసాగించాలనుకుంటున్నాడు. మిడిలార్డర్లో బ్యాటింగ్ చేయనున్న గ్రీన్.. బౌలింగ్ చేయనుండటం ఆసీస్కు కలిసొచ్చే అంశం. ఆసీస్ ఏకైక స్పిన్నర్తో బరిలోకి దిగే అవకాశం ఉంది. ఓ పేస్ ఆల్రౌండర్తో పాటు ముగ్గురు స్పెషలిస్ట్ పేసర్లు, ఓ స్పిన్నర్ కాంబినేషన్తో ఆడనుంది. ఓపెనర్లుగా ఉస్మాన్ ఖవాజా, డేవిడ్ వార్నర్ ఆడనున్నారు. టెస్ట్ ఫార్మాట్లో వార్నర్కు ఇది చివరి అవకాశంగా భావించవచ్చు. ఈ మ్యాచ్లో రాణిస్తేనే అతను ఇంగ్లండ్తో జరిగే యాషెస్ సిరీస్లో కొనసాగనున్నాడు. ఫస్ట్ డౌన్లో మార్నస్ లబుషేన్ ఆడనుండగా.. నాలుగో స్థానంలో స్టీవ్ స్మిత్ బ్యాటింగ్ చేయనున్నాడు. ఈ ఇద్దరూ ఇప్పటికే కౌంటీ క్రికెట్ ఆడి.. ఇక్కడి పరిస్థితులపై మంచి పట్టుసాధించారు. నాలుగో స్థానంలో ట్రావిస్ హెడ్ బ్యాటింగ్ చేయనుండగా.. ఆరో స్థానంలో కామెరూన్ గ్రీన్ బరిలోకి దిగనున్నాడు. ఏడో స్థానంలో వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ బ్యాటింగ్ చేయనున్నాడు. ఇక ఏడో స్థానం వరకు ఆసీస్కు భీకరమైన బ్యాటింగ్ లైనప్ ఉంది. ప్యాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, స్కాట్ బోలాండ్ పేస్ బాధ్యతలు పంచుకోనుండగా.. స్పెషలిస్ట్ స్పిన్నర్గా నాథన్ లయన్ బరిలోకి దిగనున్నాడు. స్వింగ్, పేస్కు అనుకూలంగా ఉండే ఓవల్ మైదానంలో కమిన్స్, స్టార్క్ కీలకం కానున్నారు.

**ఆస్ట్రేలియా తుది జట్టు(అంచనా)**

డేవిడ్ వార్నర్, ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబుషేన్, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, కామెరూన్ గ్రీన్, అలెక్స్ క్యారీ, ప్యాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, స్కాట్ బోలాండ్, నాథన్ లయన్.



# మరోసారి వీరిద్దరూ..

బాలీవుడ్ నటి కంగనా రనౌత్ మరొకసారి మాధవన్‌తో స్క్రీన్ ను షేర్ చేసుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి. తను వెడ్స్ మను చిత్రంతో సూపర్ సక్సెస్‌గా ఈ జంట నిలిచింది. అయితే దాని సీక్వెల్ కోసం మరోసారి వీరిద్దరూ కలిసి నటించనున్నట్లు తెలుస్తోంది. తాజా సంచలనం ప్రకారం, ఈ ప్రాజెక్ట్కి ప్రఖ్యాత ప్రొడక్షన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ అయిన ట్రైడెంట్ ఆరట్స్ నిర్మాణం వహించనుంది. అయితే ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ప్రస్తుతం, కంగనా తన రాబోయే తమిళ చిత్రం చంద్రముఖి 2 షూటింగ్లో బిజీగా ఉంది. ఆమె మరో చిత్రం ఎమర్జెన్సీ చిత్రీకరణను పూర్తి చేసి పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. మరోవైపు, మాధవన్ తన స్పోర్ట్స్ డ్రామా టెస్ట్ షూటింగ్లో బిజీగా ఉన్నాడు.




## టిల్లు స్క్వేర్ రిలీజ్ డేట్ ఫిక్స్

యంగ్ హీరో సిద్దు జొన్నలగడ్డ సూపర్ హిట్ మూవీ డీజే టిల్లుకి సీక్వెల్‌గా వస్తున్న టిల్లు స్క్వేర్ షూటింగ్ షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ముందుగా ప్రకటించినట్లుగా, మేకర్స్ ఈ చిత్రం గురించి ఆసక్తికరమైన అప్డేట్ను వెల్లడించడం జరిగింది. ఈ చిత్రం సెప్టెంబర్ 15, 2023న ప్రపంచవ్యాప్తంగా పెద్ద స్క్రీన్లలోకి రానుందని ధృవీకరించబడింది. అదే విషయాన్ని ప్రకటించడానికి సరికొత్త పోస్టర్ కూడా విడుదల చేయడం జరిగింది. మల్లిక్ రామ్ దర్శకత్వం లో తెరకెక్కుతున్న ఈ ఫన్ ఫుల్ థ్రిల్లర్లో బబ్లీ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటిస్తోంది. ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్తో కలిసి సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యాంక్రోల్ చేసిన ఈ క్రేజీ మూవీలో చాలా మంది ప్రముఖ నటీనటులు కూడా ఉన్నారు. ఈ చిత్రానికి రామ్ మిరియాల సంగీతం అందిస్తున్నారు.

మనం సినిమా

## అభిమానులకి బన్ని విన్నపం



టాలీవుడ్ యాక్టర్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం సుకుమార్ దర్శకత్వంలో భారీ పాన్ ఇండియన్ సినిమా పుష్ప 2 షూటింగ్లో బిజీగా ఉన్నాడు. ఇక తరచు తన సోషల్ మీడియా అకౌంట్స్ ద్వారా ఫ్యాన్స్ ఆడియన్స్‌తో పలు విషయాలు షేర్ చేసుకునే అల్లు అర్జున్, తన అభిమానులను ఒక పని చేయమని విన్నవించాడు. నిన్న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, అల్లు అర్జున్ ఒక మొక్కను నాటారు మరియు ప్రకృతిని మరియు భూమిని రక్షించడానికి తన అభిమానులను అదే విధంగా చేయాలని కోరారు. ఒక మొక్కకు నీరు పోస్తున్న ఫోటోను కూడా పోస్ట్ చేశాడు. అది కొద్దిసేపటి క్రితం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. పుష్ప 2లో అల్లు అర్జున్ తో స్టార్ నటి రష్మిక మందన్నతో రొమాన్స్ చేస్తుంది. ఈ సినిమాలో ఫహద్ ఫాసిల్ నెగటివ్ రోల్ చేస్తుండగా అనసూయ భరద్వాజ్, అజయ్, సునీల్, జగదీష్ తదితరులు కీలక పాత్రలు పోషించనున్నారు. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాని మైత్రీ మూవీ మేకర్స్ వారు గ్రాండ్ లెవెల్లో నిర్మిస్తున్నారు.

## బాలీవుడ్ నటుడు మృతి



భారత సినీ పరిశ్రమలో మరో విషాదం నెలకొంది. ప్రముఖ బాలీవుడ్ నటుడు గుఫి పైంతాల్ కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యం, వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ముంబైలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. పైంతాల్ మహాభారత్ సీరియల్లో 'శకుని మామ' పాత్ర పోషించి ప్రేక్షకుల్లో విశేష గుర్తింపు తెచ్చుకున్నారు. పలు హిందీ సినిమాలు, సీరియళ్లలోనూ నటించారు. గుఫి పైంతాల్ మృతిపట్ల సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. గుఫి పైంతాల్ మృతిపై పలువురు హిందీ నటులు సంతాపం తెలియజేస్తున్నారు. 123తెలుగు.కామ్ తరపున గుఫి పైంతాల్ మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోహార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

## ఆదిపురుష్ ప్రీరిలీజ్ ఈవెంట్‌కి భారీ భద్రత

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా ఓం రౌత్ దర్శకత్వంలో వస్తోన్న భారీ పాన్ ఇండియా సినిమా ఆదిపురుష్. మైథలాజికల్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతుంది. జూన్ 16న విడుదల కానున్న ఈ చిత్రంపై ప్రపంచ వ్యాప్తంగా భారీ అంచనాలున్నాయి. ఐతే, ఆదిపురుష్ ప్రీ రిలీజ్ వేడుకను తిరుపతిలో నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఆదిపురుష్ ప్రీ రిలీజ్ కార్యక్రమానికి భద్రత కోసం వెయ్యి మంది పోలీసులను కేటాయించినట్లు తిరుపతి ఎస్పీ పరమేశ్వరరెడ్డి తెలిపారు. సినీ, రాజకీయ ప్రముఖులతో పాటు సుమారు 2నుంచి 3లక్షల మంది వరకు అభిమానులు వచ్చే అవకాశం ఉన్నట్లు చెప్పారు. కార్యక్రమం జరిగే మంగళవారం (నేడు) తిరుపతిలో ట్రాఫిక్ మళ్లింపులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కాగా దాదాపు 500 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ లాంటి స్టార్స్ నటిస్తున్నారు. భారీ స్థాయిలో హాలీవుడ్ సినిమాలకి ఏ మాత్రం తీసిపోకుండా రూపొందించబోతున్నారు. ఇక ఈ సినిమాలో ప్రభాస్ ఎనిమిది అడుగుల అజానబాహుడిగా కనిపించబోతున్నాడు.




Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.